

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్

బాలికల ఛాంపియన్ కడప

10

ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకున్న కడప జిల్లా బాలికలు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

12 కడప

సోమవారం 21 ఆగస్టు 2017



పైసా వసూల్

- కార్పొరేషన్ రుణాల్లో పర్సెంటేజీల బెడద
- దళారులు, అధికారుల దందా

2

వెనుకబడిన వర్గాల యువత కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. అయితే ఆ రుణాలను పొందాలన్నా వారికి పర్సెంటేజీల బెడద తప్పడం లేదు. పైసా ఇస్తే తప్ప సబ్సిడీ రుణాలు మంజూరు కాని పరిస్థితి. దీంతో విధి లేని పరిస్థితుల్లో రుణాల కోసం దళారులు పర్సెంటేజీలు ఇచ్చేవిధంగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రుణాలను బట్టి పర్సెంటేజీలు ఇస్తున్నారు. మొత్తానికైతే వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరు చేస్తున్న రుణాల్లో జోరుగా పైసా వసూల్ జరుగుతోంది. ఇప్పటికే రుణాల మంజూరులో రాజకీయ జోక్యంతో పాటు అధికారులు, దళారుల బెడద ఎక్కువైనట్లు ప్రచారం ఉంది. కొన్ని శాఖల అధికారులు కొంతమంది దళారులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా డబ్బులు దండుకుంటున్నారనే అభియోగాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి, కడప సిటీ

భార్యను చంపిన హోంగార్డు



3 మృతిచెందిన ఆదిలక్షుమ్మ

తట్టు, రుబెల్లా టీకా సురక్షితం



వివరాలు 11

పైలాన్ ఆవిష్కరణలో కలెక్టర్ బాబూరావు నాయుడు



పైలాన్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు



12

పుత్తాతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు

కడప నుంచి హైదరాబాద్‌కు వెళ్లిన సీఎం

- ఎయిర్‌పోర్టులో పుత్తా, అధికారులతో మాట్లాడిన సీఎం

ఒంటిమిట్టలో నేటి నుంచి కోదండపాణి పవిత్రోత్సవాలు

10



నంద్యాలలో కడప నేతల తిష్ట

- ఉప ఎన్నికపై జిల్లాలో ఉత్కంఠభరిత చర్చ
- ఓటర్ల నాడిపై పందెంరాయుళ్ల ఆరా
- పోలింగ్ తరువాత కోట్లలో పందెంకు సిద్ధం

వివరాలు 2లో

నంద్యాల ఉప ఎన్నిక జిల్లాలో ఉత్కంఠభరిత చర్చకు దారితీసింది. ఎక్కడ చూసినా రెండు పార్టీల గెలుపోటములపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. కాగా దాదాపు 15 రోజులుగా రెండు పార్టీలకు చెందిన జిల్లా నేతలు అక్కడే తిష్టవేశారు. వార్డు, పంచాయతీలలో పర్యటిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.



ప్రచారం చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి



నంద్యాలలో ప్రచారంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ మేడా

పైసా వసూల్

ఆంధ్రజ్యోతి, కడప సిటీ

వెనుకబడిన వర్గాల యువత కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. అయితే ఆ రుణాలను పొందాలన్నా వారికి పర్సెంటేజీల బెడద తప్పడం లేదు. పైసా ఇస్తే తప్ప సబ్సిడీ రుణాలు మంజూరు కాని పరిస్థితి.2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు కేటాయించిన యూనిట్లలో చాలా వరకు బ్యాంకులు రుణాలివ్వలేదు. దీంతో గత ఏడాది టార్గెట్‌నే రీచX కాని పరిస్థితి ఏర్పడింది. అయితే వచ్చే ఏడాది బడ్జెట్ జనవరిలోనే ప్రారంభమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ ఏడాది జిల్లాకు కేటాయించిన సబ్సిడీ రుణాలను సెప్టెంబరులోపు గ్రౌండ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో కొంతమంది అధికారులు దళారులు దరఖాస్తుదారుల నుంచి పైసావసూల్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలుస్తోంది.

2017-18 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషX ద్వారా 3688 యూనిట్లు, కాపు కార్పొరేషX ద్వారా 3500, ఎస్సీ 4548, ఎస్టీ 306 యూనిట్లను ప్రభుత్వం జిల్లాకు కేటాయించింది. బీసీ కార్పొరేషX రుణాల కోసం 19,890, కాపు కార్పొరేషX కు 1200, ఎస్టీ కార్పొరేషX కు 852 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే మండల స్థాయిలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరికి 15 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాల్సి వుంది. సెప్టెంబరు నుంచి దరఖాస్తుదారులు వారు ఎంచుకున్న ప్రాజెక్టులను మొదలు పెట్టాల్సి వుంది. కడప కార్పొరేషX లో సోమవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

పైసా వసూల్

వివిధ కార్పొరేషXల ద్వారా మంజూరు చేస్తున్న రుణాల్లో ప్రభుత్వం యూనిట్ విలువను బట్టి తన వాటాగా 50 శాతం సబ్సిడీ సొమ్మును విడుదల చేస్తుంది. మిగతా సొమ్మును బ్యాంకు ద్వారా ఇస్తుంది. వ్యక్తిగత రుణాల కోసం రూ.2 లక్షలు కేటాయించింది. ఇందులో సబ్సిడీని రూ.లక్ష ప్రభుత్వం విడుదల చేస్తే మిగతా రూ.లక్షను బ్యాంకు ద్వారా ఇప్పిస్తున్నారు. సబ్సిడీ లక్ష వస్తుండడంతో దళారుల కన్ను పడింది. రుణం మంజూరు కావాలంటే పైసలిస్తే చేయిస్తామంటూ దరఖాస్తుదారులను మభ్యపెడుతున్నారు. ఇందుకు కొంతమంది అధికారులు సహకరిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పర్సెంటేజీలు తీసుకున్న వారికే అధికారులు రుణాలివ్వాలంటే బ్యాంకర్లకు సిఫారసు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. దీంతో అలాంటి వారికే రుణాలు వస్తున్నాయి. గ్రూపులకు అయితే రూ.10 లక్షల వరకు పైబడి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సబ్సిడీ కూడా 50 శాతం ఇస్తుండడంతో దళారులు వీటిపై కన్నేశారు. లక్ష సబ్సిడీ అయితే పది నుంచి 30 వేల వరకు పర్సెంటేజీలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సబ్సిడీ సొమ్మును తిరిగి చెల్లించే అవకాశం లేకపోవడంతో దరఖాస్తుదారులు కూడా పోతే పోనీలే వచ్చిన సొమ్మునైనా తీసుకుందామనే ఉద్దేశ్యంతో ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెబుతున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి కడప కార్పొరేషX పరిధిలో మంజూరైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు రుణాలను మంజూరు చేస్తామంటూ పెద్దఎత్తున డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. డబ్బులు తీసుకుని రుణాలు రాని దరఖాస్తుదారులు ఆ శాఖ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులతో గొడవలకు దిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ ఏడాది మంజూరయ్యే యూనిట్లలో న్యాయం చేస్తామని దరఖాస్తుదారులకు అభయం ఇచ్చారు. అప్పుడు సొమ్ము తీసుకున్న అధికారులు ఇప్పుడు లేరు. దీంతో దరఖాస్తుదారులు ఆందోళనకు గురై ఇప్పుడున్న అధికారులను నిలదీస్తే మీకు న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న వారికైతే రాజకీయ పలుకుబడి లేకపోతే లక్షకు 20 వేల నుంచి 30 వేలు వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ఇంటర్వ్యూలు నామ్‌కేవాస్తే డబ్బులిస్తేనే రుణాలనే ప్రచారాన్ని దరఖాస్తుదారులలోకి బాగా తీసుకెళ్లారు.దీంతో పైసలిస్తేనే రుణాలనే పరిస్థితికి దరఖాస్తుదారులు వచ్చారు. ఇదే పరిస్థితి జిల్లాలో చాలాచోట్ల ఉన్నట్లు చెబుతున్నారు. మండల స్థాయిలో కూడా ప్రాబల్యం వున్న నేతలు పర్సెంటేజీలు తీసుకొని అధికారుల ద్వారా రుణాల కోసం సిఫారసు చేస్తున్నారు. రుణాల మంజూరులో పర్సెంటేజీలు తీసుకున్నారంటూ ఇటీవల కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఇప్పుడు ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మొత్తానికైతే రుణాల మంజూరులో పైసా వసూల్ జోరుగా సాగుతోంది.

నంద్యాలలో కడప నేతల తిష్ట

కడప, సెవెన్‌రోడ్స్

అధికార పార్టీ తెలుగుదేశం, విపక్ష పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నంద్యాల ఉప ఎన్నిక జిల్లాలో ఉత్కంఠభరిత చర్చకు దారితీసింది. ఎక్కడ చూసినా రెండు పార్టీల గెలుపోటములపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. కాగా దాదాపు 15 రోజులుగా రెండు పార్టీలకు చెందిన జిల్లా నేతలు అక్కడే తిష్టవేశారు. వార్డు, పంచాయతీలలో పర్యటిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆయా పార్టీల అగ్రనేతలు చంద్రబాబు, వైఎస్ జగX లు కూడా నంద్యాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆయా పార్టీల అభ్యర్థుల విజయం కోసం స్థానిక నేతలతో కలిసి ప్రచారం చేస్తూ వస్తున్నారు. పోలింగ్‌కు రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నా ఇప్పటికీ నంద్యాల ఓటర్ల మనోగతాన్ని అంచనా వేయలేకపోతున్నారు. దీంతో ఆయా పార్టీల శ్రేణులు గెలుపు మాదంటే మాదంటూ కడపలో అక్కడక్కడ వాగ్వాదాలకు కూడా దిగుతున్నారు.

అంతుపట్టని నంద్యాల ఓటర్ల నాడి

కడప జిల్లాకు చెందిన అధికార, విపక్ష పార్టీల నేతలు నంద్యాల ఓటర్ల నాడిని అంచనా వేయలేకపోతున్నారు. ఇందుకు అక్కడి తటస్థ ఓటర్లు స్తబ్దతగా ఉండడమే కారణమని చెప్పుకొస్తున్నారు. నంద్యాలలో తమకు పరిచయం వున్న వారితోను, బంధువులతో, మీడియా ప్రతినిధులతోను మాట్లాడుతూ ఓటర్ల నాడి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తూ వస్తున్నారు. అయినా కూడా ఇతిమిద్ధంగా సమాచారం రాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. అధికార పక్షం, సానుభూతి కలిసి తమ విజయం తథ్యమని టీడీపీ శ్రేణులు భావిస్తుండగా, ప్రభుత్వంపై వున్న వ్యతిరేకత కారణంగా తమ పార్టీ గెలువడం ఖాయమంటూ వైసీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కాగా రెండు పార్టీలపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని డబ్బును విచ్చలవిడిగా పంచడమే కాక అసభ్యపదజాలాలతో దూషించుకుంటున్న టీడీపీ, వైసీపీలకు నంద్యాల ఓటర్లు తగిన రీతిలో బుద్ధి చెబుతారని తమ పార్టీ విజయం తథ్యమంటూ కాంగ్రెస్ నాయకులు చెప్పుకొస్తున్నారు. కాగా ప్రధాన పోటీ టీడీపీ, వైసీపీ మధ్య ఉంటుందని కడప జిల్లా విశ్లేషకులు భావిస్తున్నారు.

పోలింగ్ తరువాత కోట్లలో పందేలు

ఎక్కడ ఎన్నిక జరిగినా, క్రికెట్ పోటీ అయినా కడప జిల్లాలో పందెం జోరుగా సాగుతుంది. పందెంరాయుళ్లు ఓ అంచనాకు వచ్చి తమకు నచ్చిన విధంగా పందెం కాస్తూ వుంటారు. అవి వేలు, లక్షలు దాటి కోట్లకు కూడా దారి తీస్తున్నాయి. అయితే నంద్యాల ఎన్నికలలో అక్కడి ఓటర్ల నాడి తెలియక పోలింగ్ తేదీ కోసం వేచి చూస్తున్నారు. పోలింగ్ కాగానే వచ్చే సమాచారాన్ని బట్టి కోట్లలో పందెం కాసేందుకు సిద్ధంగా ఉన్నారు. సరికి సరి..ఒకటికి రెండు లేదా ఐదు నుంచి పది వరకు కూడా పందెంలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో కోట్లు చేతులు మారనున్నాయి.

రూ.10 లక్షల బంగారు ఆభరణాలు చోరీ

సిద్దవటం

మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామ పంచాయతీలోని కమ్మపాలెం గ్రామంలోని వెంకటసుబ్బయ్యనాయుడు గృహంలో రూ.10లక్షల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. వెంకటసుబ్బయ్యనాయుడు గృహంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 30తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారన్నారు. ఆదివారం అవసరం నిమిత్తం తన కుమార్తె ఎం.సుధారాణి వివాహం రోజు కాబట్టి బంగారు ఆభరణాలు ధరించేందుకు బీరువా తెరిచి చూడగా అందులో ఉన్న బంగారు ఆభరణాలు కనిపించలేదన్నారు. ఈ విషయమై కడప డాగ్ స్క్వాడ్ కూడా వచ్చి పరిశీలించారు. చోరీ జరిగి రెండు రోజులు కావడంతో వేలి ముద్రలు కానీ ఏమీ గుర్తించలేకపోయారు. సుధారాణి భర్త జీవనోపాది కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్ళడంతో ఆమె వివాహం అయినప్పటి నుంచి తలిదండ్రుల నివాసంలోనే ఉంది. రూములో ఉన్న ఇనుప బీరులో దాచి ఉంచిన బంగారు ఆభరణాలు మాయమైయ్యాయని సుధారాణి తండ్రి వెంకటసుబ్బయ్యనాయుడు తెలిపారు. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

మినీ లోకం



ఏటీఎం మోసగాడిని గుర్తించిన పోలీసులు

మైదుకూరు

రైతును మోసం చేసి ఏటీఎం నుంచి కాజేసిన వ్యక్తి ఫోటోను పోలీసులు గుర్తించారు. మండలంలోని పప్పనపల్లెకు చెందిన రైతు మూలే నారాయణరెడ్డి నాలుగు రోజుల క్రితం పట్టణంలోని రాయల్ కూడలిలోగల ఏటీఎం నుంచి డబ్బులు తీసుకునేందుకు అక్కడున్న యువకుడి సహాయం తీసుకోగా ఆ యువకుడు మొదట 10 వేలు డ్రా చేసి తీసి ఇచ్చాడు. మళ్లీ తెలివిగా మిషన్‌లో క్యాన్సల్ చేయాలని కార్డు ఇప్పించుకొని రఫ్ చేసి తిరిగి రైతుకు ఇచ్చాడు. దీంతో తెలియక రైతు వెనుతిరిగిన వెంటనే మరో 10వేలు తీసుకొని ఉడాయించాడు. బయటకు వచ్చిన రైతు అనుమానంతో వేరే వ్యక్తితో స్టేట్‌మెంట్ చూడగా రెండుసార్లు 10వేలు తీసుకున్నట్లు చూపడం తో ఖంగు తిన్నాడు. మోస పోయానని భావి ంచి మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు ఏటీఎంకు చేరుకొని సీసీ కెమెరా ద్వారా అతన్ని గుర్తించి ఫొటోను విలేకరులకు అందచేశారు. ఆచూకీ లభిస్తే తనకు ఫోన్ చేయాలని 9440796955 నెంబరు సూచించారు.



ఏటీయమ్ ద్వారా మోసం చేసిన వ్యక్తి

మాయ మాటలు చెప్పి బంగారం చోరీ

దాడి చేసి స్పృహ కోల్పోయాక చోరీ

వేంపల్లె: గండికి వెళ్తున్నాను బైకులో ఎక్కమని పిలుచుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తి ఆ వృద్ధురాలిని తీవ్రంగా గాయపరిచి మెడలో ఉన్న గొలుసు, చెవి కమ్మలు, ఉంగరం ఎత్తుకెళ్లాడు. ఆర్కేవ్యాలీ పోలీస్‌స్టేషX పరిధి వీరన్నగట్టుపల్లె - ఇడుపులపాయ రోడ్డులో శనివారం రాత్రి ఈ చోరీ ఘటన జరిగింది. స్పృహ కోల్పోయిన వృద్ధురాలు అర్ధరాత్రి తర్వాత మెలకువ రాగా విరిగిన చేతులతో లేవలేక బిక్కుబిక్కుమంటూ తెల్లవారే వరకు అక్కడే ఉండిపోయింది. ట్రిపుల్‌ఐటీలో డ్యూటీ ముగించుకుని వెళ్తున్న సెక్యూరిటీ గార్డుకు గాయాలతో ఉన్న వృద్ధురాలు కనిపించడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఈ చోరీ ఘనటకు సంబంధించి వృద్ధురాలి కుమారుడు చెన్నకేశవులు కథనం మేర కు వివరాలిలా ఉన్నాయి.

వేంపల్లె గాండ్లవీధి వాసి అమరావతి వెంకటసుబ్బమ్మ శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకుని ఊరేగింపు, స్వామి దర్శనం కోసం గండికి వెళ్లేందుకు శనివారం రాత్రి ఆర్టీసీ బస్సులో బయలుదేరింది. రద్దీ దృష్ట్యా వాహనాలను వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్దే పోలీసులు నిలిపేశారు. దీంతో వృద్ధురాలు బస్సు దిగి గండికి వెళ్లేందుకు ఆలోచిస్తుండగా బైకులో వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి గండికి వెళ్తున్నాను పిలుచుకెళ్తాను రా అంటూ నమ్మబలికి బైకులో ఎక్కించుకున్నాడు. ట్రిపుల్‌ఐటీ రోడ్డువైపునకు వెళ్లగా ఇలా ఎందుకు వెళ్తున్నావని అడిగినా దగ్గరిదారిలో తీసుకెళ్తున్నాని మాయమాటలు చెప్పాడు. కొంతదూరం వెళ్లాక రోడ్డుపక్కకు తీసుకెళ్లి వృద్ధురాలిని కత్తితో బెదిరించాడు. ఈ సమయంలో వారి నడుమ పెనుగులాట జరిగింది. దీంతో ఆ వ్యక్తి వృద్ధురాలి తలపై బలమైన గాయం చేసి రెండు చేతులను విరగ్గొట్టాడు. దీంతో అపస్మారక స్థితి లో పడిపోయింది. వెంటనే బంగారు గొలుసు, కమ్మలు, ఉంగరం ఎత్తుకెళ్లాడు. అర్ధరాత్రి తర్వాత స్పృహలోకి వచ్చిన వృద్ధురాలు లేవలేని పరిస్థితుల్లో అలాగే పాకుతూ రోడ్డుమీదకు వచ్చి పడుకుంది. ఉదయాన్నే ట్రిపుల్‌ఐటీలో విధులు ముగించుకుని వెళ్తున్న సెక్యూరిటీ సిబ్బంది కుమారుడికి, బంధువులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. తీవ్రంగా గాయపరచడం, బంగారం ఎత్తుకెళ్లాడని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వృద్ధురాలి కుమారుడు చెన్నకేశవ తెలిపారు.



గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు వెంకటసుబ్బమ్మ

భార్యను చంపిన హోంగార్డు

● తల్లి లేని బిడ్డలైన నలుగురు చిన్నారులు

సిద్దవటం : మండలంలోని భాకరాపేటలో ఆదివారం తెల్లవారుజామున జె.ఆదిలక్షుమ్మ(26)ను భర్త రాజశేఖర్ హతమార్చాడు. భార్యపై అనుమానంతో ఆమెను దారుణంగా హత్య చేశారు. ఒంటిమిట్ట సీఐ రవికుమార్ కథణం మేరకు వివరాలు .. భాకరాపేట గ్రామానికి చెందిన జగిలి రాజశేఖర్, సుండుపల్లె మండలం బండకాడీడిగపల్లె గ్రామంలో గత 7 సంవత్సరాల కిందట ఇతనికి ఆదిలక్షుమ్మకు వివాహం జరిగింది. ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు, పిల్లలు శ్రీచరిత(6), సుదేశ్న(5), నిషిత(4) కుమారులు న్నారన్నారు. రాజశేఖర్ కడప టూటౌన్ పోలీస్‌స్టేషన్ లో హోమ్‌గార్డ్‌గా పనిచేస్తున్నారన్నారు.

హెచ్ వో నుం.0146. మూడు సంవత్స రాల నుంచి తరచూ మద్యం తాగి రాత్రి వేళ ఆదిల క్ష్మీని హింసిస్తూ అనుమానంతో గోడవ పడేవారన్నా రు. ప్రతి రోజూ భార్యను కొట్టేవాడన్నారు. ఈ ఘట న ఆదివారం తెల్లవారుజామున 3.30నిమిషాలకు జరిగిందని, విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన ఒంటిమిట్ట సీఐ రవికుమార్, ఎస్ఐ అరుణ్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆదిలక్ష్మీకి చికిత్స కోసం ఆటోలో కడప రిమ్స్‌కు తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందిందనట్లు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించగా ఆదిలక్ష్మీని గోడకు గుద్దడంతో మృతి చెందినట్లు సీఐ వెల్లడించారు. రాజశేఖర్ పరారీలో ఉన్నారని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఇతనిపై గతంలో కూడా అతని నానమ్మను కూడా కొట్టి చేతికి గాయపరిచిన కేసు కూడా నమోదైనట్లు సమాచారం. సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మృతదేహానికి పంచనామా నిర్వహించేందుకు కడప రిమ్స్‌కు తరలించామన్నారు. మృతదేహాన్ని సీఐ రవికుమార్ పరిశీలించారు.






మృతి చెందిన ఆదిలక్షుమ్మ, మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ రవికుమార్, అనాథలైన ఆదిలక్షుమ్మ పిల్లలు

వ్యాపారి అరెస్టు

● రూ.3 లక్షల విలువ చేసే గుట్కాప్యాకెట్లు స్వాధీనం



పట్టుబడిన వ్యాపారి, గుట్కా ప్యాకెట్లతో ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : సిగిరెట్ల వ్యాపారం నిర్వహించే వ్యక్తి, నిషిద్ధ గుట్కా ప్యాకెట్ల విక్రయాలకు పాల్పడుతున్నాడన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి అతని ఇంటిపై దాడి చేసి, అతని వద్ద నుంచి రూ.3లక్షలు విలువ చేసే 12 గుట్కా ప్యాకెట్ల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆదివారం మద్యాహ్నం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ చంద్రశేఖర్ తెలియజేశారు. డీఎస్పీ శ్రీనివాసులు అదేశాలతో, రాబడిన సమాచారంతో యానాదికాలనీకి చెందిన సుబ్రమణ్యం అనే సిగిరెట్ల వ్యాపారి నివాసంపై సిబ్బంది వెంకటసుబ్బయ్య, మధుసూదనరెడ్డి, రామాంజీ, గురుశేఖర్, హుశ్శేనయ్యలతో కలిసి దాడి చేయగా, అక్కడ వివిధ ప్రాంతాలకు నిషిద్ధ గుట్కా ప్యాకెట్ల బస్తాలను తరలించేందుకు సిద్దంగా ఉండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లల్లో సఫారీ, చైనాచైనీ, సాదాగోల్డ్, బ్లూబుల్, ఏపీ, ఖలేజా, రాజా లాంటి కంపెనీలకు చెందినవి వున్నాయని చెప్పారు. సదరు వ్యాపారి సుబ్రమణ్యంను అరెస్టు చేసినట్లు, స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల విలువ రూ.3 లక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. నిందితుడు సుబ్రమణ్యంను, గుట్కా బస్తాలను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వారికి స్వాధీన పరిచామని తెలిపారు. సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

నటుడు పద్మనాభం జయంతి వేడుకలు



పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సింహాద్రిపురం: ప్రముఖ సినీ నటుడు పద్మనాభం 86వ జయంతి వేడుకలు సింహాద్రిపురంలో సోదరుడు పురుషోత్తం ఇంట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభం చిత్రపటానికి నివాళులర్పించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మనాభం సోదరుడు పురుషోత్తం మాట్లాడుతూ పద్మనాభం లేని లోటు మా కుటుంబాల్లో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పద్మనాభం కుటుంబీకులు పురుషోత్తం కుమార్తె, కుమారుడు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా

అండర్-16 క్రికెట్ పోటీలు

కడప, స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్ఆర్ఆర్ ఏసీఏ, కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్ జిల్లా క్రికెట్ పోటీలు నువ్వానేనా అన్నట్లు జరుగుతున్నాయి.

వైఎస్ఆర్ఆర్, ఏసీఏలో : చిత్తూరు-క్రిష్ణా జిల్లాల మ్యాచ్ లో క్రిష్ణా జిల్లా ఓవర్‌నైట్ స్కోరు 9/0తో మొదటి ఇన్నింగ్ ప్రారంభించగా 91.3 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో సుశాంత్ 32, పవన్ 22 పరుగులు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్ ప్రారంభించిన చిత్తూరు 9 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 6 పరుగులు చేసింది. ఇందులో గౌతమ్ 6 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

కేఎస్ఆర్ఎంలో : తూర్పు, పశ్చిమగోదావరి మ్యాచ్ లో తూర్పుగోదావరి మొదటి విన్నింగ్స్ ఓవర్‌నైట్ స్కోరు 108/2తో బ్యాటింగ్ ప్రారంభించి 118.3 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 282 పరుగులకు డిక్లేర్ చేసింది. ఇందులో సూర్య చైతన్య 116, జశ్వంత్ 56 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి 24 ఓవర్లలో 57 పరుగులు చేసి వికెట్లు కోల్పోలేదు.

కేవోఆర్ఎంలో : విశాఖ, నెల్లూరు మ్యాచ్ లో విశాఖ ఓవర్‌నైట్ స్కోరు 88/2తో బ్యాటింగ్ ప్రారంభించి 90.5 ఓవర్లలో 312 పరుగులు చేసింది. నితీష్‌కుమార్ 110, రఘురామ్ 38 పరుగులు చేశారు. నెల్లూరు 27 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది.

ప్రొద్దుటూరు డీఎస్పీ బదిలీ ?



శ్రీనివాసులు, డీఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించి, వారం రోజులు కాకమునుపే అయనను ఇక్కడి నుంచి ఆ శాఖ ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు సమాచారం. అనంతపురం పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్ల శ్రీనివాసులును ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చేయడం, అయన ఈనెల 14న బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇదిలా ఉండగా, ఆదివారం మద్యాహ్నం డీఎస్పీని ఉన్నఫలంగా ఇక్కడి నుంచి రిలీవ్ కావాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఫోన్‌కాల్ రావడం, వెంటనే ఆయన కడపకు వెళ్లి ఎస్పీ అట్టాడ బాబుజీని కలిసి రిలీవ్ అయినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా, డీఎస్పీ శ్రీనివాసులును బదిలీ చేయలేదని, వారం రోజులు సెలవుపై వెళ్లాలని ఉన్నతాధికారుల అదేశాలతో సెలవుపై వెళ్లినట్లుగా డిపార్టుమెంట్‌లో సిబ్బంది చర్చించుకోవడం కన్పించింది. అది కాదని, రాజకీయ జోక్యంతోనే పైస్థాయి అధికారులు డీఎస్పీ శ్రీనివాసులును రిలీవ్ కమ్మని ఫోన్ అదేశాలు ఇచ్చినట్లుగా పుకార్లు షికారు చేశాయి. ఏది ఎమైనా బాధ్యతలు చేపట్టిన వారం రోజుల్లోనే సమర్థవంతమైన పోలీసు అధికారిగా పేరు తెచ్చుకున్న డీఎస్పీ శ్రీనివాసులు బదిలీ కావడం విచారకరం.

రేపు చలో విజయవాడ

రాజంపేట టౌన్ : మున్సిపల్ కార్మికుల ఈనెల 22న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ పేర్కొన్నారు. ఆ మేరకు ఆదివారం రాజంపేట ఎన్జీవో హోంలో చలోవిజయవాడ గోడపత్రాలనుఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో అంగనX వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరమ్మ, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

చెరువులను తలపిస్తున్న రహదారులు

● పట్టించుకోని అధికారులు.. ● ఇబ్బందుల్లో ప్రజలు



రాజంపేట హైవేపై ఏర్పడిన గుంత



కలెక్టర్ బంగ్లా పక్కవీధిలో గుంతలో నిలిచిన నీరు

రాజంపేట టౌన్

రాజంపేట పట్టణంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రాజంపేట బైపాసు ఎన్X కే ఎన్X కళ్యాణ మండపం ముందు బాగాన కడప-తిరుపతి హైవే రోడ్డు బాగా దెబ్బతింది. ఈ రోడ్ల గుండా నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయి. ఇందులో కొన్ని వాహనాలు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకునేవారులేరు. ఈ మధ్యకాలంలో రోడ్లు సరిగ్గా లేకపోవడంతో ప్రమాదాలు జరిగి మృత్యుబారీన పడిన సంఘటనలు ఉన్నాయి. బోయనపల్లె అన్నమయ్య 108 విగ్రహం ఎదురుగా రోడ్డు పెద్ద బావిలాగా దర్శనమిస్తోంది. ఇక్కడ వాహనం దిగితే ఇక అంతే గతి.. అన్న విధంగా తయారైంది. శనివారం ఆర్అండ్బి అధికారులు దానిపై మట్టిని వేసి కప్పారు. ఒక్క చోట కప్పారే.. తప్ప మిగిలిన చాలా చోట్ల అలాగే వదిలేశారు. గుంతలను మట్టితో కాకుండా గట్టిగా కంకరతో కూడిన తారు వేయాలి. ఇక పట్టణ విషయానికి వస్తే బీయస్ హాల్ పక్క వీధిలో ఎప్పుడూ నీరే.. రోడ్డు ఉన్న దాఖలాలే లేవు. ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే అక్కడికి వచ్చి దీనిని పరిష్కరించాలని అధికారులకు తెలిపినా ఫలితం శూన్యమని స్థానికులు అంటున్నారు. ఇది మాది కాదు.. మున్సిపాలిటీది అని పంచాయతీ అధికారులు, ఇది మాది కాదు పంచాయతీది.. అని మున్సిపాలిటీ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అలాగే నూనెవారిపల్లె రోడ్డు కలెక్టర్ బంగ్లా పక్క వీధిలోని రోడ్డు బావిని తలపిస్తోంది. గుంతలు పెద్దగా పడి దానిలో వర్షపు నీరు నిలిచి నిల్వ ఉండడంతో దోమలు విజృంభించి వ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీ వాసులంటున్నారు. కాగా సమద్ థియేటర్ ఎదురుగా ఆర్.ఎస్.రోడ్డుపై గుంత పడి వర్షపు నీరునిలుస్తోంది. అలాగే పట్టణంలో పలు రోడ్లలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలిచి వాహనాదారులను తీవ్ర అవస్తలకు గురిచేస్తున్నది. నియోజకవర్గ కేంద్రం రోడ్లే ఇలా ఉంటే ఇక గ్రామీణ రోడ్ల గురించి చెప్పనలవికాదు.



బీఎస్ హాల్ పక్కవీధిలో నిలిచిన వర్షపు నీరు



బోయనపల్లెలో
మెయిన్ రోడ్డు పక్క గుంత ఏర్పడి నిలిచిన నీరు

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

-రూ.7540 స్వాధీనం

రాజంపేట టౌన్ : రాజంపేట మండల పరిధిలోని పోలి అప్పారాజుపేట దళిత వాడ కంపచెట్లల్లో ఆదివారం పేకాట ఆడుతున్న 5మంది పేకాట రాయుళ్ళను పట్టుకున్నట్లు మన్నూరు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు రమణయ్య, మహేష్, శ్రీనివాసులు, గురుమూర్తి, నరసింహులు అనే 5మంది పేకాట ఆడుతుండగా అందిన సమాచారం మేరకు 5మందిని పట్టుకొని వారి వద్ద ఉన్న పేకముక్కలతో పాటు 7540 రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడిలో హెడ్కానిస్టేబుల్ శంకర్నాయక్ పోలీసులు చంద్రశేఖర్, ప్రభాకర్, రవిశంకర్లు ఉన్నారన్నారు. ఎక్కడైనా పేకాట ఆడుతుంటే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ కోరారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మ
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

13 గుట్కా బస్తాలు పట్టివేత



గుట్కా నిందితులతో సీఐ మురళీనాయక్, ఎస్ఐలు సత్యనారాయణ, రాజగోపాల్

రాజంపేట టౌన్ : రాజంపేట పట్టణ పోలీస్స్టేషనX పరిధిలో సుమారు రూ.2లక్షలు విలువ చేసే 13గుట్కా, పొగాకు బస్తాలను పట్టుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు మన్నూరు సీఐ మురళీనాయక్ తెలిపారు. ఆదివారం పట్టణ ఎస్ఐలు సత్య నారాయణ, రాజగోపాల్లు, ఐడీపార్టీ రమేష్ లతో కలిసి సీఐ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళీ మా ట్లాడుతూ రాజంపేటకు చెందిన గురుప్రసాద్, వేణు, జగదీష్, రాజాశ్రీనివాసుల దగ్గర ఉన్న గుట్కా, పొగాకు పట్టుకోవడం జరిగిం దన్నారు. పట్టుబడిన వాటిలో హాన్X్సలు 19320పోచ్X లు, గేమ్గుట్కా 4095 పోచ్X లు, ఖలేజా గుట్కా 765పోచ్X లు, మీరాజ్ పెద్దవి 1215పోచ్X లు, మీరాజ్ చిన్నవి 1980పోచ్X లు, ఎంజీఎం గుట్కా 490పోచ్X లు, చైనీఖైనీ 308 పోచ్X లు దాంతో పాటు గుట్కా పోచ్X లు 5350పట్టుకోవడం జరిగిందన్నారు. వీటన్నిం టినీ కడప ఫుడ్ ఇనX స్పెక్టర్కు అప్పగిస్తామ న్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్లు సుధాకర్, ప్రసాద్, రామకృష్ణ, నాగేశ్వరయ్య, రమణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గుట్కా బస్తాలు

ఝరికోన ప్రాజెక్టు కాలువలు నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి.

సుండుపల్లె: మండలానికి సాగు, తాగునీటి కొరత తీర్చేందుకు ఝరికోన ప్రాజెక్టు కాలువలు నిర్మించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ఎంఆర్సీ భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తీవ్ర తాగునీటి సమస్య ఉన్నందున రాబోయే జనవరి కల్లా రోళ్లమడుగు నుంచి అన్ని గ్రామాలకు నీటిని అందించడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని వెల్లడించారు. మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్ను 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ వైద్యారోగ్యశాఖా మంత్రితో పాటు సంబంధిత శాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అలాగే రాయచోటి, రాయవరం రోడ్డును డబుల్రోడ్డుగా నిర్మించాలని, మండలానికి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రిని కలిసి కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు త్వరలో కొత్త సర్వీసు రూల్స్ విడుదల కానున్నట్లు ఆయన వెల్లడించారు. సీపీఎస్ను రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరించేంతవరకు కృషి చేస్తానన్నారు. ఎయిడెడ్, గురుకుల, మోడల్ స్కూల్ టీచర్లకు 1వ తేదీనే జీతాలు చెల్లించడంతో పాటు హెల్త్కార్డుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్వశిక్షా అభియాన్లో పనిచేస్తున్న 20 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు గౌరవ వేతనాలు పెంపుతో పాటు సీపీఎస్, ఈఎస్ఐ సౌలభ్యం కల్పించాలని కోరారు. మండల వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి శాయాశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ స్టేట్ కౌన్సిలర్ రవీంద్రనాథరెడ్డి, మండల అధ్యక్షులు ఇస్మాయిల్, ఆరీఫుల్లా, గణపతినాయక్, యూటీఎఫ్ నాయకులు శ్రీధర్రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చ యూతX అధ్యక్షుడిగా తరుణ్

రాజంపేట : రాజంపేట యువమోర్చ యూతX అధ్యక్షుడిగా తరుణ్‌కుమార్ ను ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం జాతీయ నాయకుడు నాగోతు రమేష్‌నాయుడు బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. పట్టణాధ్య క్షుడు విజయేంద్ర, కార్యదర్శి నాసారుద్దీX , నాయకులు నాగేశ్వర్‌రావు, కృష్ణాయాదవ్, వెంకటేశ్వర్‌రావు, ప్రభావతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.


యువమోర్చ అధ్యక్షునికి కండువా కప్పుతున్న బీజేపీ నాయకులు

సొంఠంవారిపల్లె సర్పంచ్ బ్రహ్మానందం రాజీనామా

సుండుపల్లె: మండలంలోని సొంఠంవారి పల్లె సర్పంచ్ బ్రహ్మానందం తన పదవికి రాజీనామా చేశారు. ఆ మేరకు రాజీనామా పత్రాన్ని కడప డీపీవోకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచX మాట్లాడుతూ తన సతీమణి పద్మారాణి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారన్నారు. దీంతో ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో సర్పంచX పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

హాస్టళ్లలో వసతులు కల్పించాలి

రాజంపేట టౌన్ : పట్టణంలో గల హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వర కోరారు. ఆదివారం పట్టణంలో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామని, ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వసతి గృహాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, సూర్య, దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సేవ కోసమే లేబాకు నారాయణరెడ్డి ట్రస్ట్

రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మంతో జరిపిన చర్చలు ట్రస్ట్ చైర్మెX ఎల్వీకే


ఆర్డీవో వీరబ్రహ్మంతో చర్చలు జరుపుతున్న ఎల్.విజయకృష్ణారెడ్డి

రాజంపేట : ప్రజలకు తమ వంతు సేవలు అందించాలనే లక్ష్యంతో తమ తండ్రి లేబాకు నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయనపేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆ ట్రస్ట్ చైర్మెX , అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి(ఎల్వీకే) వెల్లడించారు. ఆదివారం రాజంపేటలో ఆర్డీవో వీరబ్రహ్మంతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలపై ఎల్వీకే చర్చించారు. ఆ మేరకు ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళి వీరబ్రహ్మంతో ట్రస్ట్ ద్వారా చేయనున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎల్వీకే మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఈ ట్రస్ట్‌ను రాజంపేట డిగ్రీ కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్యా, సామాజిక చైతన్యం, వనసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత తదితర అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 10గంటలకు తొలి కార్యక్రమంగా పోటీ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకు మెళుకువలు అందించడానికి హైదరాబాదులో ప్రముఖ విద్యావేత్త వాసిరెడ్డి అమర్‌నాద్‌చే ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఆర్డీవో వీరబ్రహ్మం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. రాజంపేట పట్టణంలోని చుట్టుపక్కల విద్యార్థులకు ఉద్యోగాల నియామకంలో పోటీ పరీక్షల్లో పాటించాల్సిన మెళుకువలపై అవగాహన ఉంటుందని, తప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎల్వీకే కోరారు. కార్యక్రమం తరువాత రాజంపేట ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మంటపంపల్లె రైల్వేకేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న దృశ్యం

నందలూరు : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుంతకల్ డివిజనల్ అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ షేక్ అబ్దుల్ హుస్సేX పేర్కొన్నారు. ఆదివారం మంటపంపల్లె రైల్వే కేంద్రంలో స్వచ్ఛభారతX లో భాగంగా రైల్వే ఎలక్ట్రికల్ కార్మికులు నందలూరు క్రికెట్ కోచింగ్ సబ్‌సెంటర్ క్రీడాకారులతో కలిసి రైల్వే కేంద్రంలోని చెత్తాచెదారాన్ని , కంప చెట్లను తొలగించి పరిసరాల పరిశుభ్రతను పాటించారు. ఈ సందర్భంగా ఏడీఈఈ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలనే ముఖ్యఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛభారతX ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ స్వచ్ఛభారతX లో ప్రజలు ముందుకు వచ్చి తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దేశవ్యాప్తంగా స్వచ్ఛభారతX విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కడప ఎస్ఎస్ఇ షేక్ మహ్మద్‌బాషా, ఏఎస్ఎం సుబ్రమణ్యం, ఎస్‌సిఎం సుధాకర్, రైల్వే ఎలక్ట్రికల్ కార్మికులు బూజల సుధీర్, జవహర్ బాషా, అన్వర్‌బాషా, పి.వి.రమణ, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కేసు నమోదు

సుండుపల్లె: సుండుపల్లె- పీలేరు మార్గంలో ఆదివారం వాహనాల తనిఖీలో భాగంగా మూడు డ్రంక్ అండ్‌డ్రైవ్‌కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. అలాగే బెస్తపల్లె సమీపంలో నిర్వహిస్తున్న బెల్టుషాపుపై దాడులు నిర్వహించి పది మద్యం బాటిళ్లను స్వాధీన పర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వాహనాల తనిఖీ

సుండుపల్లె మండలంలోని బైరాగిగుట్ట వద్ద ఆదివారం నిర్వహించిన వాహన తనిఖీలో రికార్డులు సక్రమం గా లేని 15 వాహనాలపై రూ.2 వేలు అపరాద రుసుం విధించినట్లు ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

విద్యార్థుల ఆకలికేకలపై డీడీ సరస్వతి ఆగ్రహం


ఎస్సీ హాస్టల్ తనిఖీలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీడీ సరస్వతి


హాస్టల్‌లో బోరును పరిశీలిస్తున్న డీడీ సరస్వతి

ఒంటిమిట్ట

విద్యార్థుల కడుపులు మాడు స్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారా.. అసలు ఏమనుకుంటున్నారు... అంటూ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి ఎస్సీ హాస్టల్ వార్డెX పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆదివారం అన్నమో.. రామచంద్రా... ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల ఆకలి కేకలు... అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. ఆదివారం ఒంటిమిట్టకు వచ్చి ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసి విచారణ చేపట్టారు. అలాగే రికార్డులను, నిత్యావసర వస్తువుల గదిని, వంటశాలను, బోరును పరిశీ లించారు. వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వార్డెX సక్రమంగా హాస్టల్‌కు రావడం లేదని, అన్నం, మంచినీరు అందడంలేదని ఈ సందర్భంగా విద్యార్థులు ఆమె దృష్టికి తెచ్చారు. కాస్మోటిక్ చార్జీలు సక్రమంగా ఇవ్వడం లేదని, సరైన వసతులు కల్పించక చాలా మంది తోటి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విద్యార్థులు వారి ఇళ్ళకు వెళ్ళిపోయారని తెలిపారు. అనంతరం అడ్వకేట్ భవనాచి రామదాసు, మండల జూపూడి మాలమహానాడు కన్వీనర్ కత్తి చంద్రలు కూడా హాస్టల్‌కు వచ్చి వార్డెX భాస్కర్‌పై డీడీ సరస్వతికి ఫిర్యాదు చేశారు. వార్డెX హాస్టల్‌కు రావడం మానేశారని, దళిత విద్యార్థులకు అన్నం పెట్టకుండా చిన్నచూపు చూస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నీరుగారుస్తుండటం విచారకరమని వారన్నారు. వెంటనే వార్డెX ను బదిలీ చేసి మరో వార్డెX ను నియమించాలని వారు కోరారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకొని మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నావంటూ.. వార్డెX భాస్కర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే హాస్టల్‌లో ఇన్ని రోజు లుగా విద్యార్థులకు భోజనం, నీరు అందక సరైన వసతులు కల్పించకుంటే తమ దృష్టికి ఎందుకు తేలేదంటూ రాజంపేట ఏఎస్ డబ్ల్యూవో రామయ్యపైన కూడా ఆమె మం డిపడ్డారు. విద్యార్థుల పట్ల ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్ ఇనX చార్జి బాధ్యతల నుంచి వార్డెX భాస్కర్‌ను తప్పించారు. ఆయన స్థానంలో మంటపం పల్లె వార్డెX ప్రకాశంను ఆమె నియమించారు. హాస్టల్‌లో చెడిపోయిన మోటారును మరమ్మ తులు చేయించారు. కొందరు పిల్లలకు కాస్మోటిక్ చార్జీలను ఇప్పించారు. ఇక నుంచి విద్యార్థులకు భోజనం, నీరు సక్రమంగా అందించి మెరుగైన వసతులు కల్పించాలని ఆమె నూతన వార్డెX ను ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థులను తిరిగి హాస్టల్‌కు రప్పించాలని ఆమె చెప్పారు. మరోసారి హాస్టల్‌కు సంబంధించిన ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు.



జీరంగి పురుగు



మిడత



కప్ప



పేడపురుగు

పంటకు మిత్రులు..

రైతులకు నేస్తాలు



మిత్ర కీటకాలతో రైతులకు ఎన్నో ఉపయోగాలు

క్రిమిసంహారక మందుల పిచికారి తగ్గించాలి

పంటలకు మేలు చేసే కీటకాల పట్ల రైతులకు అవగాహన అవసరం

వానాకాలం జిల్లాలో పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పంట పొలంలో పురుగులు కనిపిస్తే చాలు ఇష్టారాజ్యంగా మం దులు పిచికారి చేస్తారు. కానీ పంట చేలలో ఉన్న పురుగుల విషయంలో రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్లే వారు విచ్చల విడిగా పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. అన్ని పురుగులు పైరుకు, పంటకు శత్రువులు కాదు. వాటిలో పంటకు మేలుచేసేవి ఉం టాయి. అందువల్ల రైతులు పంటల సాగు విషయంలో వ్యవసాయ అధికారుల సాయం తీసుకుని ముందుకు సాగితే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది. పంటలు సాగుచేస్తున్న రైతులు పంటలో ఉన్న పురుగుల గురించి తెలుసుకోవాలి. అవి మన పంటను నష్టపరుస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలి. పంటను ఆశించిన తెగులు, చీడల గురించి అవగాహన పెంచుకోవాలి. ఇష్టారాజ్యంగా క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తే సంటను కాపాడే మిత్రపురుగులు కూడా చనిపోయి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మిత్రపురుగులను రైతులు కాపాడుకుంటే శత్రు పురుగుల నుంచి తమ పంటలను కాపాడుకోవచ్చు. దీంతో రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుంది. పంటకు మిత్రులు రైతులకు నేస్తాలైన వాటి గురించి బద్వేల్ వీరారెడ్డి అగ్రికల్చర్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎన్. క్రిష్ణప్రియ అందిస్తున్న వివరాలు మీకోసం.. కడప, ఐటిఐ సర్కిల్



డాక్టర్ ఎన్. క్రిష్ణప్రియ (అసిస్టెంట్ ప్రొఫెసర్ , వీరారెడ్డి అగ్రికల్చర్ కళాశాల బద్వేల్)

ఆరుద్ర (అక్షింతల) పురుగు (లేడీ బగ్ బీటర్స్)



ఈ పురుగులు చిన్నవిగా, కుంభాకారంగా లేత రంగులో ఉంటాయి. వీటిపై నల్లటి మచ్చలు తాబేలు చిప్పలా ఉంటుంది. ఇవి పంటలోని పేనుబంక, తెల్ల బంక పురుగులను, పురుగు గుడ్లను, లార్వాలను తింటాయి. ఇవే కాకుండా చిన్నచిన్న పురుగులను దోమలను, తామర పురుగులను తిని పంటలను కాపాడుతాయి.

గ్రౌండ్ బీటర్స్



గోధుమ లేదా నలుపు రంగు కలిగి మెరుస్తూ ఉంటాయి. ఇవి రాళ్లకింద,దుంగలు బెరడు, శిథిలాల కింద ఉంటాయి. రాత్రిపూట చీడ పురుగులు, లద్దెపురువులు, నల్లి గుడ్లు, ఫ్లగ్స్ , నల్లులను తింటాయి.

ప్రేయింగ్ మాన్ టిడ్ (వనదేవత గొల్లభామలు)

ఈ పురుగులు ఆకుపచ్చగా ఉంటాయి. ఇది ముందు కాళ్లతో చిన్న పురుగులపై దాడి చేసి ఆకస్మాత్తుగా తినేస్తుంది. శనగపచ్చ, లద్దెపురుగులను తిని పంటలకు మేలు చేస్తుంది.

తూనీగ..



తూనీగలు తనకంటే చిన్నగా ఎగిరే కీటకాలను వేటాడుతాయి. ఇవి నీరు న్న చోట సర్వసాధారణంగా కనిపిస్తాయి. ఇవి ఎగురుతూ వాటి పెద్దకళ్లను ఉపయోగించి ఆహా రం కోసం వేటాడి ఎగురుతూనే తమ పదునైనా కాళ్లతోనే పురుగులను చంపుతాయి. ముఖ్యంగా పంటలపై వాలిన ఈగలు, దోమలను తిం టాయి.

తుమ్మెదలు..

ఇవి ఎక్కువగా వేసవి ప్రారంభంలో కనిపిస్తాయి. పంటను నష్టపరిచే చిన్నచిన్న కీటకాలను, నత్తలన తింటాయి.

క్రైసోపా (గ్రీన్ లేస్‌వింగ్)



ఆకుపచ్చ లేదా గోధుమ రంగులో ఉంటాయి. శరీరం కంటే రెక్కలు మూడురెట్లు అధికంగా ఉంటాయి. ఇవి అఫిడ్స్, మిలీబగ్స్, త్రిప్స్‌ను తింటాయి. పూర్తిగా ఎదిగిన లార్వాలైతే రోజు కు వందకంటే ఎక్కువ కీటకాలను నాశనం చేస్తాయి.

చీమలు



ఇవి పొలాల్లో తిరుగుతున్న పురుగులను పెనుబంక, పచ్చ దోమ గుడ్లను తిని రైతులకు సహాయం చేస్తాయి.

కంది రీగలు



ఇవి మొక్కల్లో పరపరాగ సంపర్గానికి ఉపయోడపడి ఫలధీకరణం జరిగేలా సహాయపడి హానికరమైన పురుగులు పంటపై పెట్టే గుడ్లను తినివేసి వాటి ఉధృతి తగ్గించడంతో పాటు పంటను రక్షిస్తాయి. లద్దెపురుగులను ఇష్టంగా తింటాయి.

వాన పాములు



ఇవి మట్టిని విసర్జించడం వల్ల భూమిలోని వ్యర్థపదార్థాలను పంట అవశేషాలను తింటూ భూమికి బలాన్ని, సత్తువను ఇస్తాయి. అందువల్లే వాటిని రైతు నేస్తాలుగా పిలుస్తారు. ఇవి తోటల మొదళ్లలో వేస్తారు. పొదల్లో వానపాములు తిరుగుతుండటంతో పొదలు గట్టి పడకుండా ఉండి నీటిని భూమిలోకి పూర్తిగా ఇంకిపోయేలా చేస్తాయి.

సాలె పురుగు (స్పైడర్)



ఈ పురుగులు పంట మొక్కలలో గూళ్లు అల్లుతూ వీటి కంటే చిన్న పురుగులను, దోమలను, నల్లులను, లార్వాలను , రెక్కల పురుగులను తిని పంటను రక్షిస్తాయి.

ఇలాంటి మిత్ర పురుగులే కాకుండా ఇంకా ఎన్నో రకాల పురుగుల వల్ల పంటలకు హాని కలిగించే కీటకాలు రైతులకు సహాయం చేస్తాయి. కానీ రైతులు వీటిని గుర్తించక పురుగు మందులు విరివిరిగా పం టలపై పిచికారి చేసి మిత్ర కీటకాలను చంపేస్తున్నారు. ఈ విధానాన్ని పూర్తిగా మానుకోవాలి. పంటలను నష్టపరిచేవా, లాభం చేకూర్చేవా అని గమనించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సుందరం.. సునయనం... సుమనోహరం....



భూమ్యాకాశాలను ఏకం చేసే నేలతల్లి పైరు పచ్చల వడ్డాణం సింగారించుకుంది. కళా హృదయులను కనువిందు చేసే ఈ నయన మనోహర దృశ్యం కడప సమీపంలోని వాటర్ గండి వద్ద ఆంధ్రజ్యోతి కెమెరాకు చిక్కింది

రేపటి నుంచి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

రైల్వేకోడూరు: పట్టణంలోని గుంజననది ఒడ్డున వెలసిఉన్న వెంకయ్యస్వామి ఆలయంలో ఈనెల 22నుంచి 24వతేదీ వరకు ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీఅధ్యక్షుడు కారుమంచిచంద్రయ్య, కోశాధికారి గౌనూతలప్రభాకర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22న పంచామృతాభిషేకం, షోడోపచారపూజలు, గోపూజ, అన్నపూర్ణాదేవిపూజ, పల్లకీసేవ ఉంటాయని తెలిపారు. 23న ప్రజాపిత బ్రహ్మకుమారీ ఉపన్యాసం, శ్రీరామభక్తబృందంచే సంకీర్తనలు, అన్నదానం, 24వతేదీన చెక్కభజనలు, స్వామివారికి ప్రత్యేకపూజలు ఉంటాయని కార్యక్రమాలను విజయవంతంచేయాలని కోరారు.

లారీపై ప్రయాణం.. ప్రమాదం కాదా..!



కూలీలతో వెలుతున్న బొప్పాయి లారీ



కోడూరులో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద బొప్పాయిలారీలు

రైల్వేకోడూరు

అడుగడుగునా ప్రాణగం డం అని తెలిసినా.. బొప్పాయి లారీలపై కూలీలు అధికసంఖ్యలో ప్రయాణిస్తుంటారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో అత్యధికం గా బొప్పాయితోటలను రైతులు సాగుచేస్తున్నారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కత్తా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర నగరాలనుంచి మార్వాడీ షేట్లు రైల్వేకోడూరులో మకాంవేసి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలు పెద్దవిగా ఉంటాయి. అయితే లోడుకుమించి కాయలు ఉంటాయి. ఆలోడుపై కూలీలను వేసుకుని వస్తుంటారు. రైల్వేకోడూరుపట్టణంలోని చిట్వేలిరోడ్డులో తగ్గులో విద్యుత్‌తీగలు బొప్పా యి లారీలకు తగులుకుని కూలీలకు ప్రతినిత్యం ఏదోఒకః ప్రమాదం జరుగుతూనే ఉంది. కోడూరులో సుమారుగా 100 పైగా ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలు ఉంటాయి. వాటికి పర్మిట్లు ఉన్నాయా? లేవా?అనేది అధికారులు పరిశీలించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో విద్యుత్ ప్రమాదాలు జరుగగా కొన్నిరోజులు మాత్రమే అధికారులు చర్యలుతీసుకుంటున్నారు. మళ్లీ వాటిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో సుమారుగా 3వేలమందికి పైగా కూలీలు కేవలం బొప్పాయినే నమ్ముకుని జీవిస్తున్నారు. బొప్పాయి లారీలు కూలీలప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. లారీలు కాకుండా వేరొక వాహనాల్లో కూలీలను తోటలవద్ద తరళిస్తే ఎక్కువ ఖర్చులు వస్తాయని వ్యాపారులు స్వార్థం కోసం కూలీలను బలిచేస్తున్నారు. అధికబరువు, అధికంగా లోడు దానిపై కూలీలు ఎక్కికూర్చుని ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామానికి చెందిన క్రిష్ణయ్య బొప్పాయిలారీ వెళుతుండగా విద్యుత్ తీగలుతగులుకుని అక్కడికిఅక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. బొప్పాయి వ్యాపారాలు చేసేవారు ఖద్దరు బాబులతో సంబంధాలు ఉండడంతో అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలుతీసుకుని బొప్పాయి లారీలను మైదానంలో ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

సెల్‌ఫోన్ దొంగ పోలీసులకు అప్పగింత



గ్రామస్తులు వెంబడించి పట్టుకున్న సెల్‌ఫోన్ దొంగ జగన్

పుల్లంపేట : సెల్‌ఫోన్ దొంగిలించి తప్పించుకొని తిరుగుతుండగా ఆదివారం పుల్లంపేట గ్రామస్తులు దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకెళితే నెల్లూరుకు చెందిన యువకుడు జగన్ స్థానికంగా పాతసామాన్లతో పొట్టనింపుకునేవాడు. 20రోజుల క్రితం అప్పయ్యరాజుపేట సత్రం వద్ద బద్వేలుకు చెందిన సత్యనారాయణ అనే యువకుడు నిద్రిస్తుండగా అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ ను, చార్జర్‌ను దొంగిలించాడు. ఆదివారం పుల్లంపేటలో సెల్‌ఫోన్ దొంగిలించిన జగన్ ను చూసి సత్యనారాయణ దొంగదొంగ అంటూ బిగ్గరగా కేకలు వేయడంతో నాగలమాను వీధిలో గ్రామస్తులు పట్టుకున్నారు. పట్టుబడిన జగన్ ను పోలీసులకు అప్పగించారు. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

భద్రతతో పనిచేస్తే ప్రమాదాలు ఉండవు

రేణిగుంట రైల్వే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జయంత్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జయంత్‌కుమార్

రైల్వేకోడూరు

రైల్వే సిబ్బంది భద్రతాధ్యాసతో పనిచేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని రేణిగుంట రైల్వేట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జయంత్ కుమార్ తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు రైల్వేస్టేషన్‌లో రైల్వేభద్రతపైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతానియమాలను ఖచ్చితంగా సిబ్బంది పాటించాలని, సిబ్బంది విధుల్లో ఉండగా సెల్‌ఫోన్ ఉపయోగించరాదన్నారు. భద్రతకు సంబంధించిన కరపత్రాలు చదివి వాటిని పాటించాలన్నారు. విధుల్లో ఉన్నప్పుడు భద్రతగురించి చర్చించుకుని దానిపై ధ్యాసపెంచాలన్నారు. ఒకలైను నుంచి మరో లైన్‌లో రైలును పెట్టేప్పుడు తీసుకునే జాగ్రత్తలు పాటించాలని, ఇంజన్‌కూడా తీసుకునేటప్పుడు తీసుకునే జాగ్రత్తలను తీసుకుని భద్రతగా ఉంచాలని, రైలును పక్క ప్లాట్‌ఫాంలో ఉంచిన సమయంలో చైన్లు, స్కిడ్లు తదితరాలను ఏర్పాటుచేసుకుని రైలును కాపాడాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. రేణిగుంటనుంచి నందలూరువరకు రైల్వే ట్రాఫిక్ పై సిబ్బందికి పలుసూచనలు, సలహాలు ఇస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో స్టేషన్‌మేనేజర్ నాగేశ్వర్‌రావు, సీనియర్ గూడ్సు మేనేజర్ ఏ.పరమేశ్వర్‌రాజు, కోడూరు రైల్వేస్టేషన్ మాస్టర్లు ప్రసాద్‌రాజు, రాజరంజ న్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు పట్టివేత

పట్టుబడిన స్మగ్లర్లతో రాజంపేట రూరల్ సీఐ, ఎస్ఐలు



పుల్లంపేట : మండల పరిధిలోని తుమ్మలబైలు అటవీ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న 6 మందిని ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు మన్నూరు సీఐ మురళీనాయక్ తెలిపారు. డీఎస్పీ ఆదేశాల మేరకు పుల్లంపేట ఎస్ఐ చెన్నకేశవ, మన్నూరు ఎస్ఐ మహేష్‌లు మల్లికార్జున, శివరామ్, రెడ్డయ్య, ఈశ్వరయ్య, హరికృష్ణ, రవినాయక్‌లను అదుపులోకి తీసుకొని 5 దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 21మందిని స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించామని, ప్రస్తుతం 15మంది పరారీలో ఉన్నారన్నారు. వారిలో తిరుపతి, చెన్నై ప్రాంతాల వారు ఉన్నారన్నారు. మల్లికార్జున స్మగ్లింగ్‌చేస్తుండగా ఇతని వద్ద శివరామ్, రెడ్డయ్య, ఈశ్వరయ్య, హరికృష్ణ కూలీలుగా పనిచేస్తున్నారని, రవినాయక్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తూ ఆరోపణలు రావడంతో తీసి వేశారని, ప్రస్తుతం స్మగ్లింగ్ కేసు నమోదు చేశామన్నారు.

వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

పుల్లంపేట : వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మన్నూరు సీఐ మురళీనాయక్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పుల్లంపేట పోలీస్‌స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రివేళ ఆర్గనైజర్లు తప్పనిసరిగా కాపలా ఉండాలన్నారు. పెద్దపెద్ద విగ్రహాలను అనుమతించబోమన్నారు. వినాయక నిమర్జనానికి మూడు రోజులు లేదా 5రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎస్ఐ చెన్నకేశవ, మన్నూరు ఎస్ఐ మహేష్‌లు పాల్గొన్నారు.

నంద్యాలలో కస్తూరి ప్రచారం



నంద్యాలలో కస్తూరివిశ్వనాథనాయుడును సన్మానిస్తున్న టీడీపీ నేతలు

రైల్వేకోడూరు: నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి మద్దతుగా రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడు ఆదివారం నంద్యాలలో పలుప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అక్కడ నాయకులు, కార్యకర్తలు ఆయనకు బ్రహ్మరథంపట్టారు. టీడీపీకి ఓటువేస్తే మంచిపాలనతోపాటు నంద్యాలలో అభివృద్ధి జరుగుతుందని, భూమా కుటుంబానికి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని కస్తూరి నంద్యాల ప్రజలకు విన్నవించారు. టీడీపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట మార్కెట్‌కమిటీఛైర్మన్ నేలపాటి రామచంద్రయ్యానాయుడు, ఓబులవారిపల్లె ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు, సీనియర్ నాయకులు ఎర్రగుండ్లనీలకంఠయ్య, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా
ఏఎస్ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

మట్టివిగ్రహాలను ఉపయోగించాలి

రైల్వేకోడూరు: వినాయకచవితి నాడు మట్టివిగ్రహాలను మాత్రమే ప్రజలు ఉపయోగించి పూజలు చేయాలని జైభారత్‌ట్రస్ట్ నేతలు పేర్కొన్నారు. ఆ మేరకు ఆదివారం గోడపత్రాలను వారు విడుదలచేశారు. ఈ సందర్భంగా ఈశ్వర, పెనుబ డిసందీప్, అంకిపల్లెభువనేశ్వర్, రామక్రిష్ణ, మనోహర్‌లుమాట్లాడుతూ ప్లాస్టఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించరాదని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చిరుప్రయత్నమని తెలిపారు.


గోడపత్రాలు విడుదలచేస్తున్న జైభారత్‌ట్రస్ట్

లాభాలు కురిపిస్తున్న చీనీ మొక్కలు

రైల్వేకోడూరురూరల్ : వర్షాలు కురుస్తుండడంతో రైల్వేకోడూరులో చీనీ మొక్కలకు మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో సాగు చేసిన రైతులకు లాభాల వర్షం కురిపిస్తున్నాయి. చీని, నిమ్మ మొక్కలకు ప్రస్తుతం రూ.15 నుంచి 75. రూపాయల వరకు ధరలు పలుకుతున్నట్లు స్థానికులుతెలిపారు. ఇదేవిధంగా ప్రతిఏడాది చీని మొక్కలకు ధరలు నిలకడగా ఉంటే చీని రైతులకు పంటపండినట్లే. రైల్వేకోడూరు మండలం అరటి, బొప్పాయి, మామిడితోటలతోపాటు చీనీ మొక్కలకు పెట్టిందిపేరు. మండలంలోని ఓబనపల్లె, భయనపల్లె, శింగిరివారిపల్లె, రాఘవరాజుపురం, తిమ్మిశెట్టిపల్లె, గుండాలపల్లె, గ్రామాలలో చీని, బాలాజి నిమ్మ, నిమ్మ మొక్కలను ఇక్కడిరైతులు విస్తారంగా సాగుచేస్తారు, జంబేరి, పంగపూరు మొలకలుపై చీని, నిమ్మ, బాలా జి నిమ్మమొక్కలను అంట్లుకట్టి తయారు చేస్తారు. ఇక్కడి చీని, నిమ్మ మొక్కలకు



గతంలో ఇరత రాష్ట్రాలకు తెలంగాణ లోని అన్ని జిల్లాకు సరఫరా అయ్యేవి. అయితే వర్షాభావ పరిస్థితులవల్ల 5 సంవత్సరాలుగా చీని, నిమ్మమొక్కలకు ధరల్లేక చీని రైతులు తీవ్రంగా నష్టపోయారు. చీని, నిమ్మ తోటలను సాగుచేయడమే కొందరురైతులు మానుకున్నారు. ప్రస్తుతం చీని, నిమ్మ మొక్కలకు మళ్ళీ డిమాండ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాలనుంచి చీనీ మొక్కలకు విరివిగా రైతులు వస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల విస్తారంగా వర్షాలు పడడంతో చీనీ మొక్కలకు మరింత డిమాండ్ పెరిగిందని ఇక్కడి రైతు లు అంటున్నారు.

స్వచ్ఛ రైల్వేస్టేషన్ చేయడమే లక్ష్యం


రైల్వేస్టేషన్‌లో చెత్తచెదారాలను తొలగిస్తున్న రైల్వేఅధికారులు, సిబ్బంది

రైల్వేకోడూరు: కోడూరు రైల్వేస్టేషన్ ను స్వచ్ఛతగా చేయడమే తమలక్ష్యమని రేణిగుంటరైల్వే ట్రాఫిక్‌ఇన్‌స్పెక్టర్ జయంత్‌కుమార్, స్టేషన్‌మేనేజర్ నాగేశ్వర్‌రావు, సీనియర్‌గూడ్సుమేనేజర్ ఏ.పరమేశ్వర్‌రాజులు తెలిపారు.
ఆదివారం భారతరైల్వే మంత్రి త్వశాఖ ఆదేశాల ప్రకారం స్థాని క రైల్వేస్టేష న్ ఆవరణంలో గుంతకల్ డివిజన్ రైల్వే సీనియర్ సేఫ్టీఅధికారి ఎన్.హరి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వతేదీ నుంచి 30తేదీ వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని రైల్వేమంత్రిత్వశాఖ ఆదేశాలు జారీచేశారని తెలిపారు. రైల్వేస్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛ రైల్వేస్టేషన్లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రైల్వేశాఖ ముందుకుపోవడానికి దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కోడూరు రైల్వేస్టేషన్‌మాస్టర్లు ప్రసాద్‌రాజు, రాజరంజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ వెంటనే విధానాన్ని రద్దుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజరత్నం, సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు

రైల్వేకోడూరు
కాంట్రిబ్యూటరీ పెన్షన్‌విధా నాన్ని(సీపీఎస్) 2004సెప్టెంబర్1 తరువాత నియమితులైన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగు లందరికీ రద్దుచేయాలని రాష్ట్ర సీపీఎస్ నాయకుడు రాజరత్మం తెలిపారు. ఆదివారం కోడూరు ఎన్జీవోహోంలో ఉపాధ్యాయులు మస్తాన్‌బాషా, కుమార్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని చాలా కాలంగా ప్రభుత్వాలను అడుగుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటున్నా రన్నారు. ప్రతి ఉద్యోగి సెప్టెంబర్ 1న తలపెట్టిన మిలియన్‌మార్చ్ కార్యక్రమానికి హజరుకావాలని కోరారు. సమావేశంలో ఉద్యమానికి రాష్ట్రకాపునాడు ప్రచారకార్యదర్శి నాగిశెట్టిహరిహరనాథ్ రూ.10వేలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఫణీంద్రయాదవ్, సంపత్ కుమార్, కిరణ్‌కుమార్, నాగరాజు, అశోక్‌కు మార్, కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటిచలపతి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో వైసీపీ గెలుపు తథ్యం

నందలూరు : నంద్యాల ఉప ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాలలో వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి గెలిపించాలని ఆకేపాటి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి ఫోన్ లో మాట్లాడుతూ అవినీతి-నీతికి మధ్య ఈ ఎన్నిక జరుగుతోందన్నారు. చంద్రబాబు పాలన రాష్ట్రంలోని ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఆ పార్టీకి గట్టి గుణపాఠం నేర్పుతారని అన్నారు. ఈ ప్రచారంలో ఆయ న వెంట నందలూరు, రాజం పేట వైసీపీ నాయకులు అరిగెల సౌమిత్రి, పల్లె శివశం కర్‌రెడ్డి, నాగరాజు, ఆకుల శంకర్, శివ, పాటూరు సత్యరామస్వామి, మర్రిరవిలు పాల్గొన్నారు. వెంకటరెడ్డి, లింగం లక్ష్మీకర్, శంకర్‌రెడ్డి తదితరులు వైసీపీ తరపున ప్రచారం నిర్వహించినట్లు రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ తెలిపా తెలిపారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి విజయం తథ్యమని వారు జోస్యం చెప్పారు.


నంద్యాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

వార్డెన్ భాస్కర్‌ను సస్పెండ్ చేయాలి

ఒంటిమిట్ట : హాస్టల్ విద్యార్థుల కడుపు కొడుతున్న ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్ వార్డెన్ భాస్కర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్‌ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్ సందర్శనకువచ్చిన ఎస్సీ డీడీ సరస్వతికి ఓబులేసుయాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టని వార్డెన్ పై వారు మండి పడ్డారు.

ఉపాధ్యాయుడి మృతి -పలువురి నివాళి

నందలూరు : మండలంలోని బాలకృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీగ్రేడు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కడివేటి శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు అబ్బిగారి రాజేంద్రప్రసాద్, అల్లం అశోక్‌కుమార్‌లు కడివేటి శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లం అశోక్‌కుమార్ మాట్లాడుతూ కడివేటి శ్రీనివాసులు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులుగా ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా రచయిత, దర్శకుడు, నిర్మాతగా వ్యవహరించి చిన్న కుటుంబం-చింతలు లేని కుటుంబం అనే పేరుతో ఒక లఘుచిత్రాన్ని తీసి సిడిల రూపంలో విడుదల చేశారని అన్నారు. యూటీఎఫ్ నాయకులు రౌఫ్‌బాషా, ఎస్‌టియు జిల్ల నాయకులు సంజీవ ప్రసాద్, గాదెన వెంకటరమణ, మండల నాయకులు చంద్రకుమార్, సుబ్రమణ్యం, మహేశ్వరబాబు, నారాయణస్వామి, లక్ష్మీకాంతమ్మ, షఫీవుల్లా, పీఆర్‌టియు నాయకులు శివశంకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

నంద్యాలలో చిట్వేలి వైసీపీ నాయకుల ప్రచారం

చిట్వేలి : ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నికల్లో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుతో కలిసి చిట్వేలి మండల వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం నంద్యాల 12వ వార్డులో చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులరెడ్డి, ముద్దాబాబుల్‌రెడ్డి, చొప్పా


నంద్యాల 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న చిట్వేలి, పుల్లంపేట, ఓబులవారిపల్లె వైసీపీ నాయకులు

సెమిస్టర్ విధానానికి అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకారం

● ఉపాధి దిశగా విద్యాబోధన - సార్వత్రిక విద్యలో సరికొత్త మార్పులు

● 'ఆంధ్రజ్యోతి'తో అంబేద్కర్ యూనివర్సిటీ ఏ.డి డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి



డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి

రాజంపేట : సెమిస్టర్ విధానానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకారం చుట్టిందని, అదే విధంగా ఉపాధి దిశగా విద్యాబోధనే లక్ష్యంగా సార్వత్రిక విద్యలో అనేక కొత్త మార్పులు తీసుకొస్తున్నట్లు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అంబేద్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి(ఎల్వీకె) వెల్లడించారు. ఆదివారం రాజంపేటకు వచ్చిన ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ 2017-18 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. దేశంలోని సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మొట్టమొదటిగా సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత తమ యూనివర్శిటీకే దక్కుతుందని ఆయన వివరించారు. విద్యార్థుల ప్రయోజనాలు కాపాడటం, వారికి లబ్దిచేకూర్చే లక్ష్యంగా ఛాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్(సి.బి.సి.ఎస్)సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు. విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి కోర్సులు అందుబాటులో తీసుకొస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచే డిగ్రీ కోర్సులతో పాటు ఎంబీఏ, బీఎల్ఐఎస్సీ, ఎన్సీ కోర్సులు కూడా సెమిస్టర్ విధానంలో కొనసాగుతాయన్నారు. ఇప్పటికే బీఈడీ కోర్సు సెమిస్టర్ విధానంలో కొనసాగుతుందన్నారు. ఈ విధానం వల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందన్నారు. ఏడాదికి బదులు 6 నెలలకు ఒక సారి పరీక్షలకు హాజరైన అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేసుకునే వీలుంటుందన్నారు. తద్వారా లోతుగా అధ్యయనం చేసే వెసులుబాటు ఉంటుందన్నారు. విద్యావిషయాలతో పాటు నైపుణ్యాల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. సాంప్రదాయ కళాశాలలు, యూనివర్సిటీలలో చదివే విద్యార్థులు ఏ మాత్రం తీసిపోనిరీతిలో తమ విద్యార్థులు ప్రతిభాపాటవాలు చూపుతున్నారన్నారు. ఇటీవల వెల్లడైన సివిల్ సర్వీస్‌లో కూడా తమ విద్యాలయం విద్యార్థి గరికిపాటి బిందు మాధవ్ 172వ ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాలలో అనేక మంది విద్యార్థులు తమ యూనివర్సిటీలో చదివి అనేక ఉన్నత పదవుల్లో పని చేస్తున్నారన్నారు.

● 24వ తేదీ వరకు అడ్మిషన్ల గడువు : బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని కోర్సుల్లో చేరడానికి అడ్మిషన్ ల గడువును ఈ నెల 24వ తేదీ వరకు ఉంటుందని ఎల్.వికె తెలిపారు. యూనివర్సిటీ డిగ్రీ(బి.ఎ, బికాం, బిఎస్సీ), పిజి(ఎం.ఎ, ఎంకాం, ఎంఎస్సీ), ఎంబీఏ, బిఈడీ, పలు డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఎటువంటి అపరాధరుసుము లేకుండా ఈ నెల 24వ తేదీ లోపల ఫీజులు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చునన్నారు. అడ్మిషన్ లు ఆన్ లైన్ లో పొందాలన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెలాఖరులో యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వెల్లడిస్తామన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్నివర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే ఉద్దేశంతో తమ యూనివర్సిటీ పనిచేస్తోందన్నారు. ఫీజులను డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించే అవకాశముందన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే పద్ధతిని త్వరలో అమలు చేస్తామని ఆయన వెల్లడించారు.

అవగాహన కలిగేలా లఘుచిత్రాలు తీయాలి



మాట్లాడుతున్న ఎస్పీ అట్టాడ బాబూజీ, శ్రీనివాసరెడ్డి



కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



లఘుచిత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ బాబూజీ, వాసు, తదితరులు

కడప, స్పోర్ట్స్ : మెసేజ్ ఓరియంటెడ్ కలిగి సమాజానికి అవసరమైన లఘుచిత్రాలు తీయాలని ఎస్పీ అట్టాడ బాబూజీ సూచించారు. ఆదివారం నగరంలో సెవెన్ కళాక్షేత్రంలో ఎస్‌హెచ్ క్రియేషన్ ఫిలిమ్ ప్లానెట్ వారు నిర్మించిన నేను తప్పుచేశాను లఘుచిత్రం ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో అందరూ తప్పులు చేస్తారని అలాంటి తప్పులు చేయడం వల్ల నష్టాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే విధంగా నేను తప్పుచేశాను లఘుచిత్రం తీయడం మంచి ఆలోచన అని వారి గ్రూప్‌ను అభినందించారు. సమాజంలో జరిగే అధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్నాయని సమాజంలో అందరూ నియమాలు పాటించి సుఖమైన జీవితం గడపాలని సూచించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మనిషి ప్రాణం విలువ కట్టలేనిదని దానిని చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల నష్టపోకూడదన్నారు. పోలీసు అధికారులు, ప్రభుత్వం, ట్రాన్స్‌పోర్టు వారు సాధారణంగా రోడ్డుభద్రతపై చేయాల్సిన కార్యక్రమాలను లఘుచిత్రం ద్వారా తీసిన వారి టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా నేను తప్పుచేశాను లఘుచిత్రాన్ని వారు లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హేమారెడ్డి, క్రియేషన్ శివారెడ్డి, హీరో హేమారెడ్డి, కెమెరామెన్ పీఎన్ రాజు, సుబ్బరాజు, రాజశేఖర్, డీఎస్పీ మాసుమ్‌బాషా, టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీబాషా, పీవీఆర్ ట్రావెల్స్, డిజిటల్స్ అధినేత పోతుల వెంకట్రామిరెడ్డి, వీకే హోండా, రాజా జ్యువెలర్స్, పీవీఆర్ కలర్ ల్యాబ్స్, సన్ రైజర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా క్రికెట్ ప్రాబబుల్స్ ఎంపిక

కడప, స్పోర్ట్స్ : నగరంలోని వైఎస్ఆర్ఆర్, ఏసీఏ క్రికెట్ మైదానంలో క్రికెట్ నెట్స్‌లో కడప జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ శివారెడ్డి, రామమూర్తి ఆధ్వర్యంలో శనివారం అండర్-14 జిల్లా క్రికెట్ ప్రాబబుల్స్ శనివారం ఎంపిక చేశారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా నాగభూషణం, అశ్విన్ కుమార్‌రాజు, శివప్రసాద్, ఖాజామొయిద్దీన్ వ్యవహరించారు. జిల్లా నలుమూలల నుంచి 115 మంది క్రీడాకారులు విచ్చేశారు. ప్రతిభ కనబరచిన 43 మందిని ప్రాబబుల్స్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్రికెట్‌లో రాణించేందుకు అండర్-14 చక్కటి విభాగం అన్నారు. ప్రాబబుల్స్‌కు ఎంపికైన వారికి మ్యాచ్ లు నిర్వహించి జిల్లా జట్టును ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 6 వరకు ఒంగోలులోని పేరిచర్ల, నరసరావుపేటలో జరిగే అంతర్‌జిల్లా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీఏ సంయుక్త కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సభ్యుడు నజీర్ అహ్మద్, అకాడమీ కోచ్ లు శ్రీనివాస్, కిశోర్, సబ్‌సెంటర్ కోచ్ అహ్మద్ పాల్గొన్నారు.

క్రికెట్ ప్రాబబుల్స్‌కు ఎంపికైన వారు

బాలస్వామిరెడ్డి, దిలీప్‌కుమార్, ఫజల్‌కరీం, సాయితన్మయ, గురువెన్కేష్, రణదీప్‌రెడ్డి, శివకేశవరాయల్, గణేష్, సాయిధీరజ్‌రెడ్డి, కల్యాణ్, జిలాన్ ఖాన్, మాధవ్ ఇర్ఫాన్, మెయిసన్, రిత్విక్‌రెడ్డి, కుషినాధరెడ్డి, ఎస్ఎండీ రఫీ, వినోద్‌కుమార్, రోహిత్ వర్మ, జాహిద్‌బాష, నిలేంద్ర, ఆదిత్య, ఫరీద్‌సుజ్వంత్, దర్బార్, రయాన్, సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఓబెదుల్లా, సంజయ్‌భార్గవ్, చక్రపాణి, ఎస్ఎండీ అస్లాం, సాయికిరణ్, ఆసిఫ్ ఖాన్, అజయ సింహారెడ్డి, అమానుల్లాఖాన్, రెడ్డిఇంద్ర గంగూలి, ఆదిల్ హుసేన్, ధనుష్‌రెడ్డి, హేమంత్ అమాన్ జుబేర్, అవినాష్‌తేనేష్, మనోజ్‌కుమార్, ఖాసీం.





ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారులు, సెలక్షన్ కమిటీ

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్

బాలికల ఛాంపియన్ కడప

● బాలుర ఛాంపియన్ కృష్ణా జిల్లా



ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకున్న కృష్ణా జిల్లా బాలురు

జమ్మలమడుగు : జమ్మలమడుగులోని పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగిన రెండవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్‌జూనియర్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్ క్రీడలు ఆదివారం ముగిశాయి. బాలుర ఛాంపియన్‌షిప్‌ను కృష్ణాజిల్లా జట్టు కైవసం చేసుకోగా బాలికల ఛాంపియన్ షి ప్‌ను వైఎస్ఆర్ కడప జిల్లా దక్కించుకుంది. బాలుర విభాగంలో వైఎస్ఆర్ కడపజిల్లా ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా తృతీయస్థానం, శ్రీకాకుళం జిల్లా 4వ స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో కృష్ణాజిల్లా ద్వితీయ స్థానం, గుంటూరు తృతీయ స్థానం, అనంతపురం 4వ స్థానంలో నిలిచాయి. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ పరిశీలకులుగా ఎం. ఎస్.ఉమాశంకర్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి కుమారుడు కడపజిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి సహకారం అందించారు. తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సంఘ కార్యదర్శి ఎర్రన్న తెలిపారు. విజేతలకు ట్రోఫీలను ఉమాశంకర్ అందజేశారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి సత్యప్రసాద్, ఉపాధ్యక్షుడు సజ్జన్న, కోశాధికారి సాంబశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నవీన్‌కుమార్, పీఆర్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రదీప్, జిల్లా సంఘ కార్యదర్శి ఎర్రన్న, మునెయ్య, సుబ్బయ్య, సహాయకులు లక్కిరెడ్డి తిప్పారెడ్డి పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో నేటి నుంచి

కోదండపాణి పవిత్రోత్సవాలు

● టీటీడీ ఆధ్వర్యంలో దుర్గ్మా ఏర్పాట్లు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని కోదండపాణి కోవెలలో సోమవారం సాయంత్రం నుంచి పవిత్రోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడాది పొడవునా కోవెలలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో భక్తులు, సిబ్బంది వల్ల తెలిసీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానివ్వకుండా ఆగమశాస్త్రం ప్రకారం ఈ పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. 21వ తేదీ సాయంత్రం నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ పవిత్రోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం నుంచి చేపట్టారు. కోవెల దక్షిణ ప్రాకారంలో పవిత్రయాగశాలలు, హోమ గుండాలను, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలను ఏర్పాటు చేశారు. అలాగే కోవెల ప్రాకారం చుట్టూ, రాజగోపురం ద్వారం వద్ద చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయాన్ని శుద్ధిచేయడంతో పాటు కలశాల స్థాపన పీఠాలను, పూజాసామగ్రి వస్తువులను శుభ్రం చేస్తున్నారు.



ఒంటిమిట్టలో ఏర్పాటు చేస్తున్న చలువపందిరి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛనX వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డీపీఆర్‌సీకి గ్రహణం..!



- రూ. 2.70 కోట్ల ఖర్చు... ● రూ. 30 లక్షల చెల్లింపులపై మడత పేచీ
- ముందుకు...వెనక్కి గుంజులాడుతున్న పనులు ● ఏడాది నుంచి అదే తీరు...
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

కడప రూరల్ : జిల్లా పంచాయతీ మానవవనరుల కేంద్రం (డీపీఆర్‌సీ) భవనానికి గ్రహణం పట్టింది. 2. కోట్లు అనుకున్న పనులకు మరో 70 లక్షలు అదనంగా ఖర్చుచేసినా...పనులు పూర్తికావడంలేదు. పైగా ఎందుకో ఏమో.... రూ. 30 లక్షల చెల్లింపులపై మడత పేచీ పెట్టారు. దీంతో సదరు కాంట్రాక్టరు పనులను ముందుకూ వెనక్కి గుంజులాగేలా చేస్తున్నారు. ఏడాది నుంచి ఇదేతీరు సాగుతోంది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. గ్రామపంచాయతీలను పటిష్టపరచి తగిన వనరులను సమీకరించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి డీపీఆర్‌సీ భవనాల ఏర్పాటుకు శ్రీకారచుట్టారు. అందులో భాగంగా జిల్లాకు రూ. కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు. దీంతో రెండేళ్ల క్రితం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో అప్పటి జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి గంటా శ్రీనివాస్ రూ. 2 కోట్ల వ్యయంతో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షిస్తుండగా సంబంధించిన నిధులను విడతలవారీగా జడ్పీ అకౌంట్‌కు జమచేశారు. ఈమేరకు సదరు పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రారంభంలో పనులను చకచకా చేశారు. ఇందుకు తగ్గట్టుగానే బిల్లులు కూడా మంజూరు అవుతూ వచ్చాయి. ఇలాంటి క్రమంలో ప్రభుత్వ ఎస్టిమేట్ ప్రకారం రూ. 2 కోట్ల పనులను దాదాపు పూర్తిచేశారు. ఇందులో రూ. 30 లక్షల బిల్లులు కాంట్రాక్టర్‌కు చెల్లింపులు జరగాల్సి ఉంది. ఈ మేరకు సంబంధించిన బిల్లును పంచాయతీరాజ్‌శాఖ జడ్పీశాఖకు పంపారు. అయితే ఎందుకో ఏమో ఆరు నెలల నుంచి జడ్పీ అధికారులు బిల్లులు చెల్లించకుండా మడత పేచీ పెట్టారు. దీంతో కాంట్రాక్టర్ తమకు జడ్పీ నుంచి రావాల్సిన రూ. 30 లక్షల బిల్లులు అధికారులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని జడ్పీ ఛైర్మన్ వద్ద వాయిపోయినట్లు సమాచారం. తనతో పనులను నాణ్యతగా చేయించుకున్నారని దీంతో కాంట్రాక్టులో తమకు ఎలాంటి ఆదాయంలేదని అలాంటప్పుడు అధికారులు తమ నుంచి ఆశించడం మంచిది కాదని చెప్పుకొచ్చినట్లు తెలిసింది. ఈ కారణంగానే బిల్లుల చెల్లింపులో జాప్యంచేస్తున్నారని మీరైనా జోక్యం చేసుకొని బిల్లులు చెల్లించేలా చూడాలని కోరినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా మంజూరైన రూ. 2 కోట్ల నిధులు సరపోలేదనే కారణంతో ఏడాది క్రితం భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయ్యా యి. ఈ విషయం అప్పటి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ దృష్టికి పోవడంతో కలెక్టర్ నిధుల నుంచి అదనంగా మరో రూ.75 లక్షలను మంజూరు చేశారు. అయితే ఈ మేరకు పనులు చేపట్టారు. ఈ నిధులలో సగం డబ్బు విడుదల అయింది. అయితే ఇందుకు సంబంధించిన బిల్లులు పంపగా బ్యాన్‌లో ఉండడంతో ఈ నిధులు కూడా కాంట్రాక్టర్ చేతికి అందలేదు. దీంతో కాంట్రాక్టరు లబోదిబోమంటున్నారు. దీంతో ఏడాది కాలంలో పూర్తికావాల్సిన డీపీఆర్‌సీ భవన నిర్మాణ పనులు రెండేళ్లు కావస్తున్నా ఇంత వరకు ప్రారంభానికి నోచుకోకుండా గ్రహణం పట్టుకుంది.

హౌస్‌ఫెడ్ బకాయిలు చెల్లించి తనఖా పత్రాలు పొందాలి

- రీజనల్ మేనేజర్ గుర్రప్ప



తనఖా పత్రాలు అందిస్తున్న ఆర్ఎం గుర్రప్ప

కడప, కోటిరెడ్డిసర్కిల్: సహకార గృహ నిర్మాణ సంఘంలో చేరి తమ గృహ నిర్మాణం కోసం రుణం పొందిన సభ్యులు బకాయిలను చెల్లించి వెంటనే తనఖా పత్రాలు పొందాలని ఏపీ హౌస్‌ఫెడ్ రీజనల్ మేనేజర్ బి.గుర్రప్ప తెలిపారు. ఆదివారం స్థానిక కో-ఆపరేటివ్ కాలనీలోని హౌస్‌ఫెడ్ కార్యాలయంలో బకాయిలు పూర్తిగా చెల్లించిన అక్కాయపల్లె, నయాజీవన్ సంఘాలకు చెందిన కొందరు సభ్యులకు తనఖా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ హౌస్‌ఫెడ్ భారతీయ జీవిత సంస్థ, అలహాబాద్ బ్యాంకుల నుంచి రుణం పొందిన సహకార సంఘ సభ్యులకు గృహ నిర్మాణ రుణం మంజూరు చేస్తుందన్నారు.

గుర్తుతెలియని యువకుడి దారుణహత్య

హత్యకుఉపయోగించిన కర్రస్వాధీనం ● హంతకుల కోసం జాగిలంతో పోలీసుల గాలింపు



కడప, క్రైం : కడప రైల్వేస్టేషనX సమీపంలో ఆదివారం గుర్తుతెలియని యువకుడు (దాదాపు 35ఏళ్లు) దారుణహత్యకు గురయ్యాడు. వంటకు ఉపయోగించే కర్రతో తలపైమోది హత్యచేసి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. రక్తపు మరకలువున్న కర్రను పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఎంతమంది పాల్పడ్డారో తెలియరావడంలేదు. నిందితుల కోసం పోలీసులు జాగిలంతో గాలింపు చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున టిఫెనX వ్యాపారం చేసుకునేందుకు వచ్చిన మహిళ అక్కడే పడి వున్న మృతదేహాన్ని గుర్తించి వనX టౌనX పోలీసులకుసమాచారం ఇచ్చింది. సమాచారం అందుకున్న వనX టౌనX సీఐ సత్యనారాయణ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కడప డీఎస్పీ మాసుమ్‌బాష సంఘటనా స్థలానికి వచ్చి హత్య గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీసు జాగిలం రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా జాగిలం మృతదేహం నుంచి పక్కనే వున్న మద్యం దుకాణం వద్ద వరకు వెళ్లి నిలిచింది.

హంతకులను పట్టుకుంటాం : సీఐ

తొలుత హత్యకు గురైన యువకుడిని గుర్తిస్తామని వీలైనంత త్వరలో హంతకులను పట్టుకుంటామని సీఐ సత్యనారాయణ తెలిపారు.లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామన్నారు.

తట్టు, రుబెల్లా టీకా సురక్షితం : కలెక్టర్

కడప, వినాయకనగర్ : తట్టు-రుబెల్లా టీకా సురక్షితమని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. ఆదివారం లయనX్స క్లబ్ ఆధ్వర్యంలో ఏడురోడ్లకూడలిలో ఏర్పాటుచేసిన ఎంఆర్ టీకా పైలానXను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఒక టీకా రెండు ప్రాణాంతక వ్యాధులను నయం చేస్తుందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం ఆగస్టు 1న ప్రారంభమై సెప్టెంబర్ 8 వరకు జరగనుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలన్నారు. జిల్లాలో గతంలో పల్స్‌పోలియో కార్యక్రమం లాగా ఎంఆర్‌టీకాను కూడా విజయవంతం చేయాలన్నారు. పిల్లలను కాపాడుకునేందుకు ప్రభుత్వం విలువైన టీకాను ఉచితంగా ఇస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం తేవాల్సిన బాధ్యత అధికారులపైవుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో చినరాముడు, డీఎంహెచX వో డాక్టర్ రామిరెడ్డి, మలేరియా అధికారి త్యాగరాజు, ఇమ్యునైజేషనX అధికారి మల్లేశ్వరి, లీడ్‌బ్యాంకు మేనేజర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.





టీకా పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు, మాట్లాడుతున్న కలెక్టర్

వేంపల్లి గంగాధర్‌కు సన్మానం



కడప, ఎర్రముక్కపల్లె : కడప డీసీఈబీ హాలులో ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ వేంపల్లి గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. ఎస్‌ఎల్‌టీఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి వేంపల్లి గంగాధర్‌కు దుశ్శాలువా కప్పి మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎల్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య, కార్యదర్శి బోగా గంగాధర్, పల్లాభాస్కర్, ఖాదర్‌బాష, ఆర్‌జేయూపీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

● **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 29న 1100, 30న 1190, 31న 500, సెప్టెంబర్ 1న 690, 4న 600 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

● **రూ.50 రూములు**

ఆగస్టు 24న రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 49, 20న 13, అక్టోబర్ 9న 9, 10న 50, 11న 44 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.500 రూములు**

సెప్టెంబర్ 19న 31, అక్టోబర్ 9న 14, 10న 10, 11, 35, 12న 40 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.200 రూములు**

(శ్రీనివాసం) తిరుపతిలో

ఆగస్టు 24న 9, సెప్టెంబర్ 6న 7, 13న 24, 14న 2, 18న 39 గదులు ఖాళీగా ఉన్నాయి.

● టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

● ప్రతి మంగళవారం సెలవు

● సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

పల్లె క్రీడకు పట్టం కట్టాలి

జిల్లా సెలంబమ్ జట్టు ఎంపిక : తోటక్రిష్ణ

రాష్ట్రస్థాయి పోటీలు జిల్లాలో నిర్వహణ : రాష్ట్ర చైర్మన్ శివక్రిష్ణమూర్తి

కడప, స్పోర్ట్స్ : పల్లె క్రీడ అయిన కర్రసాము (సెలంబమ్)కు పట్టం కట్టాలని జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటక్రిష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరంలోని శంకరాపురంలో గల మదర్ ఇండియా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సెలంబమ్ జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్, బాలబాలికల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రాచీనకాలంలో పల్లెల్లో జాతర, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేటప్పుడు కర్రసాము నిర్వహించేవారని దాన్ని సెలంబమ్ పేరుతో పోటీలు నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. అనంతరం రాష్ట్ర సెలంబమ్ చైర్మన్ శివక్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల ఈ క్రీడపై క్రీడాకారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారన్నారు. అంతేకాకుండా బాలికలు, మహిళలు ఎక్కువగా నేర్చుకోవాలన్నారు. సెప్టెంబరులో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు నిర్వహణ వల్ల మరికొందరు క్రీడాకారులు తయారవుతారని తెలిపారు. అనంతరం జిల్లాస్థాయి ఎంపికలు ప్రారంభించారు. వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెలంబమ్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డిబాబు, సంద్రపల్లి శ్రీకాంత్, పాఠశాల కరస్పాండెంట్ రామక్రిష్ణారెడ్డి, వెంకటేష్, దామోదర్, మస్తాన్, రాజశేఖర్, గెఫరిలీలు మహేష్‌బాబు, మణికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్స్ : లోకనితిన్, ప్రనూష్, రెడ్డి కల్యాణ్, మణికుమార్, ఫాజిల్‌బాష, హేమంత్ కుమార్, కార్తికేయ, మహేష్‌బాబు, మన్సూర్.

జూనియర్స్ : ఎం.సాయి, యోగేష్, దినేష్, గౌతమ్, శ్రీరామ్, శివమణి, రవితేజ, రుత్విక్, ఉదయ్, ప్రశాంత్, జకరయ్య.

సీనియర్స్ : జగన్ మోహన్ రెడ్డి, నూర్ మహ్మద్, విష్ణువర్దన్, ఆదిల్, ప్రసాద్, మహేంద్ర, మహేష్, గోపీచంద్, నాగన్న.

సబ్‌జూనియర్స్ : మౌనిక, చిన్నరెడ్డమ్మ, హేమలత, శ్రీవాణి, మల్లీశ్వరి, మనోజ్ఞ, తేజశ్విని, ఉజ్వల, మహిమజ్యోతి, సమీర్.

జూనియర్స్ : సూర్యలక్ష్మి, గాయత్రి, మహేశ్వరి, సుజాత, భారతిలక్ష్మి, భాగ్యశ్వని, హరిలత, శివగంగ, సావిత్రి, సావిత్రి, గాయిత్రి, దివ్య.

సీనియర్స్ : స్రావని, పద్మావతి, కాంచనగంగ, గంగోత్రి, మేఘన, వైష్ణవి, శివరామరాజు, రేఖ, స్నేహ, మధుచౌన్.



మాట్లాడుతున్న జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటక్రిష్ణ, జిల్లా బాలుర జట్టు, బాలికల జట్టు

జాతీయ విపత్తు శిక్షణ కార్యక్రమానికి

మేజర్ విజయభాస్కర్



కడప, స్పోర్ట్స్ : న్యూఢిల్లీలో ఈ నెల 28 నుంచి సెప్టెంబరు 1 వరకు జరిగే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్ నందు జరిగే ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు 30 ఆంధ్ర బెటాలియన్ నుంచి ఎన్ సీసీ ఆఫీసర్ మేజర్ విజయభాస్కర్ ఎంపికయ్యారు. విజయవాడలోని కమిషనర్ ఆఫ్ కాలిసియేట్ ఎడ్యుకేషన్ వారు ప్రతి జిల్లా నుంచి ఒక ఎన్ సీసీ అధికారిని ఎంపిక చేయగా మన జిల్లా నుంచి రాజంపేటలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్ సీసీ అధికారిగా పనిచేస్తున్న ఆయనను ఎంపిక చేశారు. ఈయన ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్‌రాజు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కడప నుంచి హైదరాబాద్‌కు వెళ్లిన సీఎం

అధికారులు, టీడీపీ నేత పుత్తా సీఎంకు వీడ్కోలు

కడప, సెవెన్‌రోడ్స్ : నంద్యాల పర్యటన ముగించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం సాయంత్రం 4.25 గంటలకు హెలికాప్టర్‌లో కడప విమానాశ్రయం చేరుకున్నారు. ఆయనను కలెక్టర్ బాబురావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ సహా అధికారులు, మాజీ ఎమ్మెల్సీ పుత్తానరసింహారెడ్డిలు కలిశారు. హెలికాప్టర్ దిగగానే ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్, ఎస్పీలతో కాసేపు మాట్లాడారు. అనంతరం పుత్తానరసింహారెడ్డితో చర్చించారు.

కాగా అదే సమయానికి హైదరాబాద్ నుంచి ట్రూజెట్ విమానం కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. విమానం నుంచి దిగిన ప్రయాణికులకు అక్కడే వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అభివాదం చేశారు. సాయంత్రం 4.40 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరిన ముఖ్యమంత్రికి అధికారులు, నేతలు వీడ్కోలు పలికారు.



ఎయిర్‌పోర్టులో కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతున్న సీఎం, సీఎంకు వీడ్కోలు పలికి వస్తున్న పుత్తా, అధికారులు

కలలను సాకారం చేసుకోండి

జమ్మలమడుగు రూరల్ : విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని స్టెప్ సీఈవో మమత తెలిపారు. ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని పీఆర్ ఉన్నత పాఠశాల సభా ప్రాంగణంలో రాష్ట్ర విభజన సర్వీసుల శాఖ విజయవాడవారి ఆదేశానుసారం జిల్లా యువజన సర్వీసుల శాఖ కడప వారి ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి యువజనోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో డివిజన్ పరిధిలోని యువతీ యువకులు హాజరై పాటలు, చెక్కభజన, తబలా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్టెప్ సీఈవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువతకు కలలకు సంబంధించి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా డివిజన్‌స్థాయిలో నిర్వహించి తర్వాత జిల్లాస్థాయికి, అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడుతుందన్నారు. స్వామి వివేకానంద జన్మదినాన్న పురష్కరించుకుని ముందస్తుగా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయుటకు ఈ ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం విజేతలు అయిన యువతీ యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సద్భావన దినాన్ని పురష్కరించుకుని హాజరైన యువతీ యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు సాయిప్లే స్కూలు డైరెక్టర్ ఎన్.ఉషారాణి, వై.ఆంజనేయులు, వై.క్రిష్ణమూర్తి, హెడ్మాస్టర్ ప్రదీప్, సీడీపీవో ముంతాజ్, ఎంపీడీవో మల్లయ్య, సిండికేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సాయి, లక్కిరెడ్డి తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్టెప్ సీఈవో మమత

300 ఎకరాల్లో చెరువు కబ్జా

దువ్వూరు: చెరువులు నిండుకుండలా ఉంటే రైతన్న గుండె నిలకడగా ఉంటుంది. చెరువులోని నీటితో పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది. అలాంటి చెరువులను సైతం కబ్జాదారులు దర్జాగా అధికారుల కన్నులు కప్పి వందల ఎకరాల్లో సాగు చేసుకుంటూ చెరువులోని వర్షపునీటిని సైతం సాగు చేసుకునే భూముల్లో నీళ్ల వస్తాయని అలుగులు ధ్వంసం చేస్తూ చెరువులోని నీటిని ఏటిపాలు చేస్తున్నారు. మండల పరిధిలోని దువ్వూరు, చింతకుంట చెరువు పరిధిలో సుమారు 300 ఎకరాల్లో చెరువు స్థలాన్ని కొందరు అక్రమంగా సాగు చేసుకుంటూ దర్జగా భారీ భవనాలు, పండ్ల తోటలను సాగు చేస్తున్నారు. దువ్వూరు చెరువు సర్వే నంబరు 201, 202 నంబర్లలో సుమారు 500 ఎకరాల్లో చెరువు ఉంది. పైతట్టు కొండల ప్రాంతాల్లో, తెలుగుగంగ ప్రధాన కాలువ లీకేజీల ద్వారా చెరువు ప్రతియేడాది నిండుకుండలా దర్శనమిస్తుంది. కొందరు భూకబ్జాదారుల దురాశతో చెరువులో భూమిని ఆక్రమించి చెరువులోని నీటిని ఏటిపాలు చేస్తున్నారు. చింతకుంట చెరువులో సుమారు వంద ఎకరాల్లో ఆక్రమణకు గురైంది. ఆక్రమించుకున్న చెరువు స్థలంలో పండ్ల తోటలు, భారీ భవనాలను నిర్మించారు. చింతకుంట చెరువులోని నీరు అధికమైనప్పుడు వంకల ద్వారా బయటకు వెళ్లేందుకు లక్షలాది రూపాయతో పనులు చేశారు. కబ్జాదారులు అలుగుపై నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. ఇంత తంతు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు, చిన్ననీటిపారుదల శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆక్రమణకు గురైన చెరువులను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


చింతకుంట చెరువులో సాగుకు సిద్ధం చేసిన భూమి


చెరువుస్థలంలో సాగులో ఉన్న దానిమ్మ తోట


చెరువు అలుగుకు అడ్డంగా కట్టవేసిన దృశ్యం

ధర్మం కోసం పనిచేయండి

బ్రహ్మంగారిమఠం : ప్రతి వ్యక్తి ధర్మం కోసం పనిచేస్తే, ఆ ధర్మం మనలను సంరక్షిస్తుందని అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరజానందస్వామి పేర్కొన్నారు. ఆదివారం తోట్లపల్లె అచలానంద ఆశ్రమంలో జనహిత ఏకోపాధ్యాయ పాఠశాలల కడప అంచల్ అభ్యాస వర్గ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విరాజానందస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ధర్మం కోసం పనిచేయాలని, ఆ ధర్మమే మనలను సంరక్షిస్తుందని ఆయన తెలిపారు. అభ్యాసవర్గ శిక్షణా తరగతుల్లో నైపుణ్యాలను, గ్రామాలకు వెళ్లినప్పుడు విద్యార్థులకు బోధించి ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని జనహిత ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. శిక్షణా తరగతులను తుపాకుల శ్రీనివాసులు, చెన్నక్రిష్ణయ్యల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు చేపట్టారు. అనంతరం స్వామీజీ అంకిత భావంతో పనిచేసిన ఆదర్శ ఆచార్యులకు, మాతాజీలకు మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో అభియాన్ గురివిరెడ్డి, గురుస్వామి, జయరామిరెడ్డి, రామచంద్రుడు, పరందామయ్య, శ్రీహరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆచార్యులకు మెమెంటోలు అందజేస్తున్న విరజానందస్వామి, శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఆచార్యులు, మాతాజీలు, సిబ్బంది

అక్షరాశ్యులుగా తీర్చిదిద్దడమే

సాక్షర భారత్ కేంద్రాల లక్ష్యం


ఎన్ఐఓఎస్ పరీక్షలు రాస్తున్న వయోజనులు

బ్రహ్మంగారిమఠం : నిరక్ష్యరాశ్యులను అక్షరాశ్య లుగా తీర్చిదిద్దడమే సాక్షరభారత్ కేంద్రాల లక్ష్య మని సూపర్‌వైజర్ రమాదేవి పేర్కొన్నారు. ఆది వారం మండలంలోని 11పంచాయితీల్లో నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఎన్ ఐఓఎస్ 15వ విడత పరీక్షలను నిర్వహించారు. పరీక్షలను సూపర్‌వైజర్ రమాదేవి, మఠం మండల సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్లు పరిశీలించారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో అక్షరం రాని వయోజనులకు కనీసం చదవడం, రాయడం వంటివి చేయడమే సాక్షరభారత్ కేంద్రాల లక్ష్యమన్నారు. కుటుంబంలో మహిళ అక్షరాశ్యురాలైతే ఆ కుటుంబం అభివృద్ధికి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఆదివారం నిర్వహించిన పరీక్షలకు 220మంది హాజరయ్యారని, ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి 3వ తరగతితో సమానమన్నారు. కార్యక్రమంలో గ్రామకోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

విద్యా సమయంలో బస్సు నడపాలి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న పార్థసారధిరెడ్డి

పులివెందుల టౌన్: వేముల మండలం నుంచి స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు విద్యా సమయంలో బస్సు నడపాలని ఏపీ ఓసీ జేఏసీ కన్వీనర్ పేర్ల పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉదయం 7 గంటలకు గొందిపల్లె నుంచి బయలుదేరి పులివెందులకు బస్సు పోతోందన్నారు. ఆ సమయాన్ని మార్చి 8 గంటలకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. కావున దయుంచి విద్యార్థులకు అవసరమైన సమయంలో బస్సు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చిరు వర్షంతోనే అంధకారంలో వీఎన్ పల్లె

వీరపునాయునిపల్లె: అసలే వర్షాకాలం. దోమలకు నిలయంగా మారిన వీరపునాయునిపల్లెలో చిన్నపాటి వర్షం కురిసినా విద్యుత్ సరఫరాలో కోతను విధిస్తున్నారు. ఎన్.పాలగిరి సబ్‌స్టేషన్ ఫీడర్ నుంచి వీరపునాయునిపల్లెకు సరఫరా అవుతున్న విద్యుత్ అధికారుల నిర్వాకంతో సరఫరా నిలిపివేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఎప్పుడుబడితే అప్పుడు కోతను విధిస్తున్నారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే కుంటిసాకులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ దృష్టికి తీసుకెళ్లామని, ట్రాన్స్‌కో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సరఫరా నిలిపివేస్తున్నారని వాపోయారు. పిల్లలు, పెద్దలు దోమల వలన తీవ్ర ఇబ్బందులకు గురై రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధిస్తున్న వారిపై చర్యలు తీసుకుని సరఫరాను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదినిమ్మాయపల్లెకు చేరిన పెన్నా నీరు

వల్లూరు: ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు గురువారం కర్నూలు జిల్లా నుంచి పెన్నా నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆదినిమ్మాయపల్లెకు పెన్నా నీరు రావడం వల్ల కమలాపురం నుంచి చెన్నూరు వరకు నదికి ఇరుపక్కల ఉన్న భూములకు పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బోర్లలో, ఫిల్టర్లలో నీరు సమృద్ధి చేరి పంటలు పండించేందుకు వీలుగా ఉంటుంది. నదీ పరివాహక గ్రామమైన కోట్లూరు గ్రామ రైతులు ఇది ఎంతో మంచితరుణమంటున్నారు. ఈ నీరు రావడం వల్ల కొంత మేరకు పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొత్తానికి పెన్నానది నీరు వచ్చి చేరడంతో రైతులు ఊరట చెందుతున్నారు.

నేడు స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని ఎన్జీవో హోం సభాభవనంలో సోమవారం ఉదయం 10 గంటలకు 'యువతకు ఉపాధి-స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు, విద్యార్థి నాయకులు, ప్రజలు హాజరై తమ అమూల్యమైన సందేశాలను ఇవ్వాలని ఆయన విన్నవించారు.

నేటి నుంచి నిరవధిక దీక్ష

● బీజేపీ నాయకుడు కొవ్వూరు బాలచంద్రారెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న కొవ్వూరు బాలచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు పట్టణ ప్రజలకు కనీసం తాగునీటిని అందించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీనిని నిరశిస్తూ, ప్రజల తాగునీటి కోసం 21వ తేదీ సోమవారం నుంచి నిరవధిక నిరసన దీక్ష చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు బాలచంద్రారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఆదివారం సాయంత్రం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల స్వచ్ఛమైన తాగునీటి అవసరాల కోసం ఒక్కో కుటుంబం సగటున నెలకు రూ. 600 వెచ్చిస్తున్నారన్నారు. తాను నాలుగేళ్లుగా పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన ఫిల్టర్ నీరు కోసం పోరాటం చేశానని, దాని ఫలితంగానే చెన్నమరాజుపల్లె నుంచి ప్రొద్దుటూరు రామేశ్వరం పెన్నానది వరకు పైపులైన్ ద్వారా నీరందించే అమృత్ పథకం కింద రూ. 99.5కోట్లు మంజూరు అయిందన్నారు. అయితే అధికారులు రాజకీయనాయకులకు తలొగ్గి ఈ స్కీంను రద్దుచేసి, మైలవరం రిజర్వాయర్ నుంచి రూ.155 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అయితే దీనికి సంబంధించి నీటి కేటాయింపుల జీవో లేనందున, టెండర్లు పిలిచినా, ఓపెన్ చేయలేదని చెప్పారు. దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. అధికారుల తీరును ఎండగడుతూ చేపడుతున్న నిరసన దీక్షకు పట్టణ ప్రజలకు కలిసి వచ్చి సంఘీభావం తెలపాలన్నారు. ప్రజల తాగునీటి కోసం ఉద్యమాన్ని ఎంతవరకైనా తీసుకుపోతానని, ప్రజలు అండగా నిలవాలని బీజేపీ నాయకులు కొవ్వూరు బాలచంద్రారెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్‌రెడ్డి, వెంకటరమణ, బీసీ నాయకులు సుధాకర్ తదితరులు ఉన్నారు.

భారీ వర్షం..జోరుగా ప్రవహిస్తున్న వంకలు


ఉధృతంగా ప్రవహిస్తున్న వంక

రాజుపాళెం: రాజుపాళెం మండలంలో కురిసిన భారీ వర్షానికి వంకలువాగులు పొంగిపొర్లుతున్నాయి. కాజ్‌వేని తూతూ మంత్రంగా నిర్మించడంతో కొట్టుకునిపోయింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. అవసరం ఉన్న చోట కాజ్‌వేలు ఏర్పాటు చేయాలని 'ఆంధ్రజ్యోతి' దినపత్రికల్లో పలు మార్లు వార్తలు వచ్చినా ఆర్ అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడం, అవసరం లేకన్న చోట లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కాజ్‌వేలు ఏర్పాటు చేస్తుండడంతో ఇబ్బంది ఏర్పడుతోంది. గత ఏడాదే భారీ వర్షాలకు కాజ్‌వే కొట్టుకుపోవడంతో తూతూమంత్రంగా పనులు చేసి గాలి కి వదిలివేయడంతో ఇప్పుడు ఆ గ్రామాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని రాజుపాళెం - అయ్యవారిపల్లె మధ్యన రాజుపాళెం - వెగళాయపల్లె, వెలవలి - కొర్రపాడు మధ్య, చిన్నశెట్టిపల్లె - అర్కటవేముల మధ్య మడమవంకలకు కాజ్‌వేలు ఏర్పాటు చేయడంతో భారీ వర్షాలు వచ్చినప్పుడు కాజ్‌వేలపై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గతంలో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బంద్ అవుతున్నాయి. ముఖ్యంగా రాజుపాళెం-వెంగళాయపల్లె మధ్య, రాజుపాళెం-అయ్యవారిపల్లె మధ్య ప్రతి అర్థగంటకు ఒక బస్సు ఉందంటే ఆ రోడ్డున ఎన్ని వాహనాలు తిరుగుతాయో అర్థం చేసుకోవచ్చు. అయితే ఎప్పుడో వేసిన కాజ్‌వేలు కావడంతో భారీ వర్షాలకు అధ్వాన్నంగా తయారయ్యాయి. వీటిని ఏర్పాటు చేసేందుకు పలుమార్లు పత్రికల్లో వార్తలు రాయడం, ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయాన అధికారులు చూసినా వాటిపై దృష్టి పెట్టకపోవడంతోపాటు అవసరం లేని చోట లక్షలాది రూపాయలు కాజ్‌వేలుఏర్పాటు చేయడంతో ప్రజలు అధికారులపై విసుగెత్తుతున్నారు. ఇన్ని ఇబ్బందులు ఉన్నచోట కాజ్‌వేలు ఏర్పాటు చేయకపోవడానికి కారణాలు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవతీసుకుని వీటిపై కాజ్‌వే బ్రిడ్జీలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి

ప్రొద్దుటూరు టౌన్: అన్ని కులాలు, మతాల సారాంశం ఒక్కటేనని, అందరూ కలిసి మెలసి ఐకమత్యంతో జీవించినప్పుడే అభివృద్ధి సాధ్యమని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ సి.ఎ.సాదుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శ్రీనివాసనగర్‌లోని హిదాయత్ ఖురాన్ ధార్మిక పాఠశాలలో అతిథి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసి మెలసి జీవించాలన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎం.డీ.అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ ధార్మిక పాఠశాలలో ధార్మిక విషయాలతోపాటు చేతి వృత్తులను నేర్పించాలన్నారు. ఓ పేద విద్యార్థి సంవత్సరం చదువుకోసం ధార్మిక పాఠశాల యాజమాన్యానికి రూ.10 వేలు చెక్కును అందించారు. అబ్దుల్ ఖుర్దుష్, రోటరీక్లబ్ సభ్యులు సిలందర్, మహమూద్ పాల్గొన్నారు.

'మంత్రి ఆదిపై దుష్ప్రచారం తగదు'


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సుదర్శన్

ప్రొద్దుటూరు టౌన్: రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరచారని దుష్ప్రచారం చేయడం తగదని టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గాలిపోతుల సుదర్శన్ అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతోనే మంత్రి అన్న మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. మంత్రి మాటలను పట్టుకుని కొందరు నాయకులు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేవగుడి గ్రామంలో మంత్రి దళితుల ఇళ్ల మధ్యనే నివశిస్తూ నిత్యం వారితో మమేకమై వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. జమ్మలమడుగు దళిత వాడలో ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, కుట్టు మిషన్లు పంపిణీ, జాబ్ మేళా ఏర్పాటు చేసి దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దొమ్మరనంద్యాల దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 వాహనాలు ఇప్పించారన్నారు. దళితుల అభివృద్ధికి మంత్రి ఆదినారాయణరెడ్డి పాటుపడుతున్నారన్నారు. పవన్, హుస్సేన్‌వల్లి పాల్గొన్నారు.

చెరువులా మారిన పెన్నానగర్


చెరువులా మారిన పెన్నానగర్ ప్రధానరోడ్డు

ప్రొద్దుటూరు కల్చరల్: మునిసిపాలిటీ శాఖ తాగునీటికి పైపులైన్ కోసం తవ్విన రోడ్డును పూడ్చకపోవడంతో ఆప్రాంతం వాననీటితో నిండి చెరువులా మారింది. ఈరోడ్డు గుండా పెన్నానగర్‌వాసులు నడవడం కష్టంగా మారింది. జారి పడి కాళ్ళు విరగొట్టుకుంటున్న వారెందరో ఉన్నారు. మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ పెన్నానగర్‌లో మునిసిపాలిటీ శాఖకు చెందిన నీటి నిల్వ కేంద్రం (వాటర్ వర్క్స్) ఉంది. ఈకేంద్రం నుంచి పట్టణానికి సరిగా నీరు పంపిణీ కావడం లేదని అప్పటి కమిషనర్ వెంకటకృష్ణ సమయంలో నూతన పైపులైన్ కోసం పంప్‌హౌస్ నుండి పెన్నానగర్ ప్రాంతమంతా గుంతలు తవ్వారు. ఆప్రాంతంలో తొలగించిన మట్టిని తీయకపోవడంతో పాటు ప్యాచింగ్ పనులను చేపట్టలేదు. ఈకారణంతో ఏర్పడిన గుంతలు, బురద వలన వర్షాకాలంలో ఆగుంతలోల నీరు నిల్వ ఉంటూ చెరువుల్లా మారింది. వాహనదారులు, పాదాచారులు ఈప్రాంతం గుండా వెళ్ళాలంటే జాగ్రత్తగా నడవాలి లేనిపక్షంలో ప్రమాదాలకు గురి కావాల్సి వస్తోంది. వృద్ధులు, సైకిళ్ళపై, నడిచే సమయంలో ఏమాత్రం పట్టుతప్పినా ప్రమాదానికి గురి అవుతున్నారు. రాత్రి వేళ వీధిదీపాలు లేని సమయంలో ఎందరో వ్యక్తులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. వర్షపునీరు వెళ్ళే అవకాశం లేకపోవడంతో వర్షపునీరు వెళ్ళలేక చాలా రోజులు గుంతల్లో ఉండడంతో రోడ్డు సమంగా ఉందని పలువురు భావిస్తూ ప్రమాదాలకు గురౌతున్నట్లు స్థానికులు తెలిపారు. తమ ప్రాంతంలో తవ్విన రోడ్డుకు నూతన రోడ్డును నిర్మించాలని ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ పలుమార్లు మునిసిపాలిటీశాఖకు విన్నవించింది. పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆప్రాంత ప్రజాప్రతినిధులు వాపోతున్నారు.

రోడ్డు గుంతలు తేలడంతో జారి పడుతున్నాం

రోడ్డు గుంతలమయం కావడంతో నడిచే సమయంలో జారడంతో నాకాళ్ళు దెబ్బతినడంతో ఆపరేషన్ చేయించాను.నాలాగా చాలా మంది కింద పడి కాళ్ళను పోగొట్టుకున్నారు. రోడ్డు నిర్మించాలని పంచాయతీని అడిగినాఎవరూ పట్టించుకోలేదు.

- మహబూబ్‌బాషా, స్థానికుడు

పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదు

పెన్నానగర్‌లో తవ్విన గుంతలను పూడ్చాలని మునిసిపాలిటీకి పలు మార్లు విన్నవించినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. తవ్విన గుంతలతో పలువురికి ప్రమాదంగా మారి గాయాల పాలు అవుతున్నారు. మండల సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చినా మండలాధికారులు పట్టించుకోలేదు.

- మహబూబ్‌బాషా, మండల కోఆప్షన్ సభ్యుడు

సమస్యలు పరిష్కరించాలని వినతి



ప్రొద్దుటూరు క్రైం : రోటరీక్లబ్ ఎక్స్ అఫిసియో మెంబర్, డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులును ఆదివారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులంతా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు వారు డీఎస్పీ కార్యాలయం చేరుకుని డీఎస్పీ శ్రీనివాసులును కలిసి పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం ఇచ్చారు. అనంతరం డీఎస్పీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎండీ అయాబ్‌ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉందన్నారు. డీఎస్పీకి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ :	లై
వెంకటేశ్వర :	జయ జానకి నాయకి
బీవీఎస్:	గౌతమ్ నంద
ఆరవేటి:	నేనే రాజు నేనే మంత్రి
అర్చన :	లక్ష్మీకటాక్షం
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	నేనే రాజు నేనే మంత్రి
స్క్రీన్ -2 :	జయ జానకి నాయకి
స్క్రీన్ -3 :	ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

ద్విచక్రవాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి

సుబ్రహ్మణ్యం, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్



కడప, వినాయక నగర్ : ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించాలని కడప మోటారువెహికల్ ఇన్‌స్పె

Interview ఇంటర్వ్యూ

క్టర్ సుబ్రహ్మణ్యం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న : హెల్మెట్ ధరించాలని రవాణాశాఖ రకరకాల స్లోగన్స్ ఇస్తుంటారు, అయితే చాలా మంది ధరించడానికి ఇష్టపడరు ఎందుకు ?

జవాబు : హెల్మెట్ వేసుకునే విధానం చాలా మందికి తెలీకపోవడం వల్ల వారు ధరించేందుకు ఇష్టపడరు.

ప్రశ్న : హెల్మెట్ వల్ల ఉపయోగం ఏమిటి ?

జవాబు : దేశంలో ఇది వరకు గణాంకాల ప్రకారం లక్షమంది రోడ్డు ప్రమాదాలలో మృతి చెందేవారు. ఇటీవల 1.50లక్షలకు మృతుల సంఖ్య పెరిగింది.చనిపోయిన వారి సంఖ్యలో అత్యధిక భాగం ద్విచక్రవాహనాలు ప్రమాదంలో 60 శాతం నుంచి 70శాతం మంది చనిపోతున్నారు.

ప్రశ్న : ప్రమాదంలో ఎంతమంది యువత మరణిస్తున్నారు ?

జవాబు : రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్రవాహనాలు నడిపే యువత మరణిస్తున్నారు. ఇందుకు కారణం హెల్మెట్ ధరించకపోవడమే. ద్విచక్రవాహన ప్రమాదాల్లో 17నుంచి 37 ఏళ్ల వయసు కలిగిన వారు ఎక్కువగా మరణిస్తున్నారు.

ప్రశ్న : హెల్మెట్ ఎలా ధరించాలి ?

జవాబు : హెల్మెట్ ధరించినప్పుడు అడ్జెస్టబుల్ బెల్టును వాహన యజమాని తనకు అనుకూలంగా చేసుకోవాలి. మన పెదవులు అవతలి ఎదురు వ్యక్తికి కనబడాలి.

ప్రశ్న : ఎలాంటి హెల్మెట్లు వాడాలి ?

జవాబు : ఐఎస్‌ఐమార్కు గల హెల్మెట్లు వాడాలి. తలకు ధరించినప్పుడు అనుకూలంగా వుండేట్లు హెల్మెట్లను ఎన్నుకోవాలి.

ప్రశ్న : హెల్మెట్ ప్రొటెక్షన్ గ్లాస్ ద్వారా లాభాలేంటి ?

జవాబు : హెల్మెట్ ప్రొటెక్షన్ గ్లాస్ వుండడంతో ప్రయాణం చేసేటప్పుడు కళ్లలో పురుగులు పడకుండా నివారించవచ్చు. దీంతో ప్రమాదాలు జరగవు.

ఐదోరోజుకు చేరుకున్న జీడీఎస్‌ల సమ్మె

కడప, అర్బన్ : తపాలా సేవకుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని ఏఐజీడీఎస్‌యూ మహిళా విభాగం అధ్యక్షురాలు సాయిప్రసన్న డిమాండ్ చేశారు. ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా సేవకులు చేస్తున్న సమ్మె ఆదివారం 5వ రోజుకు చేరింది.



సమస్యల పల్లకిలో పక్కీరుపల్లె



అధ్వానంగా ఉన్న మురుగుకాలువ



దోమల దండయాత్ర ● రోగాలతో సతమతం ● అధ్వానంగా రోడ్లు

కడప, రవీంద్రనగర్ : సమస్యల వలయంలో పక్కీరుపల్లె దోమల దండయాత్ర, అనేక రోగాలతో సతమతమౌతోంది. నివాసాల చుట్టూ వారాల తరబడి మురుగు నిల్వలున్నాయి. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. జ్వరాలతో స్థానికులు మంచం పట్టారు. అటు మురుగు నీరు ఇటు దోమల దాడితో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి తీసిన రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కాలువలలో మురుగు పోక చాలా ఇబ్బందిగా ఉంది. చెత్తచెదారం ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తాయి. కాలువలు పూడికలు తీసే వారు సరిగా రాక మురుగు నీరంతా కాలువలలో చెత్తచెదారం పేరుకపోయి తీవ్రమైన కంపుకొడుతోంది. దీనికి తోడు సాయంత్రం అయితే చాలు ఇంట్లో కిటికీలు, తలుపులు కిటికీలు వేసుకోవాల్సిందే. లేదంటే దోమలు సంఖ్య విపరీతంగా విషజ్వరాలతో విలవిలలాడుతున్నారు. అలాగే రోడ్లు సరిగా లేవు. ఇంకా వీధులలో మట్టిరోడ్లే దర్శనమిస్తాయి. ఇన్ని సంవత్సరాలు అయిన సమస్యలు తీరలేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయంగా మారుతాయి. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పక్కీరుపల్లె వాసుల కష్టాలను తీర్చాలని స్థానికులు కోరుకుంటున్నారు.



రొచ్చురొచ్చుగా ఉన్న రోడ్డు

గంజికుంట ఫౌండేషన్ సేవలు మరువలేనివి

● పుస్తకాల పంపిణీలో ట్రాన్స్‌కో డీఈ క్రిష్ణకుమార్



చేనేత విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్‌ను పంపిణీ చేస్తున్న ట్రాన్స్‌కో డీఈలు

కడప రూరల్: గంజికుంట ఫౌండేషన్ విద్య, వైద్య పరంగా చేస్తున్న సేవలు మరువలేనివని ట్రాన్స్‌కో డీఈలు క్రిష్ణకుమార్, శ్రీరామ చంద్రమూర్తి పేర్కొన్నారు. ఆదివారం కడప నగరం పాలంపాపయ్య విదిలోని గంజికుంట ఫౌండేషన్ కార్యాలయలో బీటెక్ ఇంజనీరింగ్ చదువుతున్న చేనేత సామాజిక వర్గ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. గంజికుంట ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. రవీంద్రనాద్, గణేష్, కన్వీనర్ అశోక్, సభ్యులు జి. రఘురామయ్య, రాయపాటి రామయ్య, ఉమ్మడి శెట్టి సుబ్రహ్మణ్యం, సునీత, తోగటవీరక్షత్రియ సంఘం ట్రెజరర్ టేకూరు సుదర్శన్, పద్మశాలి కళ్యాణమండపం అధ్యక్షుడు అవ్వారు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపనకు మేముసైతం ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న రామక్రిష్ణమరాజు

కడప, రవీంద్రనగర్ : అంగవైకల్యం మా శరీరాలకే మా మనసుకు లేదు. అందుకే ఉక్కు పరిశ్రమ స్థాపనకు మేము సైతం ఉద్యమిస్తామని రాయలసీమ దివ్యాంగుల రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. 45 రోజులుగా ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలకు మద్దతుగా కూర్చున్నారు. ఈ దీక్షలను పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణమరాజు దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ దీక్షలో శైలజ, చింతలరాయుడు, సత్యం, రమణయ్య, కోటేశ్వరరెడ్డి, విశ్వనాధ్, సుబాన్ వున్నారు.

సినిమాగ్రేడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: ఆనందో బ్రహ్మ
అమీర్	: టాయలెట్ ఎక్ ప్రేమ్‌కథ
రమేష్	: గౌతమ్‌నంద
తాహర్	: జనతాగ్యారేజ్
అప్సర	: లై
రాజా	: నక్షత్రం
ఎస్‌ఆర్	: లై

రేపు ఉపాధి ఓపెన్ ఫోరం

రామాపురం: ఉపాధి హామీ పథకం మండలంలో 1-7-2016 నుంచి 31-5-2017 వరకు నిర్వహించిన పనులకు సంబంధించి ఈనెల 22వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఓపెన్‌ఫోరం నిర్వహిస్తున్నట్లు ఉపాధి ఏపీవో పెంచలయ్య తెలిపారు. సామాజిక తనిఖీ గుర్తించిన అంశాలను ఓపెన్ ఫోరంలో ప్రజావేదికపై వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రత్యేక అలంకారంలో అమ్మవారు


పూజలందుకుంటున్న అమ్మవారు

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని చెన్నై నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఈవో సురేష్‌కుమార్‌రెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. సమరసత సేవా వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

26 మందికి కంటి ఆపరేషన్ లు

రాయచోటిరూరల్: స్థానిక లయన్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్యశిబిరంలో 26 మందికి ఆపరేషన్ లు చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పరీక్షలు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ లు చేయించుకున్న వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీ స్వరూపగుప్త, కోశాధికారి శివప్రసాద్‌రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ బయారెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కుమమాకర్, చెన్నముక్కపల్లె సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, లయన్ ఫజిల్, లయన్ మహమ్మద్ పర్వేజ్, డాక్టర్లు సురేష్‌బాబు, ఆసిఫ్, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్లు పుష్పరాజు, రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

● జువ్వుమంటున్న దోమలు ● గ్రామాల్లో వ్యాధుల భయం


వీధుల్లో నిలిచిన వర్షపునీరు

సంబేపల్లె: మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. వర్షపు నీటితో వీధులు మురుగును తలపిస్తూ దోమలకు నిలయంగా మారాయి. మురుగునీటిపై దోమలు జువ్వుమంటున్నాయి. దీంతో విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలతో పాటు వివిధ వ్యాధులు వచ్చే అవకాశం లేకపోలేదు. దీంతో గ్రామాల్లో ప్రజలకు వ్యాధుల భయం తప్పడం లేదు. గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య చర్యలు చేపట్టి దోమలపై దండయాత్ర చేయాల్సిందేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రతి పల్లెలోను ఇదే పరిస్థితి. వైద్య బృందం అప్రమత్తమై గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి పారిశుధ్య చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో బ్లీచింగ్, డీడీటీ వంటి ఉపయోగించి దోమలను నివారించాలి. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.



గుంతల్లో మురికినీరు.. లోపించిన పారిశుధ్యం... వర్షపు నీటిపై జువ్వుమంటున్న దోమలు

వైభవంగా నంది విగ్రహ ప్రతిష్ఠ

రాయచోటిటౌన్: గొర్లముదివేడు కస్పాలోని శ్రీఉమామహేశ్వర ఆలయంలో ఆదివారం నంది విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కసిరెడ్డి నారాయణరెడ్డి, రుక్మిణమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. హోమాలు, ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి, ఎంపీటీసీ ప్రభాకరరెడ్డి, వైసీపీ నాయకులు రాజారెడ్డి, ఆనందరెడ్డి, హనుమంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, డీలర్ సుబ్బారెడ్డి, గంగాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.6.5 కోట్ల ఉపాధి పనులకు సామాజిక తనిఖీ పూర్తి

రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో 1-6-2016 నుంచి 31-5-2017 వరకు ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన రూ.6.5 కోట్ల పనులను 11వ విడత సామాజిక తనిఖీ బృందాలు పరిశీలిస్తున్నారు. కూలీలతో మాట్లాడుతూ వివరాలతో పాటు వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఈ ఏడాది ఉపాధి హామీ పనులతో పాటుగా పంట సంజీవనిలో 600 ఫారంపాండ్లు, స్వచ్ఛభారత్ కింద 300 వ్యక్తిగత మరుగుదొడ్లు చేశారు. గతంలో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు, ఉపాధి హామీలో చేసిన పలు రకాల పనులకు కొంత శాతం బిల్లులు రానున్నట్లు ఉపాధి కూలీలు తెలుపుతున్నారు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. పనులకు చేసిన రికార్డులు ఈనెల 22న స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ఓపెన్‌ఫోరంలో నివేదికలు వినిపిస్తారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి

రాయచోటిటౌన్: రోటరీక్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని మదనపల్లె మార్గం రియాజ్ కాంప్లెక్స్‌లో రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రోటరీక్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఈ సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తూ భవిష్యత్తులో విస్తృతం చేయాలన్నారు. అనంతరం రోటరీక్లబ్ అధ్యక్షుడిగా సయ్యద్ అసఫ్ అలీ, సెక్రటరీగా గంగిరెడ్డి, జిల్లా అధికారులుగా సయ్యద్ రియాజుద్దీన్, హుస్సేన్, ఎస్‌యండీ హుస్సేన్, కూనా కృష్ణదేవరాయలు, డాక్టర్ నాయుడు, డాక్టర్ రెడ్డెన్న, అసిస్టెంట్ గవర్నర్‌గా దేవకి సురేష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ బయారెడ్డి, రోటరీక్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ పబ్బిశెట్టి సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, విశ్వజవహార్, జోషి, షబ్బీర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుసుమాకర్, కొత్తసుబ్బరాజశెట్టి, మహబూబ్‌బాషా, నసిరుద్దీన్, బాలాజీరావు, సయ్యద్, మానవత అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న కృష్ణదేవరాయలు

రేపు రైతు సంఘం సమావేశం

రాయచోటిటౌన్: ఈనెల 22వ తేదీన ఎన్జీవో హోంలో డివిజన్ స్థాయి రైతు సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌సహాయరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పక్షపాత ధోరణి వలన రాయలసీమ రైతాంగాన్ని మరింత కరువు కోరల్లోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పసల బీమా వంటి అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ శివయ్య, రైతు సంఘం డివిజన్ నాయకులు నాగబసిరెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని కుర్నూతల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యోగాంజినేయులు అనే యువకుడి తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడు కుర్నూతల అగ్రహారం నుంచి టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా అదుపు తప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని చిత్తూరు మార్గంలో ఉన్న హోండా షోరూంకు సమీపంలో ఆదివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు... లక్కిరెడ్డిపల్లె మండలాధ్యక్షుడు అంపాబత్తిన రెడ్డెయ్య ఓ వివాహానికి హాజరై ద్విచక్రవాహనంపై వస్తూ ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రెడ్డెయ్యకు తీవ్ర గాయాలు కాగా మరో ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తున్న రాయచోటి పట్టణానికి చెందిన ఇందాద్‌అలీఖాన్, మదనపల్లె కొత్తకోటకు చెందిన గుర్రంకొండ కార్తీక్ తీవ్రంగా గాయపడ్డారు. ఇందాదలీ ఖాన్ బంధువుల పెళ్లికి వచ్చి ఇలా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. గాయపడిన వారిని చికిత్స కోసం రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లల గొడవ.. పెద్దల ప్రాణం మీదికి...

● ఘర్షణలో వ్యక్తికి కత్తిపోట్లు

రాయచోటిటౌన్: పిల్లల గొడవ పెద్దల ప్రాణంమీదికి తెచ్చిన సంఘటన ఆదివారం సాయంత్రం పట్టణంలోని కొత్తపల్లెలో ఉన్న వీరభద్రుడి పారువేట మండపానికి సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... గత రెండు నెలల క్రితం ముస్తఫా అలీఖాన్ కుటుంబ సభ్యులకు, ఫక్రుద్దీన్ కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో పిల్లల మధ్య గొడవ జరిగి సద్దుమనిగింది. అంతటితో ఆగని ఆ గొడవ రెండు కుటుంబాల్లోని మహిళల మధ్య కూడా చోటు చేసుకుంది. ఆ గొడవ కాస్త అలా చిలికి చిలికి గాలివానలా తయారైంది. ఈ నైపథ్యంలో నెలరోజుల క్రితం కువైట్ నుంచి ఇంటికి వచ్చిన ముస్తఫాఅలీఖాన్ ఇంటిలో సభ్యులు చెప్పిన మాటలకు జరిగిన సంఘటనపై విచారించి కోపంతో ఫక్రుద్దీన్ కుటుంబ సభ్యులపై ఆదివారం సాయంత్రం ఘర్షణకు దిగడంతో వాగ్వివాదం జరిగి కత్తిపోట్లకు దారి తీసింది. ముస్తఫాఅలీఖాన్ కత్తితో ఫక్రుద్దీన్‌పై దాడి చేయడంతో ఫక్రుద్దీన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మేరకు ఫక్రుద్దీన్ చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ఇక్కడ వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. విషయం తెలుసుకున్న అర్బన్‌సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ రమేష్‌బాబు సంఘటనా స్థలానికి వెళ్లి ఘర్షణపై విచారించడంతో పాటు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


తీవ్రంగా గాయపడిన ఫక్రుద్దీన్

స్వయం స్వతంత్ర పాఠశాలల

ఏర్పాటును ఉపసంహరించుకోవాలి - ఎమ్మెల్సీ

రాయచోటిటౌన్: ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన రాయచోటి ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ జోక్యం లేకుండా పారిశ్రామికవేత్తలతో కొత్త ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు వల్ల తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. న్యాయస్థానానికి వెళ్లే అవకాశం లేకుండా డ్రాఫ్టు రూల్స్ రూపొందించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యా సంస్థలకు సైతం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు త్వరలో ఏకీకృత సర్వీసు రూల్స్‌కు అనుగుణంగా కొత్త నిబంధనలు విడుదలవుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నరసింహారెడ్డి

105 మంది వయోజనులకు పరీక్షలు

గోపవరం: సాక్షరభారత్ కేంద్రాల్లో విద్యాభ్యాస మహిళలకు 15వ రౌండ్‌లో ఎన్ఐఓఎస్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. మండలంలోని ఏడు పంచాయితీల్లో 105మంది వయోజనులు పరీక్షల కోసం నమోదు చేసుకున్నారు. వీరందరికీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించినట్లు మండల సాక్షరభారత్ కోఆర్డినేటర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. పరీక్షల అనంతరం ప్రశ్నాపత్రాల మూల్యాంకనం చేసి మార్కుల జాబితాను జిల్లాస్థాయి అధికారులకు పంపుతామన్నారు. వారు సాధించిన గ్రేడ్‌ల ఆధారంగా సర్టిఫికెట్లు అందజేస్తారని ఆయన తెలిపారు.

అప్పుల ఊబిలో అంగన్వాడీలు

కూరగాయలు, గ్యాస్, అద్దెబిల్లులు పెండింగ్ ● ఆర్థిక ఇబ్బందుల్లో కార్యకర్తలు

గోపవరం: 'అంగన్వాడీ కేంద్రాలను ప్రీ స్కూళ్లగా తీర్చిదిద్దుతాం, చిన్నారులకు కార్పొరేట్ విద్య, పౌష్టికాహారం అందిస్తాం, అన్న అమృతహస్త పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు బలవర్దక ఆహారం అందిస్తాం'... అంటూ పాలకులు, అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే ముందుగా అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు తీర్చి తరువాత వాటికి కార్పొరేట్ హంగులు సమకూర్చాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న అంగన్వాడీలు ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలని పలువురు కోరుతున్నారు.



ఇరుకు గదుల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రం

నెల నెలా అందని వేతనాలు

సహజంగా ఉద్యోగులు ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు తీసుకుని ఇంటికి కావాల్సిన వస్తువులు కొనుక్కుంటారు. కానీ అంగన్వాడీల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఇంటికి కావాల్సిన సరుకుల కోసం కాకుండా అంగన్వాడీ సెంటర్లకు కావాల్సిన సరుకుల కోసం వీరు అప్పు చేస్తుంటారు. వీరికి ఐదు నెలలకోమారు జీతాలు వస్తుండడంతో ఆ జీతాలు తాము తెచ్చే అప్పుల వడ్డీకి సరిపోవడం లేదని పలువురు సిబ్బంది వాపోతున్నారు. ప్రస్తుతం మూడు నెలల జీతాల బకాయిలు వీరికి చెల్లించాల్సి ఉంది.

నిర్వహణ భారం

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఐదు నెలలకు ఒక్కసారి చెల్లింపులు చేస్తోంది. అదీ పూర్తిస్థాయిలో చేస్తుందా అంటే ఎంతో కొంత వారి ఖాతాల్లో జమచేసి చేతులు దులుపుకుంటోంది. దీంతో కేంద్రాల నిర్వాహణ కార్యకర్తలకు పెనుభారంగా మారుతోంది. భవనం అద్దె, కూరగాయలు, గ్యాస్ తదితరాల కోసం సిబ్బంది అప్పుచేయాల్సి వస్తోంది. వంట వండేందుకు కర్రలకు గాను ఒక్కో విద్యార్థికి 2పైసలు వంతున ప్రభుత్వం ఇస్తామంటోంది. ఈ లెక్కన 20 మంది ఉన్న స్కూల్లో వంట చేయాలంటే 40పైసలు ఇస్తే ఏ విధంగా వంట వండిపెట్టాలని వాపోతున్నారు. ఈ విధంగా ఇప్పటి వరకు లక్షల మేర అంగన్వాడీ సెంటర్లకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. అద్దె చెల్లించలేక పోతే భవనం ఖాళీ చేయమని గృహ యజమానులు తెగేసి చెబుతున్నారు. ఇలాంటి సమస్యలు జరిగినప్పుడు మాత్రమే ఉన్నతాధికారులు అంగన్వాడీ సమస్యలను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నారు తప్ప మిగిలిన సమయాల్లో పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. నెలవారి చెల్లింపులు చేస్తే అంగన్వాడీ సిబ్బందిపై అధికారులకు పూర్తిస్థాయిలో పట్టు ఉంటుంది. కానీ బకాయిలు పేరుకుపోవడం, సిబ్బంది ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో చదువు శ్రద్ధగా చెప్పండి, పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయండని అధికారులు, సీడీపీఓలు అడగలేని పరిస్థితి. అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నంద్యాల ఉపఎన్నికను రద్దు చేయాలి

నంద్యాల ఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా


నంద్యాల ఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న కమలమ్మ

పోరుమామిళ్ల: నంద్యాల ఉప ఎన్నికను రద్దు చేయాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే పీఎం కమలమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలతో కలసి నంద్యాల ఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలమ్మ మాట్లాడుతూ ఉపఎన్నికలో టీడీపీ, వైసీపీలు కోట్లాది రూపాయలు డబ్బు వెదజల్లుతూ అక్రమ మార్గాల్లో గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ఎన్నికలను రద్దుచేసి నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆమె కోరారన్నారు.

ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచుదాం



సమావేశంలో మాట్లాడుతున్న హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సిఆర్‌వి ప్రసాద్

బద్వేలు: ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంచుతామని ఏపీహేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సీఆర్‌వి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీఓహోంలో గానుగపెంట నరసింహులు అధ్యక్షతన ఏపీహేతువాద సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం అనుభవ జ్ఞానంతో కలసినప్పుడల్లా నిర్ణయాలు మారిపోయే సజీవ ఆలోచన విధానమే హేతువాదమన్నారు. సత్యాన్ని వెలికితీసే శాస్త్రీయ దృకృతం సాధించాలంటే కార్యదీక్ష, పట్టుదల, ప్రత్యేక గుణాలుగా కొనసాగించాలన్నారు. పిల్లల్లో హేతుబుద్ది పెరగాలంటే ప్రతి విషయమూ స్వయంగా తెలుసుకునేలా చేయాలన్నారు. విజ్ఞానం మనిషిని ఆరోగ్య వంతునిగా చేస్తుందని, విశ్వవిద్యాలయాల్లో జ్యోతిష్యం, మంత్ర శాస్త్రాలను ప్రవేశపెట్టి విజ్ఞానానికి బదులు విద్యార్థులను అజ్ఞానంలోకి నెట్టుతున్నారని ఆరోపించారు. ఐదుగురితో హేతువాద సంఘం బద్వేలుశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, గోపవరం సుబ్బారెడ్డి, హేతువాద రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, వెంకటరమణ, విపి బయన్న, రామచంద్రారెడ్డి, బాలబయన్న, వెంకటస్వామి, చిన్నయ్య, సత్తార్, బాపూజీ, మల్లికార్జునరెడ్డి, వర్మ పాల్గొన్నారు.

కుందేళ్లపెంపకంపై రైతుల ఆసక్తి

పోరుమామిళ్ల: కొందరు వివిధ రకాల జం తువులు, పక్షులను పెంచడం పట్ల ఆసక్తి కనపరుస్తారు. మరి కొందరు చిన్న చిన్న జంతువులను పెంచడమే హాబీగా మలుచుకుంటా రు. ఇంకొందరు ఒపక్క ఆసక్తిగా పెంచుకోవ డం, మరోపక్క ఆదాయవనరులను సమకూ ర్చే విధంగా జంతువులను పెంచుకుంటారు. అలాంటి కోవకు చెందిన వారిలో జిల్లెల్ల వాసి గంటెన చలపతి. తన కుమారుడు ఇచ్చి న ప్రోత్సాహం అతనికి కుందేళ్ల పట్ల ఉన్న శ్రద్ధ, కుందేళ్ల పెంపకానికి దారి తీసింది. అనుకున్నదే తడవుగా అక్కలరెడ్డి పల్లె సమీపంలో తమకున్న పొలం వద్ద దాదాపు రూ. 2లక్షలు పెట్టుబడులు పెట్టి కుందేళ్లకు షెడ్యూల్డ్‌ను ఏర్పాటుచేసి 40 కుందేళ్లను కొనుగోలుచేసి కుందేళ్ల పెంపకం ప్రారంభించారు. ప్రస్తుతం కుందేళ్ల సంఖ్య 200లకు చేరుకుంది. వాటి పోషణకోసం అవి తినదగిన గడ్డిమొక్కలను వేసి కుందేళ్లను పెంచుతున్నారు. ప్రస్తుతం తమ వద్ద 200 కుందేళ్లు ఉన్నాయని, లక్షరూపాయల వరకు వచ్చిందని, మరోలక్ష రావాల్సి ఉందని వివరించాడు. కొందరు కుందేళ్లను పెంచుకునేవారు. వారికి తాము అమ్మకాలు కూడా జరుపుతున్నామన్నారు. సైజును బట్టి వాటి ధరలు ఉంటాయని, ప్రస్తుతం కుందే ళ్ల పెంపకం లాభసాటిగానే ఉందన్నారు.


కుందేళ్లపెంపక కేంద్రం

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని

బద్వేలు టౌన్: కడపజిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుచేసి రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని అన్నారు. ఆదివారం ఐలమ్మకాలనీ యువకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి రాయలసీమను అభివృద్ధి చేయాలని అనేక దఫాలుగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబు, మౌళాలి, సింహాద్రి, గుర్రయ్య, అంకిరెడ్డి, రాజారామ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

బద్వేలు

శేఖర్ : నేనే రాజు, నేనేమంత్రి
నౌషాద్ : జయ జానకి నాయక
లక్ష్మీనరసింహ : లై

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర : జయ జానకి నాయక
దేశాయి : నేనే రాజు, నేనేమంత్రి

నడిరోడ్డుపై చెత్తా చెదారాలు - పట్టని అధికారులు


నడిరోడ్డుపై వేసిన చెత్తా చెదారాలు, చెత్తా చెదారాల మధ్య పందులు

పోరుమామిళ్ల: కొన్ని వీధుల్లో నడిరోడ్డుపైనే చెత్తా చెదారాలు వేస్తున్నారు. దీంతో అంటు రోగాలు వస్తాయని, దోమలు వ్యాప్తి చెందుతాయనే జ్ఞానం లేకుండా ఇండ్లలోని చెత్తా, చెదారాలను నడిరోడ్డుపైనే వేస్తున్నారు. వాటిని తొలగించాల్సిన పంచాయితీ అధికారులు కూడా పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో ఆ ప్రాంతం దుర్గందం వెదజల్లుతూ, చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు పందులు గుంపులుగా తిరుగాడడం మరింత అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఉద్దికట్టవీధిలో చాలా రోజులుగా సామూహిక మరుగుదొడ్డి పక్కన చెత్తా చెదారాలు నిల్వ ఉన్నా, ఇంత వరకు వాటిని తొలగించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పందులను ఊరికి దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి.

దేశాభివృద్ధికి రాజీవ్‌గాంధీ కృషి


రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: భారతదేశాభివృద్ధికి దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్రె శ్రీనివాసులు తెలిపారు. రాజీవ్ గాంధీ 74వ జయంతిని పురస్కరించుకుని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజా, జయరాజు, కొండయ్య, విజయకుమార్, వెంకటేష్, సుధాకర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన మండల కేంద్రం కోసం

మా స్థలాన్ని మాకే కేటాయించాలి

● రేపు పునరావాస డిమాండ్ల ఆమోదం కోసం ధర్నా


ముంపువాసులతో మాట్లాడుతున్న ఉపసర్పంచ్ విశ్వనాథరెడ్డి

కొండాపురం : ఆదర్శవంతమైన మండల కేంద్రం కోసం మా పంచాయతీ పరిధిలోని స్థలాన్ని మాకే కేటాయించాలని కొండాపురం ఉపసర్పంచు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో కొండాపురం ముంపువాసులు ఆదివారం సాయంత్రం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన మండల కేంద్రాన్నినిర్మించుకోవాలంటే మన మందరం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొండాపురం చుట్టుపక్కల స్థలం తక్కువగా ఉంది కాబట్టి పంచాయతీ పరిధిలోని స్థలాన్ని మరొకరికి కాకుండా తమకే కేటాయించాలన్నారు. మండల కేంద్రంలో ఉండాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు ఒకేచోట కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ వర్గాలకు చెందిన సుమారు 2వేల కుటుంబాలు ప్రస్తుతం కొండాపురంలో నివాసముంటున్నారన్నారు. వీరందరికి సుమారు 150 ఎకరాల్లో స్థలం అవసరమవుతుందన్నారు. ప్రస్తుతం కొండాపురం పంచాయతీ పరిధిలోనిస్థలాన్ని మరో గ్రామానికి కేటాయించడం వలన తమకు స్థలం ఉండదన్నారు. తమ పంచాయతీ పరిధిలోని స్థలాన్ని తమకు కేటాయించిన తర్వాత తమ సోదరులైన మరోగ్రామానికి కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. ఇప్పటికే పలుమారులు కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటివరకు వారు సమస్యలను పరిష్కరించనందున పునరావాస ప్యాకేజీని పెంచాలని తదితర డిమాండ్లతో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నాకు దిగుదామని, కొండాపురం ముంపువాసుల అభ్యర్థన మేరకు ఆయన అంగీకరించారు. దీనితో ప్రధానంగా స్థలం కేటాయింపు, పరిహారం పెంపు తదితర డిమాండ్లపై ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొండాపురం ముంపువాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హ్యాపీ సండేతో ఉల్లాసం..ఉత్సాహం


విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు


సాంస్కృతిక ప్రదర్శన చేపట్టిన విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు ● అలరించిన కార్యక్రమాలు

ప్రొద్దుటూరు అర్బన్: రోజు ఒత్తిడిల మధ్య పనిచేస్తూ విరామం నాడు టీవీల ముందు కూర్చోక నలుగురితో కలిసి సంతోషాన్ని పంచుకుంటూ శరీరానికి వ్యాయామంతోపాటు ఉల్లాసాన్ని కల్పిస్తున్నది హ్యాపిసండే. ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నెలకు రెండు ఆదివారాలు హ్యాపిసండే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నది. ఆదివారం పుట్టపర్తి సర్కిల్‌లో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మున్సిపల్ ఉద్యోగులు, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల సాహస విన్యాసాలు ప్రజలందరిని అబ్బురపరిచాయి. నృత్య ప్రదర్శనలు కనువిందుగొలిపాయి. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కమిషనర్ శేషన్న, మాజీ చైర్మన్ గురివిరెడ్డిలు హ్యాపీసండే టీషర్టులు ధరించి ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రఘు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతిశాఖ ఉద్యోగి విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు ఈ హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కమీషనర్ శేషన్న మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్లలో మానవ సంబంధాలు, కులమతాలకు అతీతంగా మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, టీచర్లు, కౌన్సిలర్లు ఆనంద్, రామమునిరెడ్డి, పిట్టా శ్రీనివాసులు పాల్గొన్నారు.


హ్యాపి సండే కార్యక్రమంలో
మాట్లాడుతున్న చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి

కుందూ ఆధారం - వరిసాగుకు శ్రీకారం


వరినారు పీకుతున్న కూలీలు, (ఇన్‌సెట్) ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న దృశ్యం

రాజుపాళెం: 'గిలకల బావి... చిలకల మాను చేలల్లో నాటున్నాది వస్తావా.. రామక్కా... మొద్దు చింతమానికాడ.. మొలకల చేలల్లో నాటున్నాది వస్తావా.. యల్లమ్మో..' అంటూ పదం పాడుతూ వరి నాట్లలో రైతులు, కూలీలు నిమగ్నమైపోయారు. వ్యవసాయ జూదంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో రైతన్న ముందడుగు వేస్తూ ఈ ఏడాది కూడా దేవుడిపై భారం వేసి పైరు పెట్టేందుకు ఉపక్రమించాడు. రాజుపాళెం మండలంలో వరి సేద్యం పనులు జోరుగా సాగుతున్నాయి. కుందూ ఆధారంగా నారు మళ్లు సాగు చేసిన రైతులు అరకొర నీటితో నారుమళ్లను దక్కించుకుని గత మూడు రోజులుగా ఎగువన కురిసిన వర్షాలకు కుందూలో రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తుంటే వరినాట్లకు సిద్ధమయ్యారు. వెల్లాల, పగిడాల, తొండలదిన్నె, తదితర ప్రాంతాల్లో కుందూ నది పరివాహక ప్రాంతం వెంబడి వరినాట్లకు జోరుగా శ్రీకారం చుట్టారు. దాదాపు 300 ఎకరాలుపైబడి వరి సాగు అవుతుందని అధికారులు కూడా అంచనా వేస్తున్నారు. వెల్లాల చుట్టుపక్కల ప్రాంతాల్లో వరి సాగుకు సిద్ధమైన రైతులు వరినాట్లు వేసుకుంటూ పొలాల్లో ఆనందంగా ఉన్నారు. వరి సాగుతో కూలీలకు కూడా కొంతమేర ఉపాధి కలుగుతుందని కూలీలు పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

కడప, క్రైం : కడప నగరం పక్కీరుపల్లెలో జూదమాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఎస్‌ఐ మోహన్ తెలిపారు. ఆయన వివరాల మేరకు పక్కీరుపల్లెకు చెందిన కొండయ్య, మృత్యుంజయకుంటకు చెందిన రాజకుళాయప్ప, నాగరాజు, నరసింహులు, పీరయ్య, సుబ్బరాయుడులు జూదమాడుతున్నట్లు సమాచారం వచ్చింది. సీఐ రామక్రిష్ణ ఆదేశాల మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.9140లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నంద్యాల బలిజ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా నేతలు



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే త్రిమూర్తులు, హరిప్రసాద్

కడప, సెవెన్‌రోడ్స్ : నంద్యాలలో ఆదివారం నిర్వహించిన బలిజ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాకు చెందిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నగర అధ్యక్షుడు రెడ్డిప్రసాద్, ఐక్యకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు కేవీరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ తదితరులు ఆయనను కలిసి కాసేపు మాట్లాడారు. వీరితో పాటు ఎమ్మెల్యే త్రిమూర్తులు కూడా ముఖ్యమంత్రితో మాట్లాడారు.

శాస్త్రవిజ్ఞానాన్ని సులభశైలిలో బోధించాలి



ప్రసంగిస్తున్న పీవీ క్రిష్ణారెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : శాస్త్ర విజ్ఞానాన్ని సులభశైలిలో విద్యార్థులకు బోధించాలని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు పి.బయపురెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ హైస్కూల్ మెయిన్ లో ఆదివారం సైన్స్ క్లబ్ అధ్యక్షులు వై.గోపినాధ్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంతిపరివర్తనం వక్రీభవనంపై ఉపాధ్యాయులకు వివరించారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడు పీవీ క్రిష్ణారెడ్డి ఎల్‌సీడీ ద్వారా జన్యుశాస్త్రంపై వివరించారు. సైన్స్‌క్లబ్ జిల్లా కన్వీనర్ గోపీనాధ్ మాట్లాడుతూ ఈ క్లబ్ కార్యక్రమాలు ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతుందన్నారు. కార్యదర్శి వెంకటసుబ్బయ్య ప్రాక్టికల్ ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వి.విజయేశ్వరి, పీవీ సుబ్రహ్మణ్యం, విజయప్రసాద్, సుధాకర్, పద్మాకర్, ప్రసాదరావు, రమేష్‌బాబు, అబ్దుల్‌సత్తార్, పద్మాకర్, ప్రసాదరావు, మోహన్ రావు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ 73వ జయంతి

కడప, అర్బన్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ చైర్మన్ చీకటి చార్లెస్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చిన్నవయసులోనే ప్రధాని అయ్యారన్నారు. దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు తీసుకెళ్లారన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి సాంకేతిక రంగంలో పేరుతెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీసెల్ చైర్మన్ విజయభాస్కర్, మైనార్టీ సెల్ చైర్మన్ చాన్ అలీ, ప్రధాన కార్యదర్శి నాగరాజు, అబ్దుల్ రౌఫ్, శ్రీనివాసులు, అల్లాబకాష్, గిరిధర్ పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్నకాంగ్రెస్ నేతలు

నగరంలో వర్షం







ఆదివారం సాయంత్రం కురిసిన కొద్ది పాటి వర్షానికి నగరంలో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలలో పూడికలు సక్రమంగా తీసివుంటే ఈ కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ నీటితో నిండిఉండేవికావని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాక మురుగుకాలువల వ్యవస్థ సర్వం అస్తవ్యస్తంగా ఉందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి మరి...





మోకాలినొప్పుల నివారణకు స్టెమ్ సెల్‌థెరపీ చికిత్స

ప్రముఖ వైద్యుడు డాక్టర్ అలెగ్జాండర్ ఎల్‌క్యాకుచుక్



మాట్లాడుతున్న డాక్టర్లు సుబ్రహ్మణ్యం, అలెగ్జాండర్

కడప, అర్బన్ : మోకాళ్ల నొప్పుల నివారణకు ఆధునిక సాంకేతిక చికిత్స స్టెమ్ సెల్ థెరపీ అని ఉక్రెయిన్ (రష్యా)కు చెందిన ప్రముఖ వైద్యుడు, ముంబయ్ స్టెమ్ సెల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ అలెగ్జాండర్ ఎల్‌క్యాకుచుక్ అన్నారు. శ్రీసాయి నర్సింగ్ హోమ్ స్టెమ్ సెల్ థెరపీ కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంబించారు. లేజర్ కేంద్రాన్ని హైదరాబాద్‌కు చెందిన రీజన్ రేటివ్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ విజయభాస్కర్, ఫిజియో థెరపీ కేంద్రాన్ని తిరుపతికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. విలేఖరుల సమావేశంలో డాక్టర్ అలెగ్జాండర్ మాట్లాడుతూ గత 14ఏళ్లుగా స్టెమ్ సెల్‌థెరపీలో తనకు అపార అనుభవం వుందన్నారు. కోసా అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్టెమ్ సెల్‌థెరపీ అంటే మూలకణాల చికిత్స అన్నారు. ఈ సందర్భంగా స్టెమ్‌సెల్ థెరపీపై హోటల్ మయూర గార్డెనియాలో నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది.

వివాహ పరిచయ వేదికకు స్పందన

కడప, రవీంద్రనగర్ : కడప నగరంలోని శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో ధన్వంతరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 15వ స్వయంవరం పరిచయ వేదికకు బ్రాహ్మణుల నుంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాధ్, ప్రసాదరావు, గాయత్రి, రఘు, నాగభూషణం, రమణయ్య, లాయర్ సురేష్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్రాహ్మణబంధువులకు ధన్వంతరి సంస్థ ప్రతినిధులు ఐఎల్ఎన్ కుమార్, పీఎస్ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైన్ , రోడ్ల సమస్యలు పరిష్కరించాలి

కడప, ఎర్రముక్కపల్లె : కడప 28వ డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మౌలిక వసతులపై పరిశీలన చేసి మాట్లాడారు. రోడ్లు, డ్రైనేజీలపై డీఈ శ్రీనివాసులతో చర్చించామని త్వరగతిన పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షామీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పేస్కేలు విధానం అమలు చేయాలి

గాలివీడు: అనునిత్యం గ్రామీణ ప్రాంతాల్లో వెట్టిచాకిరికి గురవుతున్న వీఆర్ఏలకు పేస్కేలు విధానాన్ని అమలు చేయాలని జిల్లా వీఆర్ఏల సంఘం కార్యదర్శి భోగేశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో వీఆర్ఏల డిమాండ్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ ఈనెల 24 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జిల్లాలో వీఆర్ఏల డిమాండ్ల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేస్తున్నామన్నారు. ఈనెల 23న వీఆర్ఏలందరూ విజయవాడకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీఆర్ఏలు బాషా, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూములకు పరిహారమందిస్తాం-ఆర్డీవో

గాలివీడు: మండలంలోని తూముకుంట గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తూముకుంటలో కోల్పోయిన చుక్కల భూముల రైతులందరికీ పరిహారం అందించేందుకు సత్వర చర్యలు తీసుకొంటున్నామని ఆర్డీవో చిన్నరాముడు పేర్కొన్నారు. ఆదివారం తూముకుంట గ్రామంలోని చుక్కల పట్టాల భూములను రాయచోటి స్థానిక తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి, గాలివీడు తహసీల్దార్ భవానీలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం తూముకుంట పంచాయతీ కార్యాలయంలో రైతుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ 42 మంది రైతులకు సంబంధించిన 136 ఎకరాల చుక్కల భూముల ఫైళ్లను క్షేత్రస్థాయిలో పర్యటించి విచారించి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ రైతులందరూ చుక్కల భూములపై మీసేవలో సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడంతో రాయచోటి తహసీల్దార్‌ను అదనంగా ఈ చుక్కల పరిశీలనకు పంపడం జరిగిందన్నారు. స్థానిక తహసీల్దార్‌తో కలిసి చుక్కల భూములను పరిశీలించి రైతులతో స్వయంగా విచారించి నివేదికలను కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వినీత్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్ బాలాజీ, వీఆర్వో శివయ్య, మాజీ సర్పంచ్ వీరభద్రప్ప నాయుడు, ఆంజినేయులరెడ్డి, కదిరినాయుడు, రాంమోహన్‌నాయుడు పాల్గొన్నారు.


చుక్కల పట్టాల భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్లు గుణభూషణ్‌రెడ్డి, భవానీ

ఎన్ని ప్రలోభాలు పెట్టినా విజయం వైసీపీదే

రామాపురం: నంద్యాలలో జరిగే ఉప ఎన్నికలో అధికార పార్టీ ఓటర్లను ఎన్ని విధాల ప్రలోభాలు పెట్టినా అంతిమ విజయం వైసీపీదేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ధర్మారెడ్డి, నాయకుడు ఆదిరెడ్డి పేర్కొన్నారు. రామాపురంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నంద్యాలలో గతంలో రెండు ఉప ఎన్నికలు జరిగినప్పుడు ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించారనే చరిత్ర ఉందన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వానికి ఉలుకు పలుకూ లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ నంద్యాల ఉప ఎన్నికలో ఏ విధంగానైనా గెలవాలనే తలంపుతో ముఖ్యమంత్రి అనుచరులు, మంత్రులు ఓటర్లను ప్రలోభపెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సమావేశంలో వైసీపీ ఎస్టీ యువనాయకుడు శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

కన్నుల పండువగా చండీహోమం, పూర్ణాహుతి పూజలు


వీరభద్రాలయంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ఆదివారం శ్రావణ బహుళ పుష్యారాశి చతుర్ధశి సందర్భంగా ఆలయ ఈవో మంజుల, ఎన్‌యం శశిభూషణ సిద్దాంతి ఆధ్వర్యంలో చండీహోమంతో పాటు పూర్ణాహుతి పూజలను ఘనంగా నిర్వహించారు. మొదటగా గణపతి హోమాన్ని, నవగ్రహ హోమాలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం చండీహోమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ హోమానికి వచ్చిన భక్తులకు చండీహోమం విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొప్పల గంగిరెడ్డి, కిశోర్, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, మాధవరం రమణారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

లక్కిరెడ్డిపల్లె: రాయచోటి మాసాపేటకు చెందిన 20 కుటుంబాల వైసీపీ నాయకులు ఆదివారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రమేష్‌రెడ్డి స్వగృహంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి అన్ని విధాలా సహకరిస్తున్నారని, టీడీపీ ప్రభుత్వం అభివృద్ధిని చూసి టీడీపీలో చేరామని ఉప్పు కోటయ్య, వేణుగోపాల్, ఆంజినేయులు, సుధాకర్, ఖాదర్‌వలి, మధు, తారక్, శ్రీనివాసులు, సురేష్ తెలిపారు. వీరు రాయచోటి వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొప్పల గంగిరెడ్డి అధ్యక్షతన చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీదే విజయం

రామాపురం: ఈనెల 23న జరిగే నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీదే విజయమని ఆ పార్టీ అధికార ప్రతినిధి వీ. ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ప్రజానీకం అభివృద్ధిని కోరుకుంటున్నారని, రౌడీయిజం, గుండాయిజానికి భయపడేవారు కాదన్నారు. రోజా ప్రవర్తన, మాటలు మహిళా లోకం సిగ్గుపడే విధంగా ఉన్నాయన్నారు. వైసీపీ నాయకుల ప్రసంగాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఎంత హైరానా చేసినా నంద్యాల ఓటర్లు భూమా కుటుంబానికి అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పట్టాభిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రాయచోటిటౌన్: పట్టణంలోని పాతరాయచోటికి చెందిన జయ (45) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు... పాతరాయచోటికి చెందిన జయ వృత్తిరీత్యా బేల్దారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడని తెలిపారు. ఇతనికి భార్య, పిల్లలు ఉన్నారు. గత కొంత కాలంగా ప్రొద్దుటూరులో నివాసముంటున్న జయ ఇటీవలనే రాయచోటికి వచ్చి నివాసముంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాతరాయచోటికి సమీపంలోని మాండవ్యనదిలో ఆదివారం శవమై కనిపించాడు. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఎస్ఐ రమేష్ బాబు, సీఐ మహేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని విచారించడంతో పాటు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


మాండవ్యనదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జయ

వీఆర్ఏ స్థలం కబ్జాదారునిపై కేసు నమోదు చేయాలి

రాయచోటిటౌన్: గ్రామ సేవకుడి (వీఆర్ఏ) ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న మండెం నాగేశ్వరరావుపై కేసు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవోహోంలో బాధితుడితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సంబేపల్లె రెవెన్యూ కార్యాలయంలో వీఆర్యేగా పనిచేస్తున్న మండెం ఆదెయ్య ఇంటి స్థలాన్ని మండెం నాగేశ్వరరావు అక్రమించాలనే దురుద్దేశ్యంతో పలుమార్లు భయభ్రాంతులకు గురిచేశాడని, ఈ విషయంపై బాధితులు పోలీసులు, రెవెన్యూ అధికారులను ఆశ్రయించినా పట్టించుకోలేదన్నారు. నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అభయహస్త ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

రాయచోటిరూరల్: పట్టణ పరిధిలోని గాలివీడు మార్గంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన పురాతన అభయహస్త వీరాంజనేయస్వామి ఆలయంలో నూతన ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాచీన ఆలయ స్థానంలో మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు ఆధ్వర్యంలో నూతన ఆలయాన్ని పునర్మించారు. ఈ ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం నిలువెత్తు ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహాన్ని జీర్ణోద్ధరణ, ప్రతిష్ఠ చేపట్టారు. పలువురు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.


విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

సినిమాగైడ్

రాయచోటి	
ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

పొంచి ఉన్న ప్రమాదం


విద్యుత్తు స్తంభాన్ని ఆనుకొని ఉన్న వేపచెట్టు

బద్వేలు టౌన్ : పట్టణంలోని మైదుకూరు రోడ్డులో స్టేట్‌బ్యాంకు వద్ద విద్యుత్తు స్తంభం పక్కనే వేపచెట్టు ఉంది. వేపచెట్టు కొమ్మలు విద్యుత్తు స్తంభంపైకి పెరిగి తరుచూ గాలికి విద్యుత్తు తీగలను రాజుకొని మంటలు వ్యాపించి చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో, దుకాణాల్లో విద్యుత్తు సరఫరా అయి, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయి. అలాగే స్టేట్‌బ్యాంకుకు నిత్యం ఎంతో మంది ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని వచ్చిన కస్టమర్స్ ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలోనే విద్యుత్తు సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తక్షణం విద్యుత్తు అధికారులు స్తంభాన్ని ఆనుకొని ఉన్న వేపచెట్టును కొట్టేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

చవితి సందడి వచ్చేసింది


ఉత్సవ ఏర్పాట్లలో యువత నిమగ్నం ● ఊరు వాడ ముస్తాబు

బద్వేలుటౌన్ : వినాయక చవితి వస్తోందంటే యువతకు ఎక్కడ లేని ఉత్సాహం. పోటాపోటీగా విగ్రహాలను నెలకొల్పేందుకు పోటీ పడుతుంటారు. ఈ నెల 25న వినాయకచవితి పండుగను పురస్కరించుకొని యువకులు ఉత్సవ ఏర్పాట్లలో నిగమ్నమయ్యారు. దీంతో నవరాత్రి మహోత్సవాలకు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలు ముస్తాబవుతున్నాయి. పెద్ద ఎత్తున పందిళ్లు వేసి విగ్రహాలు నెలకొల్పి భారీస్థాయిలో ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. 9రోజుల పాటు జరిగే ఉత్సవాలకు పెద్ద ఎత్తున విగ్రహాలు కూడా తయారయ్యాయి. మార్కెట్లో రూ.5వేల నుంచి రూ. 50వేల వరకు విగ్రహాలను ఆమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ఈనెల 25వ తేదీ వినాయక చవితి కావడంతో పట్టణంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు చందాలు సేకరిస్తున్నారు. 9రోజులపాటు జరగనున్న ఈ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు నృత్య కార్యక్రమాలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

కానరాని మట్టివిగ్రహాలు : ఈఏడాది ప్లాస్టర్ ఆఫ్ ఫ్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం పక్కనపెట్టి రంగు రంగుల విగ్రహాల వైపే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. మట్టి విగ్రహాల తయారీ కనుచూపు మేరలో కూడా కన్పించని పరిస్థితి. పర్యావరణం కాలుష్యం దృష్ట్యా ఇటువంటివి దూరం చేయాలని అవగాహన కల్పిస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయనాలతో కూడిన రంగులు అద్దిన విగ్రహాల వాడకం పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తుందనే వాదన కొన్నేళ్లుగా స్వచ్ఛంద సంస్థల వారు విన్పిస్తున్నారు. సహజంగా నవరాత్రుల్లో పూజించిన తరువాత వినాయక విగ్రహాలను దగ్గరలోని చెరువుల్లో , నదుల్లో నిమజ్జనం చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ఫ్యారీస్‌లో ఉండే హానికర పదార్థాలు భూమిలో, నీటిలోను కలసి పర్యావరణాన్ని దెబ్బతీసి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది.

రక రకాల ఆకృతులు : ప్రతి ఏటా వినాయక విగ్రహాలు రకరకాల ఆకృతుల్లో తయారవుతున్నాయి. కొన్నిచోట్ల ఉత్సవ కమిటీ నిర్వాహకులు తమకు కావాల్సిన రీతిలో బొమ్మలు ముందుగానే చెప్పి చేయించకుంటున్నారు. వీటిలో వినాయకుని వాహనమైన ఎలుక వాహనం కాకుండా సింహవాహనం, పులివాహనం, నెమలివాహనం, తదితర వాహనాలపై ఉన్న విఘ్నేశ్వరులు, శివపార్వతులతో కూడిన ఎన్నో రకాల ఆకృతుల్లో విగ్రహాలను తయారు చేస్తున్నారు. మూడు అడుగుల నుంచి 15 అడుగుల ఎత్తు వరకు ఉండే విగ్రహాలు సైతం అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

లాభం ఉండటం లేదు



ఏడాదికి ఒక్కసారి వచ్చే వినాయక చవితి పండుగను పురష్కరించుకొని విగ్రహాలను తయారు చేస్తున్నాం. నమ్ముకున్న వృత్తిని వదులుకోలేక కష్ట నష్టాలను భరించి రాజస్థాన్ నుంచి ఇక్కడకు వచ్చి విగ్రహాలను తయా రు చేస్తున్నాం. అయితే ప్రతి ఏడాది ముడిసరుకు ధరలు పెరుగుతుండటంతో, ఖర్చులు అధికమై లాభాలు ఉండటం లేదు.

రాము, విగ్రహాల తయారీదారుడు,రాజస్థాన్.

అమ్మకానికి సిద్ధంగా గణపయ్యలు

కలసపాడు మండలంలో వినాయక చవితి ఉత్సవాలకు యువత ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. కలసపాడులో అమ్మకానికి సిద్ధంగా గణపయ్యలు ఉంచారు. రూ. 2వేల నుంచి రూ. 10వేల వరకు వివిధ ధరల్లో గణపయ్యలను విక్రయించడానికి సిద్ధం చేశారు.





చవితికి సిద్ధమైన గణనాథులు

ఎత్తిపోతల పథకం స్థల పరిశీలన



ఎత్తిపోతల పథకం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బి.కోడూరు : మండల పరిధిలోని లోయర్‌సగిలేరు ప్రాజెక్టు నుంచి మున్నెల్లి చెరువుకు రూ.53లక్షలతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకానికి సంబంధించి జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ రాజగోపాల్‌రెడ్డి, ఈఈ కొండారెడ్డి, డీఈ రమణారెడ్డిలు ఆదివారం స్థలం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ఇరిగేషన్ సమస్యలను నాయకులు, రైతులను అడిగి తెలుసుకొని రూ.25లక్షల వ్యయంతో గుంతపల్లె చెరువు నుంచి తూర్పు పొలాల సాగుదలకు కాలువ మరమ్మతుకు, బి.కోడూరు చెరువు నుంచి మరాఠిపల్లె ఆయకట్టు పొలాలకు నీరు అందించే కాలువ మరమ్మతు పనులను పరిశీలించి, అంచనా వ్యయంతో పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. అలాగే నీరు-చెట్టు కింద అమ్మవారిపేట, రాజుపాలెం, గుంతపల్లె, చెరువుల్లో పనులను పరిశీలించారు. అధికారులతో టీడీపీ నాయకుడు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎల్ఎస్‌పీలో నీరు ఉన్నప్పటికీ, తూములు సరిగా లేక, చెరువులకు నీరురాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు మాట్లాడుతూ భూములను పరిశీలించి వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల టీడీపీ అధ్యక్షుడు రాజీవ్‌బాష, సర్పంచ్ రమణారెడ్డి, ఇరిగేషన్ ఏఇలు ప్రతాప్‌రెడ్డి, నవీన్ , నీటి సంఘం అధ్యక్షుడు కేశవరాయుడు, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై చర్యలు చేపడుతున్నాం

ఇంటర్వ్యూ — కలసపాడు ఇన్ చార్జివైద్యాధికారి

కలసపాడు : గ్రామాల్లో ప్రజలు రోగాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు చేపడుతున్నామని ఇన్ చార్జి వైద్యాధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలో 46 గ్రామాలు ఉన్నాయి. ఇందులో శంఖవరం, రాజుపాలెం, ఎగువరామాపురం, చెన్నుపల్లె, కలసపాడు గ్రామాల్లో మినీ వైద్య కార్యాలయాలు ఉన్నాయి. సిబ్బంది తక్కువైనా మండలంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామని తెలిపారు.

ప్రశ్న : మండలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు ?

జ : సర్పంచ్ ల సహకారంతో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాం. పంచాయతీల్లో పారిశుధ్య నిధుల కింద వచ్చే డబ్బులతో బ్లీచింగ్‌పౌడర్ సున్నంకొని చల్లిస్తున్నాం.

ప్రశ్న : మండలంలో ఎటువంటి వ్యాధులు సంభవిస్తున్నాయి ?

జ : ఎటువంటి వ్యాధులు లేవు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం.

ప్రశ్న : మండలంలో వైద్య సిబ్బంది తక్కువగా ఉన్నారా.?

జ : వైద్యసిబ్బంది తక్కువగా ఉన్నా, ప్రస్తుత సిబ్బంది బాగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తక్కువగా ఉన్న పోస్టుల్లో సిబ్బందిని నియమించాలి.


వెంకటసుబ్బయ్య

ప్రశ్న : ఇన్ చార్జులతో ఇబ్బందులు పడుతున్నారా ?

జ : ఇన్ చార్జితో ఇబ్బందులు పడుతున్నాం. నర్సాపురం మెయిన్ కాగా, కలసపాడు, టేకూరుపేట ఆసుపత్రులకు ఇన్ చార్జిగా నియమించారు. దీంతో ప్రజలకు సరైన సేవ చేయలేక పోతున్నాం.

ప్రశ్న : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత ఉందా ?

జ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేదు. కుక్కకాటుకు, పాముకాటుకు మందులు ఉన్నాయి.

కంపచెట్లను తొలగించండి

శంఖవరం నుంచి దుగ్గిరెడ్డిపల్లె వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు



కలసపాడు : రోడ్డుకు అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగించాలని లింగారెడ్డిపల్లె, దుగ్గిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలు కోరుతున్నారు. శంఖవరం నుంచి దుగ్గిరెడ్డిపల్లె గ్రామం వరకు 7కిలోమీటర్ల మేర తారురోడ్డును ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు నిర్మించారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించకపోవడంతో ఏపుగా పెరిగాయి. దీంతో మలుపుల్లో వస్తున్న వాహనాలు కన్పించక ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం వందలాది ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు తిరుగుతున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వినాయక నిమజ్జనంలో ప్రమాదాలను నివారించండి

ఎర్రగుంట్ల: వినాయకచవితి నిమజ్జన సమయంలో జరిగే ప్రమాదాలను అరికట్టాలని బీజేఎంఎం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ఎస్ఐ వెంకటనాయుడును కోరారు. ఈ మేరకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం నిమజ్జనం ఒకచోట చెప్పి విగ్రహాలను మరోచోటికి తీసుకెళ్లి ప్రమాదాలకు గురయ్యారన్నారు. అలా కాకుండా కచ్చితమైన సమాచారం ఇచ్చి అక్కడే నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బి.ఓబులేసు, డి.శ్రీనివాసులు, ఆనందరావు తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రగుంట్లలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్‌చార్జి సులోచనారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి, నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ భారత దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో చేసిన సేవలను వారు కొనియాడారు. ఆయన హయాంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీకి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్స్‌ను, సెల్‌ఫోన్లను భారతదేశానికి పరిచయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. ఈకార్యక్రమంలో సహదేవుడు, ఓబయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయి చదువును కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ వరం


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

జమ్మలమడుగు: ఆగిపోయిన చదువులను తిరిగి కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ ఓ వరమని ఓపెన్ స్కూల్ రాష్ట్ర మన్వయకర్త ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఆర్ యాదవ్ స్కూలులో ఓపెన్ స్కూలుపై జిల్లాస్థాయి అవగాహన సదస్సు విజ్ఞాన్ ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ భారత దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర సార్వత్రిక పాఠశాలగా 1991లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కడప జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త ఉలసాల రామసుబ్బన్న మాట్లాడుతూ నియత పాఠశాలలో ఇంటర్ ఫెయిల్ అయినప్పటికి తప్పిపోయిన సబ్జెక్టులు మాత్రమే ఓపెన్ స్కూలులో రాసుకుని ఉత్తీర్ణ సర్టిఫికెట్లు పొందవచ్చన్నారు. పెద్దముడియం మండల విద్యాశాఖాధికారిణి శ్యామల మాట్లాడుతూ సమాజ మనుగడ కోసం విద్య అవసరమన్నారు. కవి కమాల్‌సాహెబ్, మోరగుడి సర్పంచు కొండయ్య, వేపరాల సర్పంచ్ బొజ్జల కొండయ్య, పెన్షనర్స్ సంఘ గౌరవాధ్యక్షుడు దస్తగిరి, ఓపెన్‌స్కూల్ సమన్వయకర్త ఓబులేసు, ఎస్ఎస్ఆర్ యాదవ్ స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బరాజుయాదవ్ మాట్లాడారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

- మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.
- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్- 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం- 9440941345

రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైద్యులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ ఆరోపించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎన్జీవో హోంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ముందే డాక్టర్ల కొరత ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న డాక్టర్లు కూడా వారి వారి సొంత క్లీనిక్‌ల వద్ద సమయమంతా గడిపేసి అప్పటికప్పుడు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి అరగంటలోపే వెళ్లిపోతున్నారన్నారు. సమయపాలన పాటించడంలేదని, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మరికొందరు ఇంకొక అడుగు ముందుకేసి రోగులను క్లీనిక్‌ల వద్దకు రమ్మని చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఆస్పత్రిలో సిబ్బంది, డాక్టర్లు ఆపరేషన్లకు డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా అధికారులు, డాక్టర్ల పనితీరుపై సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి యల్లయ్య, రవి, ధనుష్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	జయజానకి నాయకి
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	నేనే రాజు నేనే మంత్రి

అన్నదాతల కష్టాలకు చెక్



పాస్‌పుస్తకం


పంట భూములు

- భూమి హక్కు సమస్య పరిష్కారానికి ఎస్ఆర్‌వోఎంఆర్ఓఎస్ విధానం

మైలవరం: రైతులు బ్యాంకు నుంచి రుణాలు పొందాలన్నా.. ప్రభుత్వం నుంచి రాయితీ పరికరాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, విత్తనాలు.. ఇలా ఏవి తీసుకోవాలన్నా.. భూమి ఆన్‌లైన్‌లో నమోదు అయి ఉండాలి. నమోదు కాకుంటే లక్షలు విలువచేసే భూమి పత్రాలు తమ వద్ద ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు కాకపోతే బ్యాంకుల నుంచి పంట రుణాలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు పొందేందుకు లభించే సమయంలోనే హడావుడిగా నమోదు కోసం రైతు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దారు కార్యాలయంలో ఆలస్యం జరగడంతోపాటు రెవెన్యూ సిబ్బందికి కొంత ముడుపులు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యలన్నీ ఆన్‌లైన్‌లో భూముల నమోదులో చోటు చేసుకుంటున్న జాప్యం, పొరపాట్లే. రైతులు తమ భూమిని ఆన్‌లైన్‌లో నమోదుకు దరఖాస్తు చేసుకోవడంలో నెలకొన్న అవగాహన రాహిత్యం కొంత కారణంగా కనిపిస్తోంది.

కొత్త విధానంతో....

గతంలో ఉన్న భూమి వివరాలు, ఆన్‌లైన్‌లో నమోదుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టినప్పటికీ కొత్తగా జరిగే క్రయవిక్రయాలు భూముల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సాగు భూముల సమస్యలకు చరమగీతం పాడేందుకు కొత్త విధానం ఎస్ఆర్‌వో, ఎంఆర్ఓఎస్ (సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, మండల రెవెన్యూ ఆఫీసు ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్) అమలులోకి తీసుకురానుంది. ఒక రైతు తన భూమిని మరొక రైతుకు విక్రయించే సమయంలోనే రిజిస్టర్ కార్యాలయ అధికారులు ఆ భూములకు సంబంధించి, క్రయవిక్రయాలకు సంబంధించిన రుసుంలతోపాటు ఆన్‌లైన్‌లో నమోదు చే సేందుకు అవసరమైన రుసుంలను వసూలు చేస్తారు. అనంతరం రిజిష్టర్ కార్యాలయంలో రిజిష్టరు చేసిన భూమిని కొనుగోలు చేసిన రైతు పేరుతో వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆన్‌లైన్ నమోదుకు ఇంటర్నెట్ ద్వారా రెవెన్యూ శాఖ సహాయం తీసుకుంటారు.

శాఖల మధ్య సమన్వయంతో...

ఈ నేపథ్యంలో రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసేలా ఒక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా రైతు తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకునేందుకు రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకునే అవసరం ఉండదు. ఆన్‌లైన్‌లో ఎవరి పేరుతో నమోదు అయి ఉందో వారిని రెవెన్యూ శాఖ నిరభ్యరంతంగా హక్కు పత్రాలు జారీ చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం రైతులు కష్టాలు పడకుండా ఈ మధ్యకాలంలో నూతన విధానాలను ప్రవేశపెడుతోంది. ఈ విధానాలతో రైతుల కష్టాలకు చెక్ పడనుంది.

చేనేతలపై జీఎస్టీ భారం తొలగించాలి

జమ్మలమడుగు రూరల్: కేంద్ర ప్రభుత్వం చేనేత రంగంపై మోపిన జీఎస్టీ భారాన్ని వెంటనే తొలగించాలని రాష్ట్ర చేనేత జనసమైఖ్య వ్యవస్థాపకుడు మాచర్ల మోహన్‌రావు, అధ్యక్షుడు వీరనాగేశ్వరరావు డిమాండ్ చే శారు. ఆదివారం జమ్మలమడుగు నగర పం చాయతీ పరిధిలోని కన్నెలూరులో వారు చేనేత కార్మికులతో కలిసి దేవాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదరణ లేక చేనేత రంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మూలిగే నక్కపై తాడికాయ పడ్డట్లు చేనేతపై జీఎస్టీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ భారాన్ని తొలగించాలన్నారు. ఆ సంఘం కార్యదర్శి హనుమంతరావు, దేవాంగ సంఘం నేతలు గిద్దలూరు చంద్రమోహన్, రఘురామయ్య, రామాంజనేయులు, శ్రీనివాసులు, ప్రసాద్, సర్పంచ్ కొండయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చేనేత రాష్ట్ర జనసమాఖ్య కార్యదర్శి మోహన్‌రావు

కొండాపురానికి బైపాస్ పక్కనే స్థలాన్ని కేటాయించాలి

కొండాపురం : కొండాపురం గ్రామానికి బైపాస్ పక్కనే స్థలాన్ని కేటాయించాలని జిల్లా మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మనోహర్ బాబు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు సంబంధించిన పలువురు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కొండాపురం పొలిమేరలోనే పునరావాసానికి భూములు కేటాయించాలని, బైపాస్ పక్కనే పునరావాసం ఇవ్వాలని, పునరావాస ప్యాకేజీని రూ. 13లక్షలకు పెంచాలని, ప్రభుత్వ కార్యాలయాలన్నీ కొండాపురం పంచాయతీలోనే కేటాయించాలని, బాడుగ ఇళ్లలోని వారికి పునరావాసం కల్పించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ కార్యదర్శి సుబ్బయ్య, రత్నాకర్, దినేష్, ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్యేకహోదాపై కేంద్రం సవతితల్లి ప్రేమ


మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

కడప, అర్బన్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంపై కేంద్రం చూపిస్తున్న సవతి తల్లిప్రేమ తేటతెల్లమైందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్ ఆరోపించారు. డీసీసీ కార్యాలయంలో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూబీజేపీ పాలనలో వున్న ఈశాన్యరాష్ట్రాలతో పాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లకు ప్రత్యేకహోదా ఇచ్చారన్నారు. ఆ రాష్ట్రాలలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రావాలని ఇలాంటి ఎత్తుగడలు చేస్తుందని రాష్ట్రంపై కపటప్రేమ చూపిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చెన్నకేశవ పాల్గొన్నారు.

ప్రాణాలతో... చెలగాటమా...

ప్రమాదమని తెలిసినా తప్పని తిప్పలు ● చోద్యం చూస్తున్న అధికారులు



కడప, ఎర్రముక్కపల్లె : అయ్యో ఎంత ప్రమాదం.. రైలు కదిలిందంటే అంతే.. ప్రమాదమని తెలిసినా ప్రయాణికులు రైలు కింద నుంచి, రైతు ముందు నుంచి వెళుతున్నారు. అధికారులు చూసినా చూడనట్లు వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. కడప రైల్వేస్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉంది. అయితే దానిపై నుంచి ప్రయాణికులు వెళ్ళలేక కొంత మంది నిలిచియున్న రైలు కింద నుంచి దాటడం. మరికొంత మంది రైలు ముందు నుంచి వెళుతున్నారు. నిలిచి ఉన్న రైలు కింద నుంచి వెళుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రమాదమని తెలిసినా రాకపోకలు సాగిస్తున్నారు. రైల్వేస్టేషన్ లో రైలు నిలిచిఉన్న సమయంలో కింద నుంచి వెళుతూ ప్రమాదానికి గురవుతున్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిను సద్వినియోగం చేసుకోవాలి

ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఫుట్ ఓవర్ బ్రిడ్జిను సద్వినియోగం చేసుకోవాలి. కడప రైల్వేస్టేషన్ కు ఒక ప్రక్క నగరం మరో ప్రక్క రైల్వేకాలనీఉంది. ప్రజలు అటు ఇటు కాలి నడకన రాకపోకలు సాగించాలంటే రైల్వేస్టేషన్ నుంచే వెళ్ళాల్సి ఉంది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నప్పటికీ ఎక్కువ మంది స్థానికులు ఏ మాత్రం ఉపయోగించడం లేదు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు బ్రిడ్జిపై నుంచి వెళ్ళకుండా ట్రాక్ పై నుంచే వెళుతున్నారు.అధికారులు దీనిని గుర్తించినా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురి అభిప్రాయం. దీనిపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ప్రత్యేక దృష్టి సారించాలి.


రైల్ ట్రాక్‌పై ఇష్టానుసారం అడ్డదిడ్డంగా వస్తున్న ప్రయాణికులు

ఆర్ఎం ఆఫీసు వద్ద నిరవధిక రిలే నిరాహారదీక్షలు



మజ్దూర్ యూనియన్ నాయకుల ధర్నా

కడప, రవీంద్రనగర్ : రీజియన్ వ్యాప్తంగా వున్న సమస్యలపై అక్రమ సస్పెన్షన్లకు నిరసనగా ఆర్ఎం కార్యాలయం వద్ద నిరవధిక నిరాహారదీక్షలు నాలుగోరోజు ఆదివారం నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎస్ రెడ్డి మాట్లాడుతూ దీక్షలు చేస్తున్నా యాజమాన్యం సమస్యలు పరిష్కరించేదిశగా అడుగులు వేయడం లేదన్నారు. రాయచోటి, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు డిపోల్లో అక్రమ సస్పెన్షన్లను, బీసీ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. బద్వేల్ డిపో మేనేజర్ కార్మికులను దుర్భాషలాడుతూ నిబంధనలు పాటించకుండా మా కార్మికులు, నాయకులపై దాడి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి సుధాకర్, డిపో కోశాధికారి శ్రీనివాసులు, మజ్దూర్ యూనియన్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీఎస్పీ

కడప, క్రైం : బక్రీదు, వినాయకచవితి పండుగ సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠినంగా వ్యవహరిస్తామని కడప డీఎస్పీ మాసుమ్‌బాష స్పష్టం చేశారు. కడప నగరం టుటౌన్ పోలీసు స్టేషన్ లో రౌడీషీటర్లుకు డీఎస్పీ ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా జరిగే పండుగలను ఎవరైనా గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తే బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరస్తులపై నిఘా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, టూటౌన్ ఎస్ఐ రుషేంద్రబాబు పాల్గొన్నారు.

సర్వమానవాళికి ప్రభువే ఆధారం

కడప, ఎర్రముక్కపల్లె : సర్వమానవాళికి ప్రభువే ఆధారమని సేనయి డివైన్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వీసీ జోసెఫ్ పేర్కొన్నారు. మరియాపురం సెయింట్ మేరీ కెథడ్రల్ చర్చిలో ఆదివారం ఏకదిన సువార్త స్వస్థత సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూప్రతి మనిషి తన విశ్వాస జీవితంలో నమ్మకం కలిగి వుండాలన్నారు. తమకు ఎదురైన సమస్యలను తొలగించువారు ప్రభువేనన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తుపై ఆధారపడి జీవించాలన్నారు. విచారణ గురువు సగిలి ప్రకాష్ దివ్యబలిపూజ సమర్పించి ప్రభుభోజనం విశ్వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు హాజరయ్యారు.

బీజేపీ యువమోర్చా రాష్ట్ర స్పోర్ట్స్‌సెల్ కన్వీనర్‌గా సమరనాథరెడ్డి

కడప, అర్బన్ : బీజేపీ యువమోర్చా రాష్ట్ర స్పోర్ట్స్‌సెల్ కన్వీనర్‌గా సమరనాథరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి పాటుపడతానన్నారు. రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, సవాళ్లను అన్వేషించి పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియామకపత్రాన్ని బీజేవైఎం రాష్ట్రఅధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి నుంచి అందుకున్నారు. బీజేవైఎం నేషనల్ మెంబర్ రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు శశిభూషణ్‌రెడ్డి, కందుల రాజమోహన్ రెడ్డి, రవీంద్రరాజు, కపిలేశ్వరయ్య, సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈజీ కిల్లర్ డిసీస్ డయాబెటీస్



షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్న వారణాసిప్రతాప్‌రెడ్డి

కడప, స్పోర్ట్స్ : మానవుని శరీరాన్ని రోజు రోజుకు నాశనం చేసేది డయాబెటీస్ అని అందుకే దాన్ని ఈజీ కిల్లర్ డిసీస్ అంటారని ప్రముఖ షుగర్‌వ్యాధి నిపుణుడు డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని అక్కాయపల్లెలో సర్దార్‌వల్లబాయ్ పటేల్ రోడ్డులో సువర్ణభారతి ఛారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లడ్‌టులివ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు పట్టుపోగుల పవన్ కుమార్, లక్ష్మీనారాయణరెడ్డి, హరి పాల్గొన్నారు.

'నంద్యాలలో ముస్లింల మద్దతు టీడీపీకే'

కడప, సెవెన్‌రోడ్స్ : నంద్యాల ఉప ఎన్నికలలో ముస్లింల మద్దతు తెలుగుదేశం పార్టీకే వుందని టీడీపీ అభ్యర్థి ఘన విజయంసాధించడం తథ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టీడీపీ మైనార్టీ నాయకుడు సుబాన్ బాష వివరించారు. నంద్యాల పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు చెప్పారు.


నంద్యాల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న సుభాన్‌బాష

హౌస్ బిల్డింగ్ నామినేషన్ల పరిశీలన

పులివెందుల టౌన్: పట్టణంలో హౌస్ బిల్డింగ్ ఎన్నికల నామినేషన్లను ఎన్నికల అధికారి కొండారెడ్డి పరిశీలించారు. ఆదివారం బొగ్గుడుపల్లె సొసైటీ కార్యాలయంలో నామినేషన్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు 22 మంది నామినేషన్లు వేశారన్నారు. ఇందులో అందరు అర్హులుగా ఉన్నారన్నారు. 22 మంది నామినేషన్లు వేయగా ఏ ఒక్కరివీ రద్దుకాలేదన్నారు. ఈ ఎన్నికలు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మహ్బూబ్ రఫీ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉత్సవాలు చేసుకుందాం

కమిటీ సభ్యుల సమావేశంలో టీడీపీ నేత రామగోపాల్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రామగోపాల్‌రెడ్డి

పులివెందుల టౌన్: వినాయక ఉత్సవాలను ఐక్యంగా చేసుకుందామని వినాయక ఉత్సవ సేవా సమితి సభ్యులు అన్నారు. ఆదివారం ఉదయం శ్రీమిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో విగ్రహాల కమిటీల సమావేశంలో వినాయక ఉత్సవాల గురించి టీడీపీ నాయకత్వ శిక్షణా శిబిర డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో వినాయక ఉత్సవాలను ఘనంగా చేసుకుందామన్నారు. విగ్రహాలను ఏర్పాటుచేసే వారంతా సహకరించాలని కోరారు. అంతేకాకుండా ఒకే రోజు నిమజ్జనం చేద్దామని సూచించారు. ఇలా చేయడం వలన పట్టణంలో ఉత్సవ కోలాహలం చూడముచ్చటగా ఉంటుందన్నారు. విగ్రహాలను కొలువుదీసే వారు సమస్యలుంటే తెలియజేయాలన్నారు. ఇందుకోసం రూట్ మ్యాప్‌ను కూడా తయారు చేస్తామన్నారు. మెయిన్ రోడ్డు మీదుగా ఈ నిమజ్జన ఉత్సవాలు జరుగుతాయన్నారు. నిమజ్జనం రోజున ప్రసాదాలు, నీటి సదుపాయం అక్కడక్కడా ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక ప్రతిమ నిలబెట్టే వారు మున్సిపాలిటీ గానీ, పోలీస్ పరంగా గానీ, విద్యుత్ సమస్యలున్నట్లయితే వారు కూడా పూర్తిసహకారం అందిస్తారన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద ప్రసాదాల పంపిణీ కార్యక్రమం, వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునేందుకు 86 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన వారు ఎవరైనా ఉంటే కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నేతలు సలహాలు, సూచనలు కమిటీకి అందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బాను ప్రకాష్, దినేష్‌గుప్తరాజు, ఎస్‌వి రవి, వివిధ పార్టీల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పదు


బదిలీ అయిన ఉపాధ్యాయులతో ఎంఈఓ వెంకటరామిరెడ్డి

తొండూరు: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ బదిలీ తప్పనిసరని మండల విద్యాశాఖాధికారి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండల ప్రభుత్వ పాఠశాలల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆదివారం ఎమ్మార్సీ భవనంలో సన్మానం నిర్వహించారు. వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పనిసరన్నారు. ఇక్కడ పనిచేసినట్లే బదిలీ అయిన చోట కూడా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానించారు. హాజరైన ఉపాధ్యాయులకు విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

పెద్దకుడాలలో ఉచిత వైద్యశిబిరం


ఉచిత వైద్యశిబిరంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియమ్మ, డాక్టర్ తదితరులు

లింగాల: పెద్దకుడాలలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మరియ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కరీముల్లా వృద్ధులకు, గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియమ్మ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో జీవించాలని తెలియజేశారు. ఎవరో ఒకరు సహాయం కోసం ఎదురుచూస్తుంటారని వారికి చేతనైన సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్ట్ ప్రతినిధి వసంత్ కుమార్ పాల్గొన్నారు.

పప్పుదినుసులు తిన్నా పర్వాలేదు

జేవీవీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల, పండ్లు పంపిణీ


కరపత్రాలను, పండ్లను పంపిణీ చేస్తున్న జేవీవీ ప్రతినిధులు

వేంపల్లె: గాయాలైనప్పుడు పప్పుదినుసులు తినకూడదన్నది అపోహ మాత్రమేనని పప్పుదినుసులు, పాలు, గుడ్లు, మాంసం సమతుల్యంగా తీసుకుంటే విటమిన్లు సక్రమంగా అంది గాయం త్వరగా మానుతుందని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి తెలిపారు. వేంపల్లె శ్రీరాంనగర్‌లో గాయాలైనప్పుడు పప్పుదినుసులు తింటే చీము పడుతుందా అన్న అంశంపై అవగాహన చేపట్టారు. దీనిపై కరపత్రాలు విడుదల చేశారు. గాయమైనప్పుడు సూక్ష్మక్రిములు చేరి శరీరంలో రక్తకణాలు, ప్రొటీన్లు తగ్గుతాయన్నారు. శరీరం కోల్పోయిన కణజాలం మళ్లీ ఏర్పడడంలో కొల్లాజెన్ ప్రొటీన్ ఉపయోగపడుతుందన్నారు. ఆ ఆహారం సమతుల్యంగా తీసుకోవడం వలన గాయం మానుతుందన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు కరీముల్లా, కేశవులు, ఇబ్రహీం, ఏఎన్ఎం స్వప్న, ఫక్రున్నీసా తదితరులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

వేంపల్లె: వేంపల్లెలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ నరేంద్రకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. 23వ తేదీలోగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోదలచిన నిర్వాహకులు పోలీస్‌స్టేషన్ లో దరఖాస్తు అందించి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు.

పదిరోజులుగా తలెత్తిన తాగునీటి సమస్య

సింహాద్రిపురం: సింహాద్రిపురంలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. నాలుగు లేదా ఐదు రోజులకోమారు వచ్చే చిత్రావతి నుంచి సరఫరా అవుతున్న తాగునీరు పది రోజులుగా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఉపసర్పంచు సంబంధిత అధికారులకు పలుమార్లు వివరించినా ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోరుబావుల్లో నీరు మోటార్లకు ఆరు గంటలు మాత్రమే అందుతున్నాయంటున్నారు. రెండో సమస్యగా పైప్‌లైన్ పగిలిపోవడంతో మరమ్మతులు చేపట్టి నీరు వదులుతామని అంటున్నారన్నారు. పైప్‌లైన్ మరమ్మతుల తర్వాత విద్యుత్ సరఫరాలో సమస్య తలెత్తిందని వారు చెబుతున్నారన్నారు. దీంతో సింహాద్రిపురానికి నీరు ఎప్పుడు సరఫరా చేస్తారో అధికారుల నుంచి సమాధానం లేదని ఉపసర్పంచు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత వరకైనా తీరేందుకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తాగునీరు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉంది.

పులివెందుల అభివృద్ధికి సహకరించండి

నంద్యాలలో సీఎంను కలిసిన వేంపల్లె తమ్ముళ్లు

వేంపల్లె: పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఈ ఏడాది వీలైనన్ని ఎక్కువ నీళ్లు తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును వేంపల్లె తెలుగు తమ్ముళ్లు కోరారు. నంద్యాల సీఎం ఎన్నికల ప్రచారంలో వేంపల్లె తెలుగు తమ్ముళ్లు టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి షబ్బీర్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ సుబ్బారావు, జిల్లా కార్యదర్శి పివి రమణ, అలిరెడ్డిపల్లె శివారెడ్డి తదితరులు గాంధీచౌక్, శంకర్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పులివెందుల అభివృద్ధి, సమస్యల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లగా పులివెందులకు నీరు తేవాలన్నా, అభివృద్ధి టీడీపీ ఆధ్వర్యంలో జరుగుతాయని భరోసా ఇచ్చారు.

వాహనం బోల్తా - ఒకరికి గాయాలు

గాయపడ్డ ఏపీఎస్పీడీసీఎల్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి



బోల్తాపడ్డ వాహనం, గాయపడిన ఏపీఎస్పీడీసీఎల్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి

సింహాద్రిపురం: సింహాద్రిపురం ఊరి చివర్లో శనివారం రాత్రి అదుపుతప్పి వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి గాయాలతో బయటపడ్డాడు. కిరణ్‌కుమార్‌రెడ్డి అనంతపురం నుంచి సొంతగ్రామం బలపనూరుకు జైలో వాహనంలో బయలుదేరాడు. సింహాద్రిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ దాటి కొంతదూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపుతప్పింది. దీంతో వాహనం ఆరు పల్టీలు కొట్టి బోల్తాపడింది. వాహనంలో ప్రయాణిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. వెంటనే చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తలకు, వెన్నెముకకు గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. సింహాద్రిపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

నంద్యాల ప్రచారంలో చంద్రబాబుతో పుట్టా

మైదుకూరు : ఉపఎన్నిక నిర్వహిస్తున్న నంద్యాలలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు. నంద్యాలలోని పలు ప్రాంతాలతో పాటు మహిళా సదస్సులో ఆయన చంద్రబాబుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే నంద్యాల కార్పోరేషన్‌లో మంత్రాలయం ఇన్‌చార్జ్ తిక్కారెడ్డితో పాటు పుట్టా సుధాకర్‌యాదవ్ ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్నారు.


చంద్రబాబుతో పుట్టా సుధాకర్‌యాదవ్

మురుగు కుంటలపై చర్యలేవి...?

● అవాసాల మధ్య నిలుస్తున్న వర్షపు నీరు ● అధికారుల నిర్లక్ష్యం.. ప్రబలనున్న వ్యాధులు

మైదుకూరు : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో ఉన్న మురుగుకుంటలతో వ్యాధులు ప్రబలుతున్నాయి. వీటిపై పలుమార్లు పత్రికల్లో వస్తున్నా అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జనావాసాల మధ్య నీటి కుంటలు ఉండటం.. మురుగు నీరు నిలవడంతో వ్యాధులు ప్రబలే అవకాశాలుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మైదుకూరు పట్టణంలో శ్రీరాంనగర్, మూలబాట వీధి, సర్వాయపల్లె వీధి, శివునిమాన్యవీధి, బాలజీనగర్, టౌన్ చర్చి వెనుక వీధి, మేధా డిగ్రీ కళాశాల వీధి ఇలా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలంలో వర్షపు నీరు చేరి మురుగు కుంటలుగా మారాయి. కుంటలులో ఉన్న నీటిలో దోమల వ్యాప్తి చెంది, జబ్బులకు అవకాశంగా ఏర్పడుతున్నాయి. వర్షాకాలం కావడంతో తరుచూ కురుస్తున్న వర్షాల వల్ల కుంటల్లో నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మున్సిపల్ అధికారులు వ్యాధులు రాకుండా కిరోసిన్ చల్లడం, గంబూషియా చేపలు వదలడం.. ఫాగింగ్ చేయడం తదితర ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నా వాటిని కూడా అమలు చేయకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. అలాగే ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


శ్రీరాంనగర్‌లో జనావాసాల మధ్య ఉన్న మురికి నీటి కుంట

నిరుపయోగ బోరుబావులకు మూతలు

మైదుకూరు : నిరుపయోగంగా ఉన్న బోరు బావులపై మండల తహసీల్దారు నాగేశ్వరరావు తగిన చర్యలు చేపట్టారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల బోరు బావిలో పసిపిల్లలు పడి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. నిరుపయోగంగా ఉన్న మూతలు లేని బావులకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. దీంతో మైదుకూరు మండలంలోని నోరుతెరుచుకున్న బావులపై ప్రత్యేక వీఆర్వోలకు, కట్టుబడుల బృందంచే పరిశీలనకు పంపించారు. వారు అదే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే పంట భూముల్లో, లేదా ఎక్కడైన నిరుపయోగంగా, మూత వేయని బోరుబావులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని తహసీల్దారు నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయం వద్ద ఇలాంటి బోరుబావి ఉండటంతో తహసీల్దారు నాగేశ్వరరావు గ్రామ సహాయకుడి చేత దానిపై మూతవేయించారు.


బోరుబావిపై
మూత వేస్తున్న గ్రామ సేవకుడు

అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోం


మాట్లాడుతున్న నాయకురాలు సుబ్బమ్మ, పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

మైదుకూరు : ఐసీడీయస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం ప్లేస్కూల్స్ పేరుతో ప్రయివేటు పరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, అలా చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని సీఐటీయూ అనుబంధ సంఘం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు సుబ్బమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే సిబ్బందికి నాలుగు నెలలుగా జీతభత్యాలివ్వడం లేదని, పనులు మాత్రం చేయించుకుంటున్నారన్నారు. పేస్కూల్స్ పేరుతో ప్రభుత్వం మరింత వెట్టి చాకిరి చేపించుకుంటోందన్నారు. గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు భోజనాల కోసం ప్రయివేటు వ్యక్తులకు కాంట్రాక్టు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని, అలా అందరికి ఒకరే కాంట్రాక్టు అయితే సరఫరా చేయడంలో తీవ్ర ఇబ్బందులు వస్తాయని, సాధ్య అసాధ్యాలపై ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇప్పటికే జీతాలతో పాటు, కూరగాయలు బిల్లులు ఇవ్వాలని, అలాగే గతంలో హామీ ఇచ్చినట్లు సిబ్బందికి స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకరాళ్ళు ధనలక్ష్మి, టి లక్ష్మీదేవి, శ్రీదేవి, భారతీ తదితరులతో పాటు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి శివకుమార్, మైదుకూరు డివిజన్ కార్యదర్శి బాలజీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సునీల్, యూటీఎఫ్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఠాణాలో పచ్చదనం


పచ్చటి మొక్కలతో దర్శనమిస్తున్న పోలీస్‌ఠాణా

ఖాజీపేట : ఖాజీపేట పోలీస్ స్టేషన్ పట్టణ నడిబొడ్డులో ఉంది. ఈ మధ్య వాస్తుకు అనుకూలంగా మారి పోయింది. దీనికి తోడు అక్కడ వాతావరణాన్ని కూడా మార్చుకోవాలని ప్రస్తుత ఎస్.ఐ యం.రంగారావు ఆలోచనలతో ఠాణా ప్రాంగణంలో వివిధరకాల పొదచెట్లు మొలకెత్తాయి. దీనికి తోడు ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం జెండాను ఎగురవేయడంతో పాటు నాటిన ప్రతి మొక్క మొదళ్లకు మూడురంగులను అద్ది ప్రకృతికి కూడా స్వాతంత్రం వచ్చినట్లుగా ముస్తాబు చేశారు.. గతకొద్ది రోజుల వ్యవధిలో పోలీస్ ఠాణా చూడని వ్యక్తులకు ఇప్పుడు కొత్తగా కనువిందు చేస్తూ పచ్చటి వాతావరణంతో బాధితులను ఆ ఠాణా ఆహ్వానిస్తున్నట్లు కనిపిస్తుంది.

దొంగనోట్లు చెలామణి చేస్తూ...

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో దొంగనోట్లు చెలామణి చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు పట్టణంలోని పలు దుకాణాల్లో రెండు వేలు, 500 నోట్లను మార్పిడి చేస్తూ వచ్చారు. వస్తువు కొనుగోలు చేసి చిల్లర తీసుకుంటూ మోసం చేస్తూవచ్చారు. ఇదే క్రమంలో బద్వేలు రోడ్డులోని ఓ దుకాణంలో బీగాలు కొనుగోలు చేసి రెండు వేల నోటు ఇచ్చి చిల్లర తీసుకొని వెళ్లిపోయారు. అనంతరం యజమాని నోటును పరిశీలించి దొంగనోటుగా గుర్తించి వారిని వెంబడిస్తూ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోం ది. దీంతో ఓడాబా వద్ద ఉన్న వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలసింది. అలాగే దొంగనోట్లు ఎలా వచ్చాయి, ముఠా ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారిస్తురిస్తున్నట్లు తెలుస్తోంది.

హౌస్ బిల్డింగ్ నామినేషన్ల పరిశీలన

పులివెందుల టౌన్: పట్టణంలో హౌస్ బిల్డింగ్ ఎన్నికల నామినేషన్లను ఎన్నికల అధికారి కొండారెడ్డి పరిశీలించారు. ఆదివారం బొగ్గుడుపల్లె సొసైటీ కార్యాలయంలో నామినేషన్ల ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు 22 మంది నామినేషన్లు వేశారన్నారు. ఇందులో అందరు అర్హులుగా ఉన్నారన్నారు. 22 మంది నామినేషన్లు వేయగా ఏ ఒక్కరివీ రద్దు కాలేదన్నారు. ఈఎన్నికలు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మహ్మాద్ రఫి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి టూరిజం భవనంలో సోమవారం నుంచి మూడు రోజులపాటు అఖిల భారత యువజన సంఘం (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తునట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దిలేట తెలిపారు. ఆదివారం బి.మఠంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు 21, 22, 23 మూడు రోజులపాటు మండల కేంద్రంలోనే నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణా తరగతులకు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. నిరుద్యోగులు శిక్షణా తరగతులకు తప్పక హాజరుకావాలని మద్దిలేటి తెలిపారు. ఈయన వెంట సిపిఐ మండల కార్యదర్శి హృదయనాథ్, మండల ఏఐవైఎఫ్ కార్యదర్శి చందు, ప్రభాకర్, ఈశ్వరయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి

సినిమా గైడ్

మైదుకూరు

విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక

ఖాజీపేట

రాజ్	: జయ జానకి నాయక

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రొద్దుటూరు టౌన్: వాస్తుయోగి గౌరు తిరుపతిరెడ్డి 83వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. బొల్లవరంలో ఆయన జ్ఞాపకార్థం నిర్వహించిన వైద్యశిబిరాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి ప్రారంభించారు. కేర్ ఆస్పత్రి వైద్యులు, హార్ట్, షుగర్, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గౌరు తిరుపతిరెడ్డి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు యన్నం శివశంకర్‌రెడ్డి, యన్నం శారదలు మాట్లాడుతూ గౌరు తిరుపతిరెడ్డి జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యామిని, గోనా ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి కావాలంటే వైసీపీని గెలిపించండి

● ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్: రాష్ట్రం బాగుపడాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి, ప్రొద్దుటూరు అభివృద్ధి చెందాలంటే 2019లోనూ రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక దొరసానిపల్లెలోని శేగిరెడ్డి కల్యాణ మండపంలో నియోజకవర్గ వైసీపీ బూతX స్థాయి కమిటీ నాయకులతో వైయస్ఆర్ గుర్తుగా జగనన్నకు తోడుగా నవరత్నాల సభ జరిగింది. ఈ సభకు వైసీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పగిరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజల రుణం తీర్చుకోవాలంటే 2019లో వైసీపీని అధికారంలోకి తెచ్చి జగనన్నకు ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా తిరిగి ఎన్నుకోవాలన్నారు. డబ్బు బలం, అధికార బలం కంటే పార్టీ కార్యకర్తల విశ్వాసబలమే గొప్పదని భావించే వ్యక్తినన్నారు. నియోజకవర్గంలోని 258 బూతుల్లో సంస్థాగతంగా కార్యకర్తల బలాన్ని నిర్మాణాత్మకంగా తయారు చేసుకున్నప్పుడు గెలుపు నల్లేరు మీద నడకలా సాగుతుందన్నారు. కార్యకర్తల బలంతో పాటు ప్రజాభిమానం పొందడం వల్లే పార్టీని అధికారంలోకి తీసుకురాగలమన్నారు. చంద్రబాబు మోసాలే అస్త్రాలుగా ప్రతి కార్యకర్త జనంలోకి వెళ్లాలన్నారు. రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అని నవరత్నాల పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. వైయస్ఆర్ రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, వృద్ధులకు రూ.2 వేలు పెన్షన్, పిల్లల చదువుకు అమ్మబడి, పేదవాడికి పక్కాగృహాలు, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్స్‌తోపాటు భోజనం, వసతి, జలయజ్ఞం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు, మద్యనిషేదం అమలు లాంటి నవరత్నాలు పేదలకు భరోసా ఇచ్చేలా ప్రతి కార్యకర్త ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రొద్దుటూరు ప్రజలను కంటికి రెప్పలా, కడుపులో బిడ్డలా కాపాడుకోవడానికి రాచమల్లుకు ఎమ్మెల్యే పదవి కావాలన్నారు. అధికార దర్పాన్ని ఆయాచిత ధనాన్ని సంపాదించడానికి నేను ఎమ్మెల్యే కావాలనుకోలేదన్నారు. పార్టీ ద్రోహులకు బుద్ధిచెప్పడానికి జగనన్నకు ముఖ్యమంత్రిగా చూడటానికి ప్రొద్దుటూరు అభివృద్ధిని, ప్రజల సంక్షేమానికి పాటుపడటానికి 2019లో తాను మళ్లీ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాలన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి జింకా విజయలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు, సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డి, రాజుపాళెం మండలాధ్యక్షులు దొంతిరెడ్డి నారాయణరెడ్డి, మండల ఉప ఎంపీపీ రాజారాంరెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, సోములవారిపల్లె ఇన్‌ఛార్జి శేఖర్‌యాదవ్, ఎంపీటీసీ ఓబుళరెడ్డిలు మాట్లాడగా వైసీపీ నేతలు బంగారురెడ్డి, పోసా భాస్కర్, యాకూబ్, గోన ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ శివకుమార్‌యాదవ్, గరిశపాటి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రశాంత కిషోర్ టీం సభ్యులు సోషియల్ మీడియాను వినియోగించాల్సిన పద్ధతులపై విశ్లేషించారు. కమిటీ సమావేశాన్ని ప్రశాంతX కిశోర్ టీం పర్యవేక్షించింది.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, సమావేశానికి హాజరైన పార్టీ కార్యకర్తలు

రోడ్డంతా రొచ్చు.. రొచ్చు..


బురదమయంగా మారిన ప్రధాన దారి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో ప్రధాన రహదారి బురదమయమై రొచ్చు రొచ్చుగా మారింది. పట్టణంలోని పీఆర్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు ఒకే మైదానం ఉంది. ఇందులో నిత్యం క్రీడలు జరుగుతుంటాయి. అనేక మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతారు. ఈ మైదానంలో మండల, డివిజన్, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జరుగుతుంటాయి. పురాతన విద్యాసంస్థలు కావడంతో మైదానం కూడా చాలా విశాలంగా ఉంది. అయితే మైదానం కంకరరాళ్లు, వ్యర్థపదార్థాలతో నిండి ఉంది. మద్యం ప్రియులు సీసాలు అక్కడే పడవేసి వెళుతుంటారు. వర్షం వస్తే చిత్తడిగా మారి క్రీడాకారులకు అసౌకర్యంగా ఉంటోంది. పీఆర్ పాఠశాల ఎదురుగా వర్షపునీరు నిలిచి గుంతలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ప్రధాన దారి గుండా రోడ్డు బరుదగా మారింది. నడవడానికి వీల్లేకుండా పోయింది. క్రీడాకారులు ఆ దారిలో రాలేక ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో ఉన్నటువంటి డబ్బుల్లో ఖర్చు చేసి రోడ్డు సౌకర్యం, చిత్తడి లేకుండా చేయాలని క్రీడాకారులు విన్నవిస్తున్నారు.


పీఆర్ స్కూల్ సభాప్రాంగణం ఎదుట నిలిచిన నీరు

వయోజనుల ఉన్నత చదువుకు అవకాశం


పరీక్షలను తనిఖీ చేస్తున్న అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అమ్మాజీరావు

ముద్దనూరు: సాక్షరభారత్ కేంద్రాలలో విద్యాభ్యాసం చేసే వయోజనులకు ఉన్నత చదువు చదివే అవకాశం ఉందని అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అమ్మాజీరావు తెలిపారు. మండలంలో ఆదివారం సాక్షభారత్ కేంద్రాల్లో వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక ఎల్ఎం కాంపౌండ్ లోని ప్రాధమిక పాఠశాలలో నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షలను అమ్మాజీరావు తనీఖీ చేశారు. అందులో భాంగా ఆయన మాట్లాడుతూ చదవు లేని వయోజనులను విద్యావంతులను చేసేందుకు సాక్షరభారత్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సాక్షరభారత్ కేంద్రాలో 3 వతరగతి వరకు మాత్రమే విద్యాభ్యాసం ఉందన్నారు. వయోజనులు 10 వతరగతి వరకు చదువుకొనే అవకాశం ఉందన్నారు. విద్యను కొనసాగించుకునేందుకు ఓపెన్ బేసిక్ ఎజికేషన్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మండలంలో చిన్నదుద్యాల, యామవరం గ్రామ పంచాయతీల్లో ఓపెన్ బేసిక్ ఎజికేషన్ కేంద్రాలు ఉన్నాయని, మిగిలిన గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలోని 18 సాక్షరభారత్ కేంద్రాల్లో 14 రౌండ్ ఎన్ఐఓఎస్ పరీక్షల్లో పరీక్షలకు గైర్హాజరైన 362, సీ గ్రేడ్ వచ్చిన 14 మంది మొత్తం 376 మంది పరీక్షలు వ్రాస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బాలాజీ, సూపర్‌వైజర్ శ్రీధర్, మండల కోఆర్డినేటర్ కరీమున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

ఆదినిమ్మాయపల్లెకు చేరిన పెన్నా నీరు

వల్లూరు: ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు గురువారం కర్నూలు జిల్లా నుంచి పెన్నా నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆదినిమ్మాయపల్లెకు పెన్నా నీరు రావడం వల్ల కమలాపురం నుంచి చెన్నూరు వరకు నదికి ఇరుపక్కల ఉన్న భూములకు పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బోర్లలో, ఫిల్టర్లలో నీరు సమృద్ధి చేరి పంటలు పండించేందుకు వీలుగా ఉంటుంది. నదీ పరివాహక గ్రామమైన కోట్లూరు గ్రామ రైతులు ఇది ఎంతో మంచితరుణమంటున్నారు. ఈ నీరు రావడం వల్ల కొంత మేరకు పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.మొత్తానికి పెన్నానది నీరు వచ్చి చేరడంతో రైతులు ఊరట చెందుతున్నారు.

ప్రశాంతత అలవర్చుకుని ఆనందంగా జీవించాలి

● జూనియర్ సివిల్ జడ్జి శిరీష్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శిరీష్

జమ్మలమడుగు రూరల్: ప్రజలు సమస్యలు లేకుండా ప్రశాంత జీవనం గడపాలని జూనియర్ సివిల్ జడ్జి శిరీష్ సూచించారు. ఆదివారం జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని రామిరెడ్డిపల్లెలో జడ్జి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలు అనవసరపు విషయాల్లో జోక్యం చేసుకుని తగాదా పడరాదన్నారు. ఆస్తి, డబ్బులు, ఇంటి స్థలాలు, పొలాలు, భార్యాభర్తల సమస్యలు తదితర వాటిపై సమస్యలు పెంచుకోకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగకుండా ముందుగానే జాగ్రత్తలు పడి సమస్యల్లో ఇరుక్కోకుండా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా పెద్దలతో ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. అలాగే మోరగుడి సమీపాన, లక్ష్మినగర్‌లో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహించారు. న్యాయవాదులు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ ఐవోఎస్ పరీక్ష

పెండ్లిమర్రి: మండల పరిధిలో వయోజనులైన నిరక్షరాస్యులకు ఆదివారం నిర్వహించిన ఎన్ ఐఓఎస్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఎంసీవో చంద్రమోహన్ తెలిపారు. 19 గ్రామ పంచాయతీలకు గాను 10 గ్రామ పంచాయతీలలో మొత్తం 199 మందికి 190 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.

గర్భిణులలో రక్తహీనత, బీపీ ప్రమాదకరం

● గైనకాలజిస్టు డాక్టర్ కె.మాధవి



చెన్నూరు: గర్భిణులకు సుఖంగా ప్రసవం జరగాలన్నా, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నా రక్తహీనత, రక్తపోటు (బీపీ) లేకుండా వుండాలని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం స్త్రీ వైద్యనిపుణురాలు డాక్టర్ కె.మాధవి అన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపుఅలవాట్లపై ఆంధ్రజ్యోతితో ఆమె మాట్లాడారు.

?: రక్తహీనత వల్ల ఎలాంటి ఇబ్బందులు వస్తాయి ?

జవాబు: గర్భిణులలో రక్తహీనత వల్ల తల్లీబిడ్డ ఇద్దరూ అనారోగ్యంగా వుండడంతో పాటు పలు సమస్యలకు దారి తీస్తుంది.

?: హైబీపీ వల్ల గర్భిణికి ప్రమాదం వుంటుందా ?

జవాబు: బీపీ ఎప్పుడూ నియంత్రణలో వుండాలి. లేకుంటే గుండెకు ప్రమాదం. వైద్యుల సలహా మేరకు వ్యాయామం చేయాలి. అలా వుంటే ప్రసవ సమయంలో ఏ ఇబ్బంది లేకుండా బిడ్డకు జన్మనివ్వవచ్చు. ఒకవేళ బీపీ ఎక్కువగా వుంటే హైరిస్క్ కేసుగా పరిగణిస్తూ ఎక్కువ దృష్టి పెట్టాల్సి వస్తుంది.

?: సీహెచ్ సీలో గర్భిణుల కోసం ఎలాంటి పరీక్షలు చేస్తారు ?

జవాబు: యూరిన్ పరీక్ష హెచ్ బీ, హెచ్ ఐవీ.. వంటి అన్ని రకాల రక్తపరీక్షలతో పాటు స్కానింగ్ చేస్తారు. ఇవన్నీ గర్భిణులకు సీహెచ్ సీలో ఉచితంగా చేస్తారు.

?: పెద్ద వయసులో గర్భవతి అయినపుడు సమస్యలు వస్తాయా ?

జవాబు: వయసు ఎక్కువ వున్నప్పుడు గర్భవతి అయిన మహిళకు వచ్చే సమస్యలు ఎక్కువే. సాధారణ ప్రసవానికి, బిడ్డ పెరుగుదలకు ఇబ్బందే. అంతేకాక మధుమేహ వ్యాధి వున్నా, థైరాయిడ్ సమస్య వున్నా, మేనరికపు వివాహం, చిన్నప్పటి నుంచి ఫిట్స్ వున్నా హైరిస్క్ తీసుకోవాల్సి వస్తుంది. ఒక్కోమారు ప్రాణాంతకం కలిగితే వైద్యుల పర్యవేక్షణలో ఇచ్చిన మందులు క్రమం తప్పక వాడాలి.

?: రక్తహీనత నివారణకు ఏం తీసుకోవాలి?

జవాబు: ఐరన్ , కాల్షియం మాత్రలు రెగ్యులర్‌గా వాడాలి. ప్రసవించాక మూడునెలల వరకు వాడితే మేలే. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు తప్పక ఇవ్వడం వల్ల తల్లీబిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా వుంటారు. ఆకుకూరలు బాగా తీసుకోవాలి.

పాపాఘ్నికి గర్భశోకం

● పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక తరలింపు



వీరపునాయునిపల్లె: పగలు రాత్రి అని తేడా లేకుండా నిరంతరం వందల ట్రాక్టర్లతో పాపాఘ్ని నదిలోని ఇసుకను కొల్లగొడుతున్నారు. మండలంలోని సంగమేశ్వర సమీపంలోని పాపాఘ్ని నదికి గర్భశోకాన్ని మిగిల్చుతున్నారు. ఒకప్పుడు నిరంతరం గలగల సవ్వడితో నీరుపారే పాపాఘ్ని నది ప్రస్తుతం నీరు లేక ఎడారిని తలపిస్తోంది. దీంతో పాపాఘ్నిలో ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఎవరైనా వచ్చి కాపాడుతారేమోనని ఆ నదీమతల్లి దీనంగా ఎదురుచూస్తోంది. అప్పుడప్పుడు అధికారులు దాడులు చేసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం.. అపరాధ రుసుం కట్టి అక్రమార్కులు యథాప్రకారం ఇసుకను తోడేయడం షరా మామూలైంది. ఈ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉండడంతో భారీగా ఇసుకాసురులు ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారు. ప్రతి దినం వందల ట్రాక్టర్లలో తరలించి పులివెందుల, వేంపల్లె, ఎర్రగుంట్ల, ముద్దనూరు తదితర పట్టణాలకు ఇసుకను తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా క్వారీ లేకపోయినా కూడా మంచినీటి పథకాలు ఉన్నా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. పాపాఘ్ని నదిలో ఇసుక నాణ్యతగా ఉండడంతో ఇతర జిల్లాల్లో మంచి గిరాకీ ఉంది. దీంతో రోజూ వందల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండడంతో పాపాఘ్ని నదిలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. అక్రమదారులు నెలనెల అధికారులకు మామూళ్లు ఇస్తున్నారని, అందుకే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుకాసురులపై తగిన చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

పెండ్లిమర్రి: మండల పరిధిలో నందిమండలం గ్రామ సమీపంలో కొండపై వెలసిన గంగమ్మతల్లి, పగడాలపల్లె గంగమ్మతల్లి దేవతలకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు.

ఆదినిమ్మాయపల్లె ఆనకట్టకు చేరిన పెన్నా నీరు

వల్లూరు: మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు గురువారం కర్నూలు జిల్లా నుంచి పెన్నా నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆదినిమ్మాయపల్లెకు పెన్నా నీరు రావడం వల్ల కమలాపురం నుంచి చెన్నూరు వరకు నదికి ఇరుపక్కల ఉన్న భూములకు పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుందని, అలాగే బోర్లలో, ఫిల్టర్లలో నీరు సమృద్ధి చేరి పంటలు పండించేందుకు వీలుగా ఉంటుంది. ఈ విషయాన్ని నదీ పరివాహక గ్రామమైన కోట్లూరు గ్రామ రైతులను వివరణ కోరగా ఇది ఎంతో మంచిదని, ఈ నీరు రావడం వల్ల కొంత మేరకు పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొత్తానికి పెన్నానది నీరు వచ్చి చేరడంతో రైతులు ఊరట చెందుతున్నారు.



ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద ప్రవహిస్తున్న నది

పేదల మనిషి ఎమ్మెల్యే రవిరెడ్డి



ఎమ్మెల్యే రవిరెడ్డి బర్త్‌డే కేక్‌ను కట్ చేస్తున్న వైసీపీ జిల్లాఅధికార ప్రతినిధి

చెన్నూరు: పేదల మనిషి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం కార్యాలయంలో దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసయ్య, తుంగచంద్ర, ఉప సర్పంచ్ కరీం, రవీంద్రారెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షం కురిసినా వీఎన్ పల్లె అంధకారం

వీరపునాయునిపల్లె: అసలే వర్షాకాలం.. దోమలకు నిలయంగా మారిన వీరపునాయునిపల్లెలో చిన్నపాటి వర్షం కురిసినా విద్యుత్ సిబ్బంది విద్యుత్ కోతను విధిస్తున్నారు. మండల పరిధిలోని ఎన్ .పాలగిరి సబ్‌స్టేషన్ ఫీడర్ నుంచి వీరపునాయునిపల్లెకు సరఫరా అవుతున్న విద్యుత్ అధికారుల నిర్వాకంతో సరఫరాను నిలిపివేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఎప్పుడుబడితే అప్పుడు విద్యుత్ కోతను విధిస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే కుంటిసాకులు చెబుతూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని ఆరోపించారు. చిన్నపిల్లలు, పెద్దలు దోమల వలన తీవ్ర ఇబ్బందులకు గురై రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధిస్తున్న వారిపై చర్యలు తీసుకొని సరఫరాను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

సాక్షరభారత్ లో అక్షరజ్ఞానం

సీకేదిన్నె: సాక్షరభారత్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అక్షరజ్ఞానం పెరుగుతుందని సాక్షరభారత్ సూపర్‌వైజర్ ప్రసాద్ అన్నారు. మండలంలో ఎన్ ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారు పైతరగతులు చదివేందుకు అనుకూలంగా వుంటుందన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సుధాకర్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

విషజ్వరాలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చెన్నూరు: వర్షాకాలంలో చల్లని వాతావరణ పరిస్థితుల్లో చిన్నారులకు ఇబ్బందికరంగా పరిణమించే విషజ్వరాలు దరిచేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా వుండవచ్చని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ షఫీ అన్నారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీక్లీనిక్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని వైద్యశాల నిర్వాహకుడు సుభాష్ ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పురిటి పిల్లల నుంచి 18ఏళ్ల వరకు దాదాపు 70 మంది చిన్నారులను చిన్నపిల్లల వైద్యుడు పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషజ్వరాలకు చల్లని వాతావరణం అనుకూలమని, అదే వేసవికాలమైతే వైరస్ పెరిగే అవకాశం లేదన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, విపరీతమైన జ్వరాలతో పాటు విరేచనాలు వస్తాయని, ఒక్కోసారి ఇబ్బందికరంగా వుంటుందన్నారు. నివారణకు కాచి చల్లార్చిన నీరు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ సోకే అవకాశముందన్నారు. అందువల్ల విషజ్వరాలు వున్న వారి దగ్గరకు పిల్లలను కాస్తా దూరంగా వుంచాలన్నారు. తల్లిదండ్రులు తీసుకునే జాగ్రత్తలే చిన్నారుల ఆరోగ్యానికి రక్ష అన్నారు.

నేటి దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయండి

కమలాపురం రూరల్: కడపలోని ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 21వ తేదీన జరగనున్న వీహెచ్ పీఎస్ జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని వీహెచ్ పీఎస్ కమలాపురం ఇన్‌చార్జి కోగటం సుబ్బరాయుడు, మండల కన్వీనర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్‌రవి, వికలాంగుల వృద్ధుల శాఖ చైర్మన్ కోటేశ్వరరావు, వీహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి హాజరవుతున్నారన్నారు.

నాగులపుట్టకు పూజలు



పుట్టవద్ద పూజలు చేస్తున్న దృశ్యం

చెన్నూరు: శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా మండల వ్యాప్తంగా మహిళలు నాగులపుట్టలకు పూజలు చేశారు. ఈ మాసంలో ప్రతి ఆదివారం మహిళలు పుట్టల వద్ద పూజలతో పాటు పాలు పోయడం, కొత్త కుండలను పుట్టకొమ్మలపై వుంచడం భక్తి ప్రపత్తులకు నిదర్శనం. ఆదివారం ఆఖరిరోజున పూజలు జరుగగా మహిళలు అధిక సంఖ్యలో తమ కుటుంబసభ్యులతో కలిసి వెళ్లడం జరిగింది.

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740	హౌసింగ్ ఏఈ	7093931133
ఎంపీడీఓ	9959558658	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎస్ఐ	9440796978	ఎంఈఓ	9966452012
పీఆర్ ఏఈ	9440979754	ఏఓ	9966438569
విద్యుత్ ఏఈ	9440811936	వైద్యాధికారి	9491358849

దోమల బీభత్సం - నివారణ శూన్యం

పులివెందుల టౌన్: పట్టణంలో దోమలు బీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీల నిర్వహణ, దోమల నివారణ చర్యలను అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒకసారి కూడా పలువార్డుల్లో డ్రైనేజీ పూడికతీత పూర్తిగా తీయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దోమల వలన అనారోగ్యాల భారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. చీకటిపడితే చాలు దోమల మోతే. ఇంటా బయటా కూర్చోలేని పరిస్థితి. అన్ని వార్డుల్లోను ఇదే దుస్థితి. సుఖంగా నిద్రపోవాలంటే దోమల మందు పెట్టుకోవాల్సిందే. దోమల అభివృద్ధికి కారణం డ్రైనేజీలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, శానిటేషన్ అధ్వాన్నంగా ఉండడమే కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏటా శానిటేషన్ నిర్వహణకు పురపాలక సంఘం లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో మురుగునీరు రోడ్డుపైకొచ్చి చేరుతోంది. దీనితో దోమలు విజృంభిస్తున్నాయి. గతంలో


డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు

రెండుసార్లు ఫాగింగ్ చేసేవారు. ప్రస్తుతం వారానికి ఒక్కరోజు కూడా చేయడం లేదు. పట్టణంలో దోమల నివారణకు పురపాలక సంఘం లక్షల్లో నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తోంది. అయితే ఈ నిధులు ఎక్కడ ఖర్చుచేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో ఐదారు నెలలుగా ఎక్కడా ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. పట్టణంలో సగానికి పైగా డ్రైనేజీ నిర్వహణ సరిగా లేదని స్థానికులు వాపోతున్నారు. పాత డ్రైనేజీ నిర్వహణపై అధికారులుశ్రద్ధ చూపకపోవడం పట్ల చెత్తాచెదారం పేరుకుని దోమలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

పులివెందుల టౌన్: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రజల కోసం ఎంతో కృషిచేశారన్నారు. ఆయన దేశం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన బాటలోనే మనం నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసులరెడ్డి

విద్యా సమయంలో బస్సు నడపాలి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న పార్థసారధిరెడ్డి

పులివెందుల టౌన్: వేముల మండలం నుంచి స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు విద్యా సమయంలో బస్సు నడపాలని ఏపీ ఓసీ జేఏసీ కన్వీనర్ పేర్ల పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉదయం 7 గంటలకు గొందిపల్లె నుంచి బయలుదేరి పులివెందులకు బస్సు పోతోందన్నారు. ఆ సమయాన్ని మార్చి 8 గంటలకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. కావున దయుంచి విద్యార్థులకు అవసరమైన సమయంలో బస్సు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విషజ్వరాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

- ఉచిత వైద్య శిబిరంలో చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ షఫీ

చెన్నూరు: వర్షాకాలంలో చల్లని వాతావరణ పరిస్థితుల్లో చిన్నారులకు విషజ్వరాలు దరిచేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా వుండవచ్చని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ షఫీ అన్నారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద శ్రీలక్ష్మీక్లినిక్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పురిటి పిల్లల నుంచి 18ఏళ్ల వరకు దాదాపు 70 మంది చిన్నారులను చిన్నపిల్లల వైద్యుడు పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషజ్వరాలకు చల్లని వాతావరణం అనుకూలమన్నారు. వేసవి కాలమైతే వైరస్ పెరిగే అవకాశం లేదన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, విపరీతమైన జ్వరాలతో పాటు విరేచనాలు వస్తాయన్నారు. ఒక్కోసారి ఇబ్బందికరంగా వుంటుందన్నారు. నివారణకు కాచి చల్లార్చిన నీరు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ సోకే అవకాశముందన్నారు. అందువల్ల విషజ్వరాలు వున్న వారి దగ్గరకు పిల్లలను దూరంగా వుంచాలన్నారు. తల్లిదండ్రుల జాగ్రత్తలే రక్ష అన్నారు.


చిన్నారిని పరీక్షిస్తున్న చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ షఫీ

చిరు వర్షంతోనే అంధకారంలో వీఎన్ పల్లె

వీరపునాయునిపల్లె: అసలే వర్షాకాలం. దోమలకు నిలయంగా మారిన వీరపునాయునిపల్లెలో చిన్నపాటి వర్షం కురిసినా విద్యుత్ సరఫరాలో కోతను విధిస్తున్నారు. ఎన్ .పాలగిరి సబ్‌స్టేషన్ ఫీడర్ నుంచి వీరపునాయునిపల్లెకు సరఫరా అవుతున్న విద్యుత్ అధికారుల నిర్వాకంతో సరఫరా నిలిపివేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఎప్పుడుబడితే అప్పుడు కోతను విధిస్తున్నారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే కుంటిసాకులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ దృష్టికి తీసుకెళ్లామని, ట్రాన్స్‌కో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సరఫరా నిలిపివేస్తున్నారని వాపోయారు. పిల్లలు, పెద్దలు దోమల వలన తీవ్ర ఇబ్బందులకు గురై రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధిస్తున్న వారిపై చర్యలు తీసుకుని సరఫరాను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

గణనాథ ఇదీ సంగతి


ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక ప్రతిమలు

పులివెందుల టౌన్: పట్టణంలో చవితి సందడి మొదలైంది. ఎక్కడచూసినా రోడ్ల వెంట వినాయక ప్రతిమల విక్రయదారులు భారీ వినాయక ప్రతిమలను సిద్ధం చేశారు. ఇప్పటికే చాలా గ్రామాలకు గణనాథుడు తరలివెళ్లాడు. వందలాది విగ్రహాలు అమ్ముడుపోతున్నాయి. విగ్రహం సైజును బట్టి రూ. 3వేల నుంచి రూ . 20వేల వరకు ధర పలుకుతోంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసి రంగులు వేయడంతో విగ్రహాలు చూడముచ్చటగా ఉన్నాయి. అయితే వీటితోనే ముప్పు పొంచి ఉందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగులు, రసాయనాలు వినియోగించి తయారు చేసిన ప్రతిమల వలన నీటి కాలుష్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే మట్టితోనే చేసిన విగ్రహాలనే వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

ఆదినిమ్మాయపల్లెకు చేరిన పెన్నా నీరు

వల్లూరు: ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్దకు గురువారం కర్నూలు జిల్లా నుంచి పెన్నా నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆదినిమ్మాయపల్లెకు పెన్నా నీరు రావడం వల్ల కమలాపురం నుంచి చెన్నూరు వరకు నదికి ఇరుపక్కల ఉన్న భూములకు పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బోర్లలో, ఫిల్టర్లలో నీరు సమృద్ధి చేరి పంటలు పండించేందుకు వీలుగా ఉంటుంది. నదీ పరివాహక గ్రామమైన కోట్లూరు గ్రామ రైతులు ఇది ఎంతో మంచి తరుణమంటున్నారు. ఈ నీరు రావడం వల్ల కొంత మేరకు పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొత్తానికి పెన్నానది నీరు వచ్చి చేరడంతో రైతులు ఊరట చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పులివెందుల టౌన్: స్థానిక కదిరి రోడ్డు పెట్రోలు బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం వాసులు రవీంద్రనాధరెడ్డి, వాసుదేవరెడ్డి గాయపడ్డారు. సంఘటనా స్థలంలో ఉన్న స్థానికులు చికిత్స నిమిత్తం పులివెందుల ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు.

సినిమాగ్రేడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: నేనే రాజు నేనే మంత్రి
వేంపల్లె	
తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద